

మీరొచ్చాకే సమస్యలు: కులం పంచాయితీపై మాజీ మంత్రి స్ట్రాంగ్ కౌంటర్


# అఖండ భూమి

AKANDA BHOOMI TELUGU DAILY

ఎడిటర్ : యం. ఈశ్వరయ్య సంచలన దినపత్రిక




వితంతువుతో ఇందిరమ్మ ఇంటికి భూమి పూజ


సంపుటి : 03 సంచిక : 283 ఎడిటర్ : ఈశ్వరయ్య పేజీలు : 08, మంగళవారం 25-11-2025 సెల్ : 9440912389, 9490315559 వెల రూ. 2 రూ/

Published From kurnool : Circulated at Srikakulam,VishakaPatanam,Vijayanagaram, East Godavari, West Godavari, Krishna, Guntur, Prakasam, Nellore, Chittoor, Kurnool,


## పవన్ ను అప్పుడూ విమర్శించలేదు...

# ఇకముందూ విమర్శించను

### పవన్ కల్యాణ్ 20 ఏండ్ల నుంచి నాకు మంచి ఫ్రెండ్..

అవసరమైతే రాజకీయాల్లోకి తిరిగి వస్తానన్న విజయసాయి రెడ్డి

జగన్ చుట్టూ ఉన్న కోటరీ వల్లే తాను దూరంగా ఉంటున్నానని వెల్లడి

చంద్రబాబుతో తనకు ఎలాంటి వైరం లేదని స్పష్టీకరణ

పవన్ కల్యాణ్ 20 ఏళ్లుగా తన మిత్రుడని వ్యాఖ్య



వైసీపీ మాజీ ఎంపీ విజయసాయి రెడ్డి ఆసక్తికరమైన వ్యాఖ్యలు చేశారు. చంద్రబాబుతో తనకు ఎలాంటి వ్యక్తిగత వైరం లేదని ఆయన పేర్కొన్నారు. మిగతా 2లో

## కాంగ్రెస్ హైకమాండ్ నిర్ణయిస్తే ముఖ్యమంత్రిగా కొనసాగుతా



కర్ణాటక రాష్ట్రంలో సీఎం పదవి మార్పు పై జోరుగా చర్చ జరుగుతోంది.

ఈ నేపథ్యంలో ముఖ్యమంత్రిగా ఉన్న సిద్ధరామయ్య కీలక వ్యాఖ్యలు చేశారు.

కర్ణాటక రాష్ట్రంలో సీఎం పదవి మార్పు పై జోరుగా చర్చ జరుగుతోంది. మిగతా 2లో

## చాగంటికి క్యాబినెట్ ర్యాంక్ ఇచ్చి

# సలహాదారుగా నియమించాం

### పిల్లలకు నైతిక విలువలు చాలా అవసరం

నైతిక విలువలు, సమాజంలో మార్పుకు సంబంధించి సలహాదారుగా చాగంటి కోటేశ్వరరావును తీసుకున్నామని మంత్రి నారా లోకేష్ అన్నారు.

తుమ్మలపల్లి కళాక్షేత్రంలో విలువలు, విద్యా సదస్సులో మంత్రి ముఖ్య అతిథిగా హాజరయ్యారు.




నైతిక విలువలు, సమాజంలో మార్పుకు సంబంధించి సలహాదారుగా చాగంటి కోటేశ్వరరావును తీసుకున్నామని మంత్రి నారా లోకేష్ అన్నారు. తుమ్మలపల్లి కళాక్షేత్రంలో విలువలు, విద్యా సదస్సులో మంత్రి ముఖ్య అతిథిగా హాజరయ్యారు.

## అభివృద్ధికి కేరాఫ్‌గా సనత్‌నగర్: తలసాని



- అభివృద్ధికి కేరాఫ్‌గా సనత్‌నగర్ నియోజకవర్గాన్ని తీర్చిదిద్దామని మాజీమంత్రి, ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్ వ్యాఖ్యానించారు.
- సనత్‌నగర్‌లోని బీకే గూడలో గల సీనియర్ సిటీజన్స్ సన్మాన కార్యక్రమంలో ముఖ్య అతిథిగా తలసాని పాల్గొన్నారు.
- 80 సంవత్సరాలు పైబడిన 34 మంది, 70 సంవత్సరాలు పైబడిన 32 మంది సీనియర్ సిటీజన్స్‌ను శాలువాలతో సన్మానించి మెమెంటోలను అందజేశారు.

అభివృద్ధికి కేరాఫ్‌గా సనత్‌నగర్ నియోజకవర్గాన్ని తీర్చిదిద్దామని మాజీమంత్రి, ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్ వ్యాఖ్యానించారు. మిగతా 2లో

## ఎన్నిసార్లు చెప్పినా

# మీరింతేనా..?

మౌలిక వసతుల కల్పనపై రాజీ పడొద్దు

అధికారులకు సీఎం రేవంత్‌రెడ్డి ఆదేశం

మీర్‌ఖాన్‌పేటలో ఏర్పాట్ల పరిశీలన

'మీరు మారరా? ఎన్ని సార్లు చెప్పినా మీ పని తీరు ఇంతేనా? తక్కువ వేతనాలున్న, అవుట్ సోర్సింగ్, కాంట్రాక్టు ఉద్యోగుల జీతాలు ప్రతి నెలా చెల్లించాలని గతంలో ఆదేశించాను కదా..మరి ఎందుకు అమలు చేయట్లేదు'. అంటూ ఆర్థిక శాఖ అధికారులపై ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఆగ్రహం వ్యక్తం చేసినట్టు తెలిసింది.

ఎంప్లాయీస్ వేతనాలను గ్రీన్‌చానల్ ద్వారా చెల్లించాలని గతంలో ఆదేశించానని, అయినా సకాలంలో శాలరీలు వేయడం లేదని.. జిల్లాల నుంచి ఇంటెలిజెన్స్, ఎస్‌బీ, ఉద్యోగ సంఘాల ద్వారా తనకు సమాచారం చెప్పినట్టు టాక్.

రెండు రోజుల క్రితం సీఎం రేవంత్‌రెడ్డి.. ఆర్థిక శాఖ అధికారులు, సీఎస్,ఇతర శాఖల ఆఫీసర్లతో సమీక్ష నిర్వహించారు.

కాంట్రాక్టు, అవుట్ సోర్సింగ్ ఉద్యోగుల వేతనాలపై చర్చ జరిగిందని, వారికి సకాలంలో వేతనాలు ఎందుకు అందడంలేదని అధికారులను సీఎం ప్రశ్నించినట్లు సమాచారం.

చిరు ఉద్యోగులకు వేతనాలను స్ట్రీమ్‌లైన్ చేయాలని, మొదటి వారం కల్లా అందితే వారు ఉత్సాహంగా పని చేస్తారని, ప్రభుత్వ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకెళ్తారని, పథకాలు సక్రమంగా అమలయ్యేలా చూస్తారని సూచించినట్టు తెలిసింది.

### 2 లక్షలకుపైగా అవుట్ సోర్సింగ్ ఉద్యోగులు

### వేతనాలు ఇవ్వకుంటే ఇబ్బంది పడరా?

### చిన్న పొరపాటూ జరగొద్దు

### గ్లోబల్ సమ్మిట్‌కు పకడ్బందీగా భద్రతా ఏర్పాట్లు చేయాలి



ప్రజాప్రభుత్వం అధికారంలోకి వచ్చాక రెగ్యులర్ ఉద్యోగులకు మొదటి తారీఖునే జీతాలు ఇవ్వడం ప్రారంభించామని గుర్తుచేసినట్టు టాక్. చిరు ఉద్యోగులకు వేతనాలను స్ట్రీమ్‌లైన్ చేయాలని, మొదటి వారం కల్లా అందితే వారు ఉత్సాహంగా పని చేస్తారని, ప్రభుత్వ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకెళ్తారని, పథకాలు సక్రమంగా అమలయ్యేలా చూస్తారని సూచించినట్టు తెలిసింది.

'మీరు మారరా? ఎన్ని సార్లు చెప్పినా మీ పని తీరు ఇంతేనా? తక్కువ వేతనాలున్న, అవుట్ సోర్సింగ్, కాంట్రాక్టు ఉద్యోగుల జీతాలు మిగతా 2లో

## నితీశ్ కుమార్ ప్రభుత్వానికి

# మద్దతిచ్చేందుకు సిద్ధం



- సీమాంచల్ ప్రాంతానికి న్యాయం చేయాలన్నదే మా షరతు అని వెల్లడి
- తమ ఐదుగురు ఎమ్మెల్యేలు వారానికి రెండు రోజులు ఆఫీసులో ఉండాల్సిందేనని ఆదేశం
- ఆర్జేడీ 'ఎంవై' సమీకరణం బీజేపీని ఆపలేకపోయిందని విమర్శ

ఏఐఎంఐఎం అధినేత అసదుద్దీన్ ఒవైసీ బీహార్ ముఖ్యమంత్రి నితీశ్ కుమార్‌కు మద్దతు ఇచ్చేందుకు సిద్ధంగా ఉన్నామని ప్రకటించారు. అయితే, ఇందుకు ఒక స్పష్టమైన షరతు విధించారు. ఏళ్ల తరబడి నిర్లక్ష్యానికి గురవుతున్న సీమాంచల్ ప్రాంతానికి న్యాయం చేస్తేనే తమ మద్దతు మిగతా 2లో

## ఇకపై డబ్బు ఉండదు.. ఉద్యోగం అనేది కనుమరుగవుతుంది

కృత్రిమ మేధస్సు మరియు రోబోటిక్ సాంకేతికతల అభివృద్ధి కారణంగా, రాబోయే ఇరవై సంవత్సరాలలో డబ్బు అనేదే ఉండదు అని ఎలాన్ మస్క్ అంచనా వేశారు.



కృత్రిమ మేధస్సు మరియు రోబోటిక్ సాంకేతికతల అభివృద్ధి కారణంగా, రాబోయే ఇరవై సంవత్సరాలలో డబ్బు అనేదే ఉండదు అని ఎలాన్ మస్క్ అంచనా వేశారు.పని అనేది ఒక ఐచ్ఛిక ఎంపిక గా మారుతుందని ఆయన పేర్కొన్నారు.సాంకేతిక పురోగతి ఇదే వేగంతో కొనసాగితే, మిగతా 2లో

## ఉక్రెయిన్ విషయంలో అమెరికా చేస్తున్న కృషికి మేము కృతజ్ఞులం.

మాకు అమెరికా నాయకత్వం ఎంతో ముఖ్యమైనది. వీలైనంత వరకు మేము నిర్మాణాత్మకంగా పనిచేస్తూనే ఉన్నాం అని చెప్పుకొచ్చారు.




ఉక్రెయిన్ నాయకత్వంపై అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ తీవ్ర విమర్శలు చేశారు. ఉక్రెయిన్-రష్యా మధ్య యుద్ధం ముగించడానికి అమెరికా చేస్తున్న ప్రయత్నాలకు కీవ్ అసలు కృతజ్ఞత మిగతా 2లో

## బంగ్లాలో భూకంపం 10 మంది మృతి

బంగ్లాదేశ్ లో భూకంపం బీభత్సం సృష్టించింది. మధ్య బంగ్లాదేశ్ ప్రాంతాలలో పాటు ఆ దేశ రాజధాని ఢాకాలోని భూమి కంపించింది.




బంగ్లాదేశ్ లో భూకంపం బీభత్సం సృష్టించింది. మధ్య బంగ్లాదేశ్ ప్రాంతాలలో పాటు ఆ దేశ రాజధాని ఢాకాలోని భూమి కంపించింది. దీంతో 10 మంది మృతి చెందడంతో మిగతా 2లో

## 50 శాతం పరిమితి దాటేందుకు

# రాజ్యాంగ సవరణ అవసరం




- ఇదే నిజమైన సామాజిక న్యాయమని స్పష్టీకరణ
- బీసీ రిజర్వేషన్లపై దేశవ్యాప్తంగా చర్చ నడుస్తోంది.
- ఈ నేపథ్యంలో టీడీపీ సీనియర్ నాయకుడు యనమల రామకృష్ణుడు రిజర్వేషన్లపై కీలక వ్యాఖ్యలు చేశారు.

## కోట్లాది భక్తుల పవిత్ర నమ్మకాన్ని

# విచ్ఛిన్నం చేశారు

గత ప్రభుత్వం భక్తుల విశ్వాసాన్ని దెబ్బతీసిందని విమర్శ

ఏలూరు జిల్లాలో పర్యటించిన డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్

పలు అభివృద్ధి కార్యక్రమాలకు లాంఛనంగా ప్రారంభం

గ్రామస్థులతో సమావేశమై సమస్యలు అడిగి తెలుసుకున్న పవన్

సుందరగిరి లక్ష్మీనరసింహస్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు

వైసీపీ హయాంలో టీటీడీ బోర్డు భక్తుల మనోభావాలను గాయపరిచిందని మండిపాటు

తిరుమలలో కల్తీ నెయ్యి వాడకంపై జరుగుతున్న ప్రచారం నేపథ్యంలో డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ స్పందించారు.

గత వైసీపీ ప్రభుత్వంపై, అప్పటి టీటీడీ బోర్డుపై సంచలన ఆరోపణలు చేస్తూ ఆయన ట్వీట్ చేశారు.

గత ఐదేళ్ల పాలనలో భక్తుల విశ్వాసాన్ని దెబ్బతీశారని, వారి నమ్మకానికి ద్రోహం చేశారని తీవ్రంగా విమర్శించారు.

"తిరుమల కేవలం ఆలయం కాదు, అది మన భక్తికి మూలం.

### ధర్మేంద్ర ఆత్మకు శాంతి చేకూరాలి: పవన్ కల్యాణ్

### మన విశ్వాసాన్ని దెబ్బతీశారు

### తిరుమల కల్తీ నెయ్యి వ్యవహారంపై పవన్ ట్వీట్



సామాన్యుడి నుంచి భారత రాష్ట్రపతి, ప్రధానమంత్రి, ప్రధాన న్యాయమూర్తి, అత్యున్నత రాజ్యాంగ ప్రముఖులు, పరిశ్రమల దిగ్గజాలు, క్రీడాకారులు, కళాకారులు, సాహిత్య ప్రముఖులు తిరుమల శ్రీవారిని దర్శించుకున్నారని పవన్ పేర్కొన్నారు.

తిరుమలలో కల్తీ నెయ్యి వాడకంపై జరుగుతున్న ప్రచారం నేపథ్యంలో డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ స్పందించారు. గత వైసీపీ ప్రభుత్వంపై, అప్పటి మిగతా 2లో

## బాబు సీఎం.. రైతులకు

# ఇబ్బందులు, కష్టాలు




- చంద్రబాబు ముఖ్యమంత్రిగా ఉన్న అన్ని సందర్భాల్లో రైతులు ఇబ్బందులు పడుతూనే ఉన్నారని ఆరోపించారు వైఎస్సార్‌సీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గడికోట శ్రీకాంత్ రెడ్డి.
- రైతుల గురించి చంద్రబాబు మాట్లాడటం చాలా హాస్యాస్పదంగా ఉందన్నారు. మిగతా 2లో

## ఇకపై డబ్బు ఉండదు.. ఉద్యోగం అనేది కనుమరుగవుతుంది

సౌకర్యవంతమైన జీవితాన్ని గడపడానికి డబ్బు సంపాదించడం అవసరం ఉండదని ఎలాన్ మస్క్ నొక్కి చెప్పారు.ప్రపంచంలోని అత్యంత ధనవంతుడైన మస్క్, పని చేయడం అనేది హాబీ లాగా మారుతుందని లేదా సొంతంగా కూరగాయలు పండించుకోవడం లాంటి ఏర్పాటు చేయడం ఒక కాలక్షేపం అవుతుందని పేర్కొన్నారు. సుమారు %వి%360 బిలియన్ డాలర్ల ఆస్తి విలువ కలిగిన ఆయన, భవిష్యత్తులో డబ్బు కూడా తన ప్రాముఖ్యతను కోల్పోతుందని అన్నారు.వాషింగ్టన్‌లో జరిగిన అమెరికన్-సౌదీ పెట్టుబడి సదస్సులో మస్క్ మాట్లాడుతూ, "పది నుండి ఇరవై సంవత్సరాలలో, పని అనేది ఒక ఐచ్ఛిక ఎంపికగా మారుతుంది. ఇది ఆటలు ఆడినట్లుగా లేదా వీడియో గేమ్స్ ఆడినట్లుగా ఉంటుంది" అని తెలిపారు.

### ఉక్రెయిన్ విషయంలో అమెరికా చేస్తున్న కృషికి మేము కృతజ్ఞులం.

చూపించలేదని ట్రంప్ దుయ్యబట్టారు. జెనీవా వేదికగా అమెరికా ప్రతిపాదిత శాంతి ఒప్పందంపై చర్చలు జరుగుతున్న సమయంలో ట్రంప్ ఇలా వ్యాఖ్యలు చేయడం గమనార్హం.రష్యా దురాక్రమణకు ఫుల్‌స్టాప్ పెట్టేందుకు ఉద్దేశించిన అమెరికా ప్రతిపాదిత శాంతి ఒప్పందంపై ఉక్రెయిన్, పశ్చిమ దేశాల ప్రతినిధులు స్విట్జర్లాండ్‌లోని జెనీవాలో చర్చలు జరిపారు. యూకే, ఫ్రాన్స్, జర్మనీ జాతీయ భద్రతా సలహాదారులతో మొదటి దఫా చర్చలు ముగిశాయని ఉక్రెయిన్ బృందానికి నాయకత్వం వహిస్తున్న అధ్యక్ష భవనం చీఫ్ ఆఫ్ స్టాఫ్ ఆండ్రీ యెర్మాక్ ఎక్స్‌లో వెల్లడించారు. ఈ నేపథ్యంలో ట్రంప్ సోషల్ మీడియా ట్రుత్ వేదికగా స్పందిస్తూ.. గతంలోనే అమెరికా, ఉక్రెయిన్‌కు బలమైన నాయకత్వం ఉండి ఉంటే ఈ యుద్ధం జరిగేది కాదు.

## బంగ్లాలో భూకంపం 10 మంది మృతి

పాటు పలు భవనాలు నేలమట్టమయ్యాయి. రిక్టర్ స్కేలుపై భూకంప తీవ్రత 5.7గా నమోదైంది.ఉదయం బంగ్లాదేశ్ ని భూకంపాలు కుదిపేశాయి. సెంట్రల్ బంగ్లాదేశ్ ప్రాంతంతో పాటు రాజధాని ఢాకా నగరంలో పలు చోట్ల భూమి కంపించడంతో పెద్ద ఎత్తున భవనాలు నేలమట్టమయ్యాయి. ఈ భూకంపంలో చిక్కుకొని దాదాపు 10 మంది వరకూ ప్రజలు మరణించినారని అధికారులు తెలిపారు. దీంతో ?అక్కడి ప్రభుత్వం వెంటనే సహాయక చర్యలను ప్రారంభించింది. ఈ భూకంపంలో దాదాపు 14 భవనాలు పూర్తిగా ధ్వంసమయ్యాయని ఢాకా జిల్లా యంత్రాంగం తెలిపింది. వాటి సంఖ్య మరింతగా పెరిగే అవకాశం ఉందని పేర్కొంది.ఈ నేపథ్యంలో బంగ్లాదేశ్ లో మరోసారి భూకంపం వచ్చే అవకాశాలు ఉన్నాయని బంగ్లాదేశ్ యూనివర్సిటీ ప్రొఫెసర్ అఫ్తాబ్ అన్వర్ తెలిపారు.

## అభివృద్ధికి కేరాఫ్‌గా సనత్‌నగర్: తలసాని

సనత్‌నగర్‌లోని బీకే గూడలో గల సీనియర్ సిటీజన్స్ సన్మాన కార్యక్రమంలో ముఖ్య అతిథిగా తలసాని పాల్గొన్నారు. ఈ సందర్భంగా 80 సంవత్సరాలు పైబడిన 34 మంది, 70 సంవత్సరాలు పైబడిన 32 మంది సీనియర్ సిటీజన్స్‌ను శాలువాలతో సన్మానించి మెమెంటోలను అందజేశారు. ఈ సందర్భంగా తలసాని మాట్లాడుతూ.. తమ వయసు సైతం లెక్క పెట్టకుండా అనేక సామాజిక సేవా కార్యక్రమాలు నిర్వహిస్తూ ఆదర్శంగా సీనియర్ సిటీజన్స్ నిలుస్తున్నారని ప్రశంసించారు.2014లో తాను సనత్‌నగర్ ఎమ్మెల్యేగా ఎన్నికైన తర్వాత సీనియర్ సిటిజన్ కౌన్సిల్ సౌకర్యార్థం ఓ కార్యాలయం నిర్మించి ఇచ్చిన విషయాన్ని గుర్తు చేశారు. ఉద్యోగ విరమణ అనంతరం కుటుంబ సభ్యులతో ఉండాల్సిన సమయంలో సమాజానికి సేవ చేయాలనే గొప్ప సంకల్పంతో ఒక కమిటీగా ఏర్పడి సేవా కార్యక్రమాలు నిర్వహించడం ఎంతో సంతోషించదగ్గ విషయమని పేర్కొన్నారు.

## నితీశ్ కుమార్ ప్రభుత్వానికి మద్దతిచ్చేందుకు సిద్ధం

ఉంటుందని స్పష్టం చేశారు. బీహార్ అసెంబ్లీ ఎన్నికల్లో ఐదు స్థానాలు గెలుచుకున్న నేపథ్యంలో అమౌర్‌లో జరిగిన ఒక సభలో ఆయన ఈ కీలక వ్యాఖ్యలు చేశారు."అభివృద్ధి కేవలం పాట్నా, రాజ్‌గిర్‌కే పరిమితం కాకూడదు. సీమాంచల్ ప్రాంతం నదుల కోత, భారీ ఎత్తున వలసలు, విపరీతమైన అవినీతితో తీవ్రంగా నష్టపోతోంది. ప్రభుత్వం ఈ సమస్యలను పరిష్కరించాలి. సీమాంచల్‌కు న్యాయం జరిగితే నితీశ్ కుమార్ ప్రభుత్వానికి మద్దతు ఇవ్వడానికి మేం సిద్ధంగా ఉన్నాం" అని ఒవైసీ అన్నారు.బీహార్ ఈశాన్య ప్రాంతంలో ఉన్న సీమాంచల్‌లో ముస్లిం జనాభా అధికం. రాష్ట్రంలో అత్యంత వెనుకబడిన ప్రాంతాల్లో ఇది కూడా ఒకటి. ఈ ప్రాంతంలోని 24 నియోజకవర్గాల్లో ఎన్డీయే 14 స్థానాలు గెలుచుకోగా, ఒవైసీకి చెందిన ఎంఐఎం తన పట్టు నిలుపుకుని 2020లో మాదిరిగానే ఐదు సీట్లు కైవసం చేసుకుంది.ఈ సందర్భంగా, తమ పార్టీ ఎమ్మెల్యేలు ప్రజలకు అందుబాటులో ఉండేలా కఠిన నిబంధనలు పెడుతున్నట్లు ఒవైసీ తెలిపారు. "మా ఐదుగురు ఎమ్మెల్యేలు వారానికి రెండుసార్లు తమ నియోజకవర్గ కార్యాలయాల్లో కూర్చుని వాట్సాప్ లైవ్ లొకేషన్‌తో ఉన్న ఫొటోలను నాకు పంపాలి.

### 50 శాతం పరిమితి దాటేందుకు రాజ్యాంగ సవరణ అవసరం

బీసీ రిజర్వేషన్లపై దేశవ్యాప్తంగా చర్చ నడుస్తోంది. ఈ నేపథ్యంలో టీడీపీ సీనియర్ నాయకుడు యనమల రామకృష్ణుడు రిజర్వేషన్లపై కీలక వ్యాఖ్యలు చేశారు.రాష్ట్రాల్లో బలహీన వర్గాల రిజర్వేషన్ల పరిమితి 50శాతం మించకూడదని సుప్రీంకోర్టు తీర్పునిచ్చిన నేపథ్యంలో ట్విట్టర్ వేదికగా ఆయన వ్యాఖ్యలు ప్రాధాన్యం సంతరించుకున్నాయి. రిజర్వేషన్ల అమలుకు రాజ్యాంగ సవరణే ఏకైక మార్గంగా యనమల అభిప్రాయపడ్డారు. అందుకోసం కేంద్ర ప్రభుత్వాన్ని రాష్ట్ర ప్రభుత్వాలు సంప్రదించాలన్నారు. తద్వారా రిజర్వేషన్ 50శాతం పరిమితిని అధిగమించేందుకు రాజ్యాంగ సవరణ తీసుకొచ్చే అవకాశం ఏర్పడుతుందన్నారు.ప్రభుత్వ విద్య, ఆరోగ్య రంగాలకు కూడా అత్యధిక ప్రాధాన్యం ఇవ్వాల్సిన అవసరం ఉందన్నారు. ఈ రెండు రగాల్లో మానవ వనరులను పెంచడం ద్వారా సమాజంలో అనేక సానుకూల మార్పులు వస్తాయన్నారు. అసమానతలు తొలగుతాయని తెలిపారు. ఆర్థిక, విద్యా, ఆరోగ్యపరమైన అంశాల్లో సమానత్వానికి ఆస్కారం ఉంటుందన్నారు.రిజర్వేషన్లు 50 శాతం పరిమితికి మించరాదని సుప్రీంకోర్టు స్పష్టం చేసిన నేపథ్యంలో, బలహీన వర్గాలకు మేలు జరగాలంటే రాజ్యాంగ సవరణ ఒక్కటే మార్గమని తెలుగుదేశం పార్టీ సీనియర్ నేత, మాజీ మంత్రి యనమల రామకృష్ణుడు అభిప్రాయపడ్డారు. రాజ్యాంగ సవరణ జరిగినప్పుడే దేశంలో నిజమైన సామాజిక న్యాయం సాధ్యమవుతుందని ఆయన అన్నారు.ఈ దిశగా చర్యలు తీసుకోవాలని కేంద్ర ప్రభుత్వాన్ని కోరాల్సిందిగా అన్ని రాష్ట్ర ప్రభుత్వాలకు యనమల విజ్ఞప్తి చేశారు. సమాజంలో అసమానతలను రూపుమాపడంలో ప్రభుత్వాల పాత్ర కీలకమని ఆయన గుర్తుచేశారు. ముఖ్యంగా విద్య, వైద్య రంగాలకు అత్యధిక ప్రాధాన్యత ఇవ్వడం ద్వారానే ఇది సాధ్యపడుతుందని సూచించారు.

## బాబు సీఎం.. రైతులకు ఇబ్బందులు, కష్టాలు

చంద్రబాబు ముఖ్యమంత్రిగా ఉన్న అన్ని సందర్భాల్లో రైతులు ఇబ్బందులు పడుతూనే ఉన్నారని ఆరోపించారు వైఎస్సార్‌సీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గడికోట శ్రీకాంత్ రెడ్డి. రైతుల గురించి చంద్రబాబు మాట్లాడటం చాలా హాస్యాస్పదంగా ఉందన్నారు. రైతులు బాగుంటే అన్నీ బాగుంటాయి.. కానీ, కూటమి ప్రభుత్వం రైతుల సమస్యలను పట్టించుకోవడం లేదని ఆగ్రహం వ్యక్తం చేశారు.వైఎస్సార్‌సీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గడికోట శ్రీకాంత్ రెడ్డి మీడియాతో మాట్లాడుతూ..'రైతులు రాష్ట్రంలో చాలా మేర పంటలు సాగు చేయనే లేదు. అన్నమయ్య జిల్లాలో కనీసం పది శాతం కూడా పంటల సాగు జరగలేదు. మామిడి రైతులకు చంద్రబాబు డబ్బు ఇచ్చాను అంటాడు.. కానీ ఎవరికిచ్చాడో చెప్పడు. సాగు చేసిన ఏ పంటకూ కనీస గిట్టుబాటు ధర ఎక్కడా లేదు. అన్నదాత సుఖీభవ మొదటి ఏడాది ఎగ్గొట్టాడు. 20వేలు ఒకే సారి ఇస్తానన్నాడు.. అదీ విడుతల వారీగా ఇస్తున్నాడు. రైతులు బాగుంటే అన్నీ బాగుంటాయి. కానీ, ఈ ప్రభుత్వం రైతు బాగుకోసం చూడటం లేదు. చంద్రబాబు ముఖ్యమంత్రిగా ఉన్న అన్ని సందర్భాల్లో రైతులు ఇబ్బందులు పడుతూనే ఉన్నారు. ఇంతవరకూ ఒక్క ఎకరాకు కూడా ఇన్ పుట్ సబ్సిడీ ఇవ్వలేకపోయాడు. గతంలో వైఎస్ జగన్ బీమా ప్రీమియం కూడా చెల్లించారు.

### మీరొచ్చాకే సమస్యలు: కులం పంచాయితీపై మాజీ మంత్రి స్ట్రాంగ్ కౌంటర్

కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాతే శెట్టి బలిజ కులానికి సమస్యలు వచ్చాయని మాజీ మంత్రి చెల్లుబోయిన వేణు అన్నారు.శెట్టి బలిజ కులంపై మంత్రి వాసంశెట్టి సుభాశ్ చేసిన వ్యాఖ్యలకు ఆయన స్ట్రాంగ్ కౌంటర్ ఇచ్చారు. వాసంశెట్టి సుభాశ్‌కు విషయ పరిజ్ఞానం లేదన్నారు. కులంపై చేసిన ఆరోపణలకు కట్టుబడి ఉండాలన్నారు. ఆరోపణలు నిరూపించాలని లేనిపక్షంలో శెట్టిబలిజ కులానికి క్షమాపణలు చెప్పాలని డిమాండ్ చేశారు. మంత్రి శెట్టి సుభాశ్ చెట్టు పేరు చెప్పి కాయలు అమ్ముకుంటున్నారని విమర్శించారు. సోషల్ మీడియాలో ఫేక్ అకౌంట్లు సృష్టించి శెట్టి బలిజ కులాన్ని తిడుతున్నారని మండిపడ్డారు. కులానికి ఎవరు ఏం చేశారో చర్చించేందుకు తాను సిద్ధమని మాజీ మంత్రి చెల్లుబోయిన వేణు సవాల్ విసిరారు.కాగా శెట్టిబలిజ కులానికి మాజీ మంత్రి చెల్లుబోయిన వేణు అన్యాయం చేశారని మంత్రి వాసంశెట్టి సుభాశ్ ఆరోపించారు. సొంత కులంపై మెమో ఎందుకు తీసుకురావాలని ప్రశ్నించారు. గీత ఉపకులాలను చెల్లుబోయిన వేణు పూర్తిగా విస్మరించారని ఆరోపించారు. వేషదారణ చేశారు తప్ప ఏమీ చేయలేదని మంత్రి వాసంశెట్టి సుభాశ్ విమర్శించారు.

## వితంతువుతో ఇందిరమ్మ ఇంటికి భూమి పూజ

సాంఘిక దురాచారాలు నమ్మవద్దని రాష్ట్ర ఎక్సైజ్, పర్యాటక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు సూచించారు. ఆదివారం నాగర్‌కర్నూల్ జిల్లా కొల్లాపూర్ మండలం మాచినేనిపల్లిలో రాములు అనే వ్యక్తికి సంబంధించిన ఇందిరమ్మ ఇంటి నిర్మాణం భూమిపూజ కార్యక్రమానికి మంత్రి హాజరయ్యారు. రాములు భార్య గర్భవతి కావడంతో మంత్రిని భూ మిపూజ చేయాలని కాంగ్రెస్ నాయకులు, గ్రామస్తులు కోరా రు. రాములు తల్లి లక్ష్మీదేవమ్మ చేత భూమి పూజ చేయించాల ని మంత్రి సూచించగా.. ఆమె వితంతువు అని కొందరు నాయకులు మంత్రికి వివరించారు. వితంతువు అయితే భూ మి పూజ చేయకూడదా అంటూ మంత్రి వారిపై అసహనం వ్యక్తం చేశారు. లక్ష్మీదేవమ్మను పిలిచి ఆమెతోనే ఇంటి నిర్మా ణానికి పూజ చేయించి.. కొబ్బరికాయ కొట్టించారు. అనంతరం మంత్రి భూమిపూజ, పనులు ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి జూపల్లి మాట్లాడుతూ 200 ఏళ్ల క్రితమే రా జా రామ్మోహన్‌రాయ్ లాంటి మహనీయులు స్త్రీవిద్య, బాల్యవివాహాల రద్దు, వితంతు వివాహాలు వంటి సామాజిక కార్యక్రమాలు చేపట్టారని గుర్తు చేశారు. ప్రస్తుత ఆధునిక సమా జంలో కూడా వితంతువులను శుభకార్యాలకు దూరంగా పెట్టడం సమంజసం కాదన్నారు. ఈ సాంఘిక దురాచారం మన సంస్కృతికి మచ్చ అని, ఇలాంటి కళంకాలను ఎంత త్వరగా వదిలించుకుంటే అంత మంచిదని పిలుపునిచ్చారు.

# ఎన్నిసార్లు చెప్పినా మీరింతేనా..?

ప్రతి నెలా చెల్లించాలని గతంలో ఆదేశించాను కదా..మరి ఎందుకు అమలు చేయట్లేదు'. అంటూ ఆర్థిక శాఖ అధికారులపై ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఆగ్రహం వ్యక్తం చేసినట్టు తెలిసింది. ఎంప్లాయీస్ వేతనాలను గ్రీన్‌చానల్ ద్వారా చెల్లించాలని గతంలో ఆదేశించానని, అయినా సకాలంలో శాలరీలు వేయడం లేదని.. జిల్లాల నుంచి ఇంటెలిజెన్స్, ఎస్బీ, ఉద్యోగ సంఘాల ద్వారా తనకు సమాచారం చెప్పినట్టు టాక్. రెండు రోజుల క్రితం సీఎం రేవంత్‌రెడ్డి.. ఆర్థిక శాఖ అధికారులు, సీఎస్,?ఇతర శాఖల ఆఫీసర్లతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా కాంట్రాక్టు, అవుట్ సోర్సింగ్ ఉద్యోగుల వేతనాలపై చర్చ జరిగిందని, వారికి సకాలంలో వేతనాలు ఎందుకు అందడంలేదని అధికారులను సీఎం ప్రశ్నించినట్లు సమాచారం కాంట్రాక్టు, అవుట్ సోర్సింగ్ ఉద్యోగులకు గ్రీన్ ఛానెల్ ద్వారా వేతనాలు ఇవ్వాలని తాను గతంలోనే ఆదేశించానని, అయినా ఎందుకు అమలు చేయడం లేదని సీఎం ఆఫీసర్లను నిలదీసినట్టు తెలిసింది. దీనికి ఆర్థిక శాఖ అధికారులు చెప్పిన సమాధానంతో సంతృప్తి చెందని సీఎం.. వారికి తక్కువ మొత్తంలో జీతాలు ఉంటాయని, అవి సైతం సమయానికి ఇవ్వకుంటే వారి కుటుంబాలు ఇబ్బందులు పడతాయనే విషయాన్ని గుర్తించాలని సూచించినట్టు సమాచారం. ప్రజాప్రభుత్వం అధికారంలోకి వచ్చాక రెగ్యులర్?ఉద్యోగులకు మొదటి తారీఖునే జీతాలు ఇవ్వడం ప్రారంభించామని గుర్తుచేసినట్టు టాక్. చిరు ఉద్యోగులకు వేతనాలను స్ట్రీమ్‌లైన్ చేయాలని, మొదటి వారం కల్లా అందితే వారు ఉత్సాహంగా పని చేస్తారని, ప్రభుత్వ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకెళ్తారని, పథకాలు సక్రమంగా అమలయ్యేలా చూస్తారని సూచించినట్టు తెలిసింది. వచ్చే నెల నుంచి లక్షలాది మంది రెగ్యులర్ ఉద్యోగులు, కాంట్రాక్టు, అవుట్ సోర్సింగ్ ఉద్యోగులకు సకాలంలో వేతనాలు అందించాలని, ఇందులో ఎక్కడా తేడా రావొద్దని ముఖ్యమంత్రి ఆదేశించినట్టు తెలిసింది.రాష్ట్రంలో రెండు లక్షలకు పైగా అవుట్ సోర్సింగ్ ఉద్యోగులు పని చేస్తున్నారు. వారందరికీ నెలల పాటు వేతనాలు పెండింగ్‌లో ఉంటున్నాయి. వారు సైతం పదే పదే ప్రభుత్వం, ఉన్నతాధికారులు, సంబంధిత శాఖ మంత్రులపై ఒత్తిడి తెస్తే కానీ వేతనాలు విడుదల కావడం లేదు. దీంతో వారంతా అసంతృప్తితో ఉన్నారు. దీనిని గుర్తించిన సీఎం రేవంత్‌రెడ్డి.. వేతనాల విషయంపై కీలక నిర్ణయం తీసుకున్నట్టు సమాచారం. అధికారుల తీరుతో ప్రభుత్వంపైనా ప్రభావం పడుతుందని ఆయన సున్నితంగా హెచ్చరించినట్టు తెలిసింది.డిసెంబర్ 8, 9వ తేదీల్లో జరగనున్న గ్లోబల్ సమ్మిట్‌కు దేశ విదేశాలకు చెందిన ప్రతినిధులు హాజరు కాబోతున్నారని, అందువల్ల భద్రతా పరంగా పకడ్బందీ ఏర్పాట్లు చేయాలని జిల్లా యంత్రాంగాన్ని సీఎం రేవంత్‌రెడ్డి ఆదేశించారు. ఆదివారం ఆయన గ్లోబల్ సమ్మిట్ జరిగే కందుకూరు మండలం మీర్‌ఖాన్‌పేట సందర్శించారు. మధ్యాహ్నం హెలీకాప్టర్‌లో పుట్టపర్తి నుంచి ఫ్యూచర్‌సిటీ చేరుకున్న ఆయన.. అక్కడి నుంచి గ్లోబల్ సమ్మిట్ నిర్వహించే ప్రదేశానికి చేరుకున్నారు.అక్కడ జరుగుతున్న ఏర్పాట్లను పరిశీలించారు. వివిధ శాఖల అధికారులతో మాట్లాడారు. గంటకు పైగా అక్కడ గడిపిన ముఖ్యమంత్రి సమ్మిట్ ఏర్పాట్ల గురించి తెలుసుకుని సలహాలు, సూచనలు ఇచ్చారు. 'సమ్మిట్‌కు ఫారరీచ్యన్%-% 500 కంపెనీల ప్రతినిధులు హాజరు కాబోతున్న సమయంలో ఏ చిన్న సమస్య కూడా ఉత్పన్నం కావొద్దు. మౌలిక వసతుల కల్పన విషయంలో రాజీ పడొద్దు. మూసీ ప్రక్షాళనలో భాగంగా శుభ్రం చేసిన నీటిని ఫ్యూచర్ సిటీ అవసరాలకు తరలించే ఏర్పాట్లు చేయాలి..'అని ఆదేశించారు

### అపరిచితులను అనుమతించొద్దు

మీర్‌ఖాన్‌పేట నుంచి సమీపంలోని స్కిల్స్ యూనివర్సిటీకి చేరుకున్న సీఎం.. అక్కడ కొనసాగుతున్న నిర్మాణాలను పరిశీలించారు. అనంతరం ఏఫ్‌సీడీఓ కార్యాలయం నిర్మాణ పనులు పరిశీలించారు. అక్కడ అధికారులతో మాట్లాడుతూ గ్లోబల్ సమ్మిట్‌ను విజయవంతం చేయాలని కోరారు. మీడియా కోసం ప్రత్యేక ఏర్పాట్లు చేయాలని, గుర్తింపు కార్డులు లేని వారిని ఎట్టి పరిస్థితుల్లోనూ అనుమతించొద్దని పోలీసులకు సూచించారు. ఎమ్మెల్యేలు మల్‌రెడ్డి రంగారెడ్డి, ఎమ్మెల్సీ పట్నం మహేందర్‌రెడ్డి, ప్రభుత్వ సలహాదారు వేం నరేందర్‌రెడ్డి, టీయూఎఫ్ఐడీసీ చైర్మన్ చల్లా నర్సింహారెడ్డి తదితర నేతలు, కలెక్టర్ నారాయణరెడ్డి ఈ కార్యక్రమాల్లో పాల్గొన్నారు.

# కోట్లాది భక్తుల పవిత్ర నమ్మకాన్ని విచ్ఛిన్నం చేశారు

టీటీడీ బోర్డుపై సంచలన ఆరోపణలు చేస్తూ ఆయన ట్వీట్ చేశారు. గత ఐదేళ్ల పాలనలో భక్తుల విశ్వాసాన్ని దెబ్బతీశారని, వారి నమ్మకానికి ద్రోహం చేశారని తీవ్రంగా విమర్శించారు."తిరుమల కేవలం ఆలయం కాదు, అది మన భక్తికి మూలం. ప్రగాఢ విశ్వాసంతో మనమంతా అక్కడికి వెళతాం. కానీ గత ప్రభుత్వ హయాంలోని టీటీడీ బోర్డు, అధికారులు భక్తుల హృదయాలను విచ్ఛిన్నం చేశారు. మన భక్తిని వారు ఒక అవకాశంగా చూశారు" అని పవన్ కల్యాణ్ ఆవేదన వ్యక్తం చేశారు. గత ప్రభుత్వానికి ఒక అవకాశం ఇవ్వడం ద్వారా ప్రతి భక్తుడు మోసపోయాడని ఆయన అన్నారు.2019 నుంచి 2024 మధ్య కాలంలో సుమారు 10.97 కోట్ల మంది భక్తులు శ్రీవారిని దర్శించుకున్నారని, అంటే ప్రతిరోజూ సగటున 60 వేల మంది తిరుమల వచ్చారని పవన్ గుర్తుచేశారు. సామాన్యుల నుంచి రాష్ట్రపతి, ప్రధానమంత్రి వంటి అత్యున్నత స్థాయి వ్యక్తుల వరకు అందరూ దర్శించుకునే పవిత్ర క్షేత్రంలో నిబంధనలను ఉల్లంఘించారని ఆరోపించారు. వైసీపీ ప్రభుత్వంపై ప్రజలు ఉంచిన పవిత్రమైన నమ్మకాన్ని వారు పూర్తిగా విచ్ఛిన్నం చేశారని పవన్ తన ట్వీట్‌లో పేర్కొన్నారు. గత ప్రభుత్వం మన విశ్వాసాన్ని దెబ్బతీసిందని డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ అన్నారు. తిరుమల కల్తీ నెయ్యి ఘటనపై ఆయన సంచలన ట్వీట్ చేశారు.తిరుమల కేవలం ఆలయం కాదని, భక్తికి మూలమని, ప్రగాఢ విశ్వాసంతో అక్కడికి వెళ్తామని ఆయన చెప్పారు. 2019-24 అంచనా ప్రకారం 10.97 కోట్ల మంది తిరుమల శ్రీవారిని దర్శించుకున్నారని తెలిపారు. ప్రతిరోజూ 60 వేల మంది భక్తులు తిరుమలేశుడిని సందర్శించారన్నారు. సామాన్యుడి నుంచి భారత రాష్ట్రపతి, ప్రధానమంత్రి, ప్రధాన న్యాయమూర్తి, అత్యున్నత రాజ్యాంగ ప్రముఖులు, పరిశ్రమల దిగ్గజాలు, క్రీడాకారులు, కళాకారులు, సాహిత్య ప్రముఖులు తిరుమల శ్రీవారిని దర్శించుకున్నారని పవన్ పేర్కొన్నారు.కానీ గత ప్రభుత్వంలో బోర్డు, అధికారులు భక్తుల హృదయాలను విచ్ఛిన్నం చేశారని ఆరోపించారు.మన భక్తికి వైసీపీ నాయకులు ద్రోహం చేశారని వ్యాఖ్యానించారు. ఒక అవకాశం ఇచ్చి ప్రతి ఒక్క భక్తుడు మోసపోయాడన్నారు. తిరుమల నియమాలను ఉల్లంఘించారని వైసీపీపై ఉంచిన నమ్మకాన్ని, విశ్వాసాన్ని విచ్ఛిన్నం చేశారని పవన్ కల్యాణ్ ట్వీట్ చేశారు. ప్రముఖ నటులు ధర్మేంద్ర కన్నుమూశారని తెలిసి చింతించానని డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ అన్నారు. ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతుణ్ణి ప్రార్థిస్తున్నాని ఆయన తెలిపారు.హిందీ చిత్ర పరిశ్రమలో తొలి తరం యాక్షన్ హీరోగా సినీ ప్రియులను ఆకట్టుకున్నారని తెలిపారు. అందుకే ఆయన్ని యాక్షన్ కింగ్, హీమ్యాన్ అని అభిమానంగా పిలుచుకునేవారని గుర్తు చేశారు. షోలే, చుప్కే చుప్కే, ధర్మ్ వీర్, సీతా ఔర్ గీత, యాదోం కి బారాత్ లాంటి చిత్రాలతో నటనలో తనదైన శైలి చూపించారన్నారు. 2004 నుంచి అయిదేళ్లపాటు పార్లమెంట్ సభ్యుడిగా ప్రజా జీవితంలో ఉన్నారని, ధర్మేంద్ర కుమారులు సన్నీ డియోల్, బాబి డియోల్, సతీమణి హేమమాలినికి తన ప్రగాఢ సానుభూతి తెలియచేస్తున్నానని పవన్ కల్యాణ్ పేర్కొన్నారు.ఆంధ్రప్రదేశ్ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ రాష్ట్రంలో పాలనాపరమైన కార్యక్రమాలను వేగవంతం చేస్తున్నారు. ఇందులో భాగంగా, సోమవారం ఆయన ఏలూరు జిల్లాలో పర్యటించి, పలు అభివృద్ధి పనులకు శ్రీకారం చుట్టారు. క్షేత్రస్థాయిలో ప్రజల సమస్యలను తెలుసుకుంటూ, వాటి పరిష్కారానికి చర్యలు చేపట్టారు. ఈ పర్యటనలో భాగంగా ఆయన కొయ్యలగూడెం, ద్వారకా తిరుమల మండలాల్లో విస్తృతంగా పర్యటించారు.ముందుగా రాజమహేంద్రవరంలోని మధురపూడి విమానాశ్రయానికి ప్రత్యేక విమానంలో చేరుకున్న పవన్ కల్యాణ్‌కు, అక్కడి నుంచి రోడ్డు మార్గంలో కొయ్యలగూడెం మండలం రాజవరం గ్రామానికి చేరుకున్నారు. ఈ సందర్భంగా ఆయన గ్రామస్థులతో నేరుగా సమావేశమై వారి సాధకబాధకాలను అడిగి తెలుసుకున్నారు. తమ గ్రామానికి సరైన రోడ్డు సౌకర్యం లేదని, వెంటనే నిర్మాణం చేపట్టాలని గ్రామస్థులు పవన్‌కు విజ్ఞప్తి చేశారు. దీనిపై ఆయన సానుకూలంగా స్పందించి, అధికారులకు అవసరమైన ఆదేశాలు జారీ చేస్తామని హామీ ఇచ్చారు.అనంతరం, పవన్ కల్యాణ్ ద్వారకా తిరుమల మండలం ఐఎస్ జగన్నాథపురంలోని ప్రసిద్ధ సుందరగిరి లక్ష్మీనరసింహస్వామి ఆలయాన్ని సందర్శించారు. ఆలయానికి విచ్చేసిన ఆయనకు, ఆలయ అధికారులు, వేద పండితులు పూర్ణకుంభంతో, ఆలయ మర్యాదలతో ఘన స్వాగతం పలికారు. స్వామి వారికి పట్టు వస్త్రాలు సమర్పించి, ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా, ఆలయ అభివృద్ధికి సంబంధించిన శిలాఫలకాన్ని పౌరసరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్‌తో కలిసి ఆవిష్కరించారు.

# పవన్ ను అప్పుడూ విమర్శించలేదు... ఇకముందూ విమర్శించను

పవన్ కల్యాణ్ తనకు 20 ఏళ్లుగా మిత్రుడని, ఆయన్ను తాను ఎప్పుడూ విమర్శించలేదని, భవిష్యత్తులో కూడా విమర్శించబోనని ఆయన అన్నారు. ఈ వ్యాఖ్యలు ప్రస్తుతం రాజకీయ వర్గాల్లో తీవ్ర చర్చనీయాంశంగా మారాయి.శ్రీకాకుళంలో ఆదివారం రెడ్డి సంక్షేమ సంఘం నిర్వహించిన ఓ కార్యక్రమంలో పాల్గొన్న ఆయన తన రాజకీయ భవిష్యత్తుపై కీలక వ్యాఖ్యలు చేశారు. అవసరమైతే మళ్లీ రాజకీయాల్లోకి వస్తానని, అయితే ప్రస్తుతానికి మాత్రం రైతుగా రాజకీయాలకు దూరంగా ఉంటున్నానని స్పష్టం చేశారు. జగన్ మోహన్ రెడ్డి చుట్టూ ఓ కోటరీ చేరి, ఆయన్ను తప్పుదారి పట్టిస్తోందని ఆరోపించారు.నిబద్ధత లేని వ్యక్తుల మాటలను జగన్ నమ్మవద్దని సూచించారు. వారి వల్లే తాను ప్రస్తుతం రాజకీయాలకు దూరంగా ఉంటున్నట్లు తెలిపారు. అయితే, కొత్త రాజకీయ పార్టీ పెట్టే ఆలోచన గానీ, వేరే పార్టీలో చేరే ఉద్దేశం గానీ తనకు లేదని ఆయన స్పష్టం చేశారు. గతంలో తనపై అనేక ఒత్తిళ్లు వచ్చినా దేనికీ లొంగలేదని అన్నారు.అవసరమైతే మళ్లీ రాజకీయాల్లోకి వస్తానని వైసీపీ ఎంపీ విజయసాయి రెడ్డి ప్రకటించారు. గతంలో తనపై అనే ఒత్తిళ్లు వచ్చాయని తెలిపారు. అయినా ఎలాంటి ఒత్తిడికి లొంగలేదనిపేర్కొన్నారు. శ్రీకాకుళంలో ఆదివారం నాడు రెడ్డి సంక్షేమ సంఘం ఏర్పాటు చేసిన ఓ కార్యక్రమంలో విజయసాయి రెడ్డి పాల్గొన్నారు.ఈ సందర్భంగా విజయసాయి మాట్లాడుతూ.. ప్రస్తుతానికి నేను రైతును మాత్రమే అని తెలిపారు. రాజకీయాలకు దూరంగా ఉన్నానని తెలిపారు. రాజకీయ పార్టీ పెట్టే ఆలోచన మాత్రం లేదని స్పష్టం చేశారు. వేరే పార్టీలో చేరే ఉద్దేశం కూడా ఇప్పుడు లేదని తెలిపారు. అవసరం వచ్చినప్పుడు తప్పకుండా రాజకీయాల్లోకి తిరిగి వస్తానని స్పష్టం చేశారు. జగన్ చుట్టూ ఉన్న కోటరి ఆయన్ను డైవర్ట్ చేస్తోందని విజయసాయి రెడ్డి తెలిపారు. అందుకే తాను రాజకీయాలకు దూరంగా ఉన్నానని పేర్కొన్నారు. నిబద్ధత లేని వ్యక్తుల మాటలను జగన్ నమ్మకూడదని సూచించారు. అలాంటి వారి మాటలు విని తప్పుదారి పట్టకూడదని హితవు పలికారు.ఇక ఏపీ సీఎం చంద్రబాబు నాయుడు, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్‌పై కూడా విజయసాయి రెడ్డి స్పందించారు. చంద్రబాబుకు, తనకు ఎటువంటి వైరం లేదని చెప్పారు. 20 ఏండ్ల క్రితం నుంచే పవన్ కల్యాణ్ తనకు మిత్రుడని తెలిపారు. తాను ఎప్పుడూ పవన్ కల్యాణ్‌ను విమర్శించలేదని స్పష్టం చేశారు. భవిష్యత్తులో కూడా పవన్ కల్యాణ్‌ను విమర్శించనని చెప్పారు.

ఉగ్రవాదం అణచివేత, వాతావరణ మార్పులు, విపత్తుల నిర్వహణ, ప్రపంచ దేశాల మధ్య సమన్వయం- పరస్పర సహకారం, ఆర్టిఫీషియల్ ఇంటెలిజెన్స్ వంటి విషయాలపై ఆయన తన అభిప్రాయాలను వెల్లడించారు. అంతర్జాతీయ సహకారాన్ని పెంపొందించాల్సిన అవసరం ఉందని అన్నారు.ప్రపంచవ్యాప్తంగా విపత్తుల దుష్ప్రభావాలు పెరుగుతున్నాయని మోదీ ఆందోళన వ్యక్తం చేశారు. ఇవి మానవాళికి పెద్ద సవాలుగా పరిణమించాయని అన్నారు. ఈ రంగంలో ప్రపంచ సహకారాన్ని బలోపేతం చేయడానికి, తన 2023 జీ20 అధ్యక్షతన జరిగిన డిజాస్టర్ రిస్క్ రిడక్షన్ వర్కింగ్ గ్రూప్‌ను ఏర్పాటు చేసిందని గుర్తు చేశారు. ఈ సమస్యకు ప్రాధాన్యత ఇచ్చినందుకు దక్షిణాఫ్రికాను ప్రశంసించారు.విపత్తులు మానవాళికి పెద్ద సవాలుగా మారుతున్నాయని, ఈ సంవత్సరం కూడా మెజారిటీ దేశాలను తీవ్రంగా ప్రభావితం చేశాయని చెప్పారు. ఈ సంఘటనలు- విపత్తులను ఎదుర్కోవడంపై అంతర్జాతీయ సహకారాన్ని మరింత బలోపేతం చేయాల్సిన అవసరాన్ని గుర్తు చేస్తోన్నాయని అన్నారు. ఈ పరిస్థితులను ఎప్పటికప్పుడు సమీక్షించడానికి డిజాస్టర్ రిస్క్ రిడక్షన్ వర్కింగ్ గ్రూప్‌ను ఏర్పాటు చేశామని, ఈ ముఖ్యమైన అజెండాకు ప్రాధాన్యత ఇచ్చినందుకు దక్షిణాఫ్రికాను అభినందిస్తున్నానని చెప్పారు.విపత్తులను తట్టుకునే సామర్థ్యాన్ని పెంపొందించుకోవడానికి క్విక్ రియాక్షన్ ఆధారిత విధానం నుండి అభివృద్ధి-కేంద్రీకృత విధానానికి మారాలని ప్రధాని మోదీ పిలుపునిచ్చారు. ఈ విషయంలో ఉపగ్రహాలను వినియోగించుకోవాల్సి ఉందని, అంతరిక్ష సాంకేతికత మానవాళికి ఉపయోగపడాలనేది తమ ఉద్దేశమని అన్నారు.

# చాగంటికి క్యాబినెట్ ర్యాంక్ ఇచ్చి సలహాదారుగా నియమించాం

రాష్ట్ర ప్రభుత్వం, పాఠశాల విద్యాశాఖ ఆధ్వర్యంలో సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి లోకేష్ మాట్లాడుతూ.. చాగంటికి క్యాబినెట్ ర్యాంక్ ఇచ్చి సలహాదారుగా నియమించామని తెలిపారు. చాగంటి కోటేశ్వరరావు ప్రభుత్వ వాహనం వాడలేదని.. సొంతంగానే తన ఫోన్ బిల్లు చెల్లిస్తున్నారని చెప్పుకొచ్చారు. బడిలో పిల్లలకు ఆట పాటలు చదువుతో పాటు నైతిక విలువలు అందించాలని సూచించారు. ఆటోమిక్ ఎనర్జీని విద్యుత్ తయారీకి వాడితే దేశం అంతా ఘనంగా వెలుగుతుందని.. అదే ఆటోమిక్ ఎనర్జీని బాంబు తయారీకి వాడితే హిరోషిమా నాగసాకిలా తయారవుతుందని అన్నారు.ప్రభుత్వం పుస్తకాలు రూపొందిస్తోందన్నారు. ఇంట్లో నుంచి మార్పు మొదలవ్వాలని.. తల్లిదండ్రులు ఈ బాధ్యత తీసుకోవాలని కోరారు. మహిళలను గౌరవించినప్పుడు సమాజం బాగుపడుతుందని తెలిపారు. వెబ్ సిరీస్‌లోనూ మహిళలను అగౌరవంగా చూపకూడదన్నారు. మగవారు, మహిళలు ఇద్దరు సమానమే అని స్పష్టం చేశారు. పిల్లలను చూస్తే దేవుడిని చూసినట్టు ఉంటుందని.. వాళ్ళని బాగా చూసుకోవాలని పేర్కొన్నారు. డ్రగ్స్‌పై తమ ప్రభుత్వం యుద్ధం ప్రకటించిందని.. దీన్ని అంతా సీరియస్‌గా తీసుకోవాలన్నారు. మార్కులు తక్కువగా వచ్చాయని ఆత్మహత్యలు చేసుకునే పరిస్థితి సరికాదన్నారు. జీవితంలో అవమానాలు సహజమని.. లక్ష్యంతో పనిచేస్తే విజయం సాధించగలమని చెప్పుకొచ్చారు. టీచర్ల సమస్యలు చాలా వరకు పరిష్కరించామని తెలిపారు. కేజీ నుంచి పీజీ వరకు కరికులంలో మార్పులు తెస్తున్నామన్నారు. పుస్తకాల్లో ప్రజాప్రతినిధుల ఫోటోలు.. పార్టీ రంగులు లేవన్నారు. ప్రభుత్వం బాధ్యతగా పనిచేస్తోందని మంత్రి తెలిపారు.తల్లిదండ్రులు పెట్టుకున్న బాధ్యతను పిల్లలు నిలబెట్టుకోవాలని సూచనలు చేశారు. పుట్టపర్తిలో సత్యసాయి బాబా జయంతి కార్యక్రమంలో పాల్గొన్నట్లు తెలిపారు. అక్కడకు వచ్చిన పిల్లలు ఓ చిన్న కాగితం చెత్తను కూడా వేయకుండా జాగ్రత్తగా అన్నింటిని చెత్తబుట్టలో వేయడం చాలా గొప్పవిషయమని కొనియాడారు. ఈ తరహా క్రమశిక్షణ అందరికీ రావాలన్నారు. అన్ని నియోజకవర్గాల్లో నైతిక విలువలపై ప్రసంగాలు చేయాలని చాగంటి కోటేశ్వరరావును మంత్రి నారా లోకేష్ కోరారు. కాగా.. ఈ సదస్సులో విద్యార్థులను ఉద్దేశించి ప్రభుత్వ సలహాదారు, ప్రవచన ప్రముఖులు చాగంటి కోటేశ్వర రావు ప్రసంగించారు. మంత్రి లోకేష్‌తో పాటు ఎంపీ కేశినేని శివనాథ్, ఎమ్మెల్యే బోండా ఉమామహేశ్వరరావు, విద్యాశాఖ కార్యదర్శి సదస్సులో పాల్గొన్నారు.మాజీ మంత్రి నిరంజన్ రెడ్డి తన తండ్రి వయసు వారని ఇన్నాళ్లు తాను ఏమి అనలేదని కానీ ఇష్టమొచ్చినట్టుగా మాట్లాడితే ఊరుకునేది లేదని తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత హెచ్చరించారు.తనను ఉద్దేశించి పుచ్చువంకాయ, సచ్చు వంకాయ అని నిరంజన్ రెడ్డి మాట్లాడుతున్నారట.. ఇన్నాళ్లు మీ వయసుకు గౌరవించాను. ఇంకో సారి నాపై పిచ్చి పిచ్చిగా మాట్లాడితే పుచ్చ లేచిపోతుందని ఘాటుగా హెచ్చరించారు. జాగృతి జనం బాట కార్యక్రమంలో భాగంగా ఇవాళ వనపర్తిలో మీడియాతో మాట్లాడిన కవిత సంచలన వ్యాఖ్యలు చేశారు. మనుషులను పెట్టించి నాపై మాట్లాడిస్తున్నా చాలా రోజులుగా మౌనంగా ఉన్నాను. నా పని నేను చేసుకుంటూ వెళ్తుంటే ఇష్టమొచ్చినట్లు మాట్లాడొద్దు. ఒళ్లు దగ్గర పెట్టుకుని చేసిన ఆరోపణలపై సమాధానాలు ఇవ్వాలన్నారు.

# కాంగ్రెస్ హైకమాండ్ నిర్ణయిస్తే ముఖ్యమంత్రిగా కొనసాగుతా

ఈ నేపథ్యంలో ముఖ్యమంత్రిగా ఉన్న సిద్ధరామయ్య కీలక వ్యాఖ్యలు చేశారు.కాంగ్రెస్ హైకమాండ్ నిర్ణయిస్తే తాను సీఎంగా కొనసాగుతానని, నాయకత్వ మార్పుపై తుది నిర్ణయం హైకమాండ్‌దేనని ఆయన తెలిపారు. తాను, డిప్యూటీ సీఎం డీకే శివకుమార్, ఇద్దరు పార్టీ నిర్ణయాన్ని గౌరవించాల్సిన అవసరం ఉందని స్పష్టం చేశారు. నవంబర్ 20తో ప్రభుత్వం అయిదేళ్ల పదవీకాలంలో అర్ధ భాగాన్ని పూర్తి చేసుకున్న నేపథ్యంలో, 2023లో సిద్ధరామయ్య-శివ కుమార్ మధ్య జరిగిన"పవర్ షేరింగ్" ఒప్పందం మళ్లీ చర్చకు రావడంతో, కాంగ్రెస్‌లో అంతర్గత అధికార పోరు మళ్లీ తెరమీదకి వచ్చింది. ఈ క్రమంలో కాంగ్రెస్ పార్టీలో సవాళ్లు, అంతర్గత చర్చలు వేడెక్కుతున్న వేళ పరిస్థితి రాష్ట్ర రాజకీయాలకు కొత్త మలుపు తీసుకువచ్చింది. పదవి విషయంలో అనేక మంది నేతల అభిప్రాయాలు, శక్తి సమీకరణాలు బయటపడుతుండగా, పార్టీ హైకమాండ్ మాత్రం పరిస్థితిని సమగ్రమైన సమీక్ష తో ముందుకు తీసుకెళ్లాలని చూస్తోంది. రాష్ట్ర అభివృద్ధి, పరిపాలన కొనసాగింపు కీలకమని నేతలు స్పష్టం చేస్తున్నప్పటికీ, నాయకత్వ తగాదాలు పార్టీ వ్యూహరచనను కొంత ప్రభావితం చేస్తున్నాయి.ఇక ఇదే సమయంలో మరోవైపు వెలుగులోకి వస్తున్న సమాచారం ప్రకారం, అంతర్యుద్ధాలు, అధికార పోరు కారణంగా పార్టీ శ్రేణుల్లో అసంతృప్తి జరుగుతున్నట్లు తెలుస్తోంది. ముఖ్యంగా కీలక నేతల వ్యాఖ్యలు, అభ్యర్థుల పేర్లపై జరుగుతున్న చర్చలు ప్రజల దృష్టిని ఆకర్షిస్తున్నాయి. పరిస్థితిని సర్దుబాటు చేసి పార్టీ ఏకతను కాపాడేందుకు హైకమాండ్ త్వరలో స్పష్టమైన నిర్ణయం తీసుకునే అవకాశం ఉన్నట్లు తెలుస్తోంది. రాష్ట్రంలోని రాజకీయ వాతావరణం ప్రస్తుతం కాంగ్రెస్ అధిష్టానం చర్యలపై నిలిచిపోయింది. ప్రారంభమవుతాయని అక్టోబర్ 23న ప్రభుత్వం ప్రకటించిందని.. నెల పూర్తి అయిందని..ఎప్పటిలాగే మరో తేదీ ప్రకటిస్తారా? అని మాజీమంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్‌రావు 'ఎక్స్'లో ప్రశ్నించారు. కోతల ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి దీనికి సమాధానం ఏమిటని నిలదీశారు. జూబ్లీహిల్స్ ఎన్నికల ప్రచారంలో గప్పాలు కొట్టడం తప్ప, టిమ్స్ ఆసుపత్రుల నిర్మాణాలు పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తేవడానికి చేస్తున్న కృషి శూన్యమని పేర్కొన్నారు.టిమ్స్ ఆసుపత్రుల ప్రారంభంపై రెండేళ్లుగా డేట్లు, డెడ్ లైన్లు మార్చడం తప్ప చేస్తున్నదేం లేదని తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వ తీరు చూస్తే తనికెళ్ల భరణి చెప్పే కవిత్వం లాగే ఉందని.. చెల్లికి పెళ్లి.. జరగాలి మళ్లీ మళ్లీ అన్నట్లు చేస్తున్నారని ఎద్దేవా చేశారు. ప్రభుత్వ భూములను తెగనమ్మడంపై ఉన్న శ్రద్ధ, ప్రజలకు వైద్య సేవలు అందించే ఆసుపత్రుల మీద లేకపోవడం సిగ్గుచేటని పేర్కొన్నారు. సనత్‌నగర్, అల్వాల్, ఎల్బీ నగర్ టిమ్స్ ఆసుపత్రుల నిర్మాణ పనుల విషయంలో ప్రభుత్వ తీరు చూస్తే నత్త కూడా ఆత్మహత్య చేసుకుంటుందని తెలిపారు.సీఎం రేవంత్‌రెడ్డి సహా కాంగ్రెస్ మంత్రుల మాటలు కోటలు దాటితే, ఆచరణ గడప కూడా దాటదని చెప్పడానికి టిమ్స్ ఆస్పత్రులే నిదర్శనమని పేర్కొన్నారు. ఆసుపత్రుల నిర్మాణాలు పూర్తి చేయకుండా, పేదలకు వైద్యం అందించకుండా క్రిమినల్ ఈ దుర్మార్గపు కాంగ్రెస్ ప్రభుత్వం నెగ్లిజెన్స్‌కు పాల్పడుతున్నదని తెలిపారు. కమీషన్ల కోసం రెండేళ్లుగా పనులు పూర్తిచేయకుండా, వైద్య సేవలు అందకుండా ప్రజల జీవితాలతో చెలగాటం ఆడుతున్నారని ఆరోపించారు.

అఖండ భూమి
మంగళవారం 25 - 11 - 2025

## వీఆర్వోలు సంఘం నూతన కార్యవర్గం



**అనకాపల్లి జిల్లా నాచవరం మండలం నవంబర్ 24 (అఖండ భూమి న్యూస్):** అనకాపల్లి జిల్లా నాతవరం మండలం తాసిల్దార్ కార్యాలయం లో గల వీఆర్వోల సంఘం నూతన కార్యవర్గం సోమవారం ఎన్నుకోవడం జరిగింది వీఆర్వోల సంఘం మండల అధ్యక్షులుగా బి.కె కేశవులు ఉపాధ్యక్షులుగా యూ హరిబాబు సహాయ కార్యదర్శిగా పి ఉషారాణి వాసాధికారిగా కోశాధికారిగా పి మాణిక్యాలరావుని ఎన్నుకోవడం జరిగింది ఈ సందర్భంగా అధ్యక్షులు శేషులు మాట్లాడుతూ మండలంలో వీఆర్వోల సమస్యలపై నిరంతరం ప్రభుత్వానికి తెలియపరుస్తానని ప్రజలకు రైతులకు అందుబాటులో ఉండేలా నా వంతు నేను వీఆర్వోల సంఘం నుండి సహకరిస్తానని ఆయన అన్నారు ఈ కార్యక్రమంలో మండల సర్వేలు నాతవరం మండలం డిప్యూటీ తాసిల్దార్ విఆర్వోలు వీఆర్ఏలు రెవెన్యూ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

## బాధిత కుటుంబానికి ఆర్థిక సాయం చేసిన తలపంటి బుజ్జి



**శంఖవరం, నవంబర్ 24 (అఖండ భూమి న్యూస్):** శంఖవరం మండలం జనసేన పార్టీ ఉపాధ్యక్షుడు తలపంటి బుజ్జి తన స్వగ్రామం నెల్లిపూడి గ్రామంలో తన వంతు సేవా కార్యక్రమాలు నిర్వహిస్తూ అందరి మన్ననలు పొందుతున్నాడు. నెల్లిపూడి గ్రామానికి చెందిన రేవాడ రామయ్యమ్మ అనారోగ్యంతో ఇటీవల మరణించడం జరిగింది. విషయం తెలుసుకున్న బుజ్జి సోమవారం రామయ్యమ్మ కుటుంబ సభ్యులను పరామర్శించారు. అనంతరం బాధితకుటుంబానికి బియ్యం,తనవంతు ఆర్థిక సాయం అందించి దాతృత్వం సాటుకున్నారు. ఈ సందర్భంగా, బుజ్జి మాట్లాడుతూ తన స్వగ్రామం నెల్లిపూడి గ్రామంలో నిరుపేదలకు, తనను అభిమానించే వారికి ఏ కష్టం వచ్చినా అండగా ఉంటానని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కలిదిండు సత్యనారాయణ, కురాడ జాను, నొక్కి వీరబాబు, తలపంటి వీరబాబు, శ్రీను, జన సైనికులు పాల్గొన్నారు.

## రైతన్న మీకోసం పోస్టల్ ఆవిష్కరించిన మార్కెట్ యార్డ్ డైరెక్టర్ వెలగ వెంకటకృష్ణారావు



**కాకినాడ జిల్లా కోటనందూరు మండలం నవంబర్ 24 (అఖండ భూమి న్యూస్):** కాకినాడ జిల్లా తుని నియోజకవర్గం కోటనందూరు మండలం లో రైతన్న మీకోసం పోస్టర్లను తుని ఎమ్మెల్యే యనమల దివ్య గాడి రాజబాబు టిడిపి మండల అధ్యక్షులు పాతల సూరిబాబు ఆదేశాల మేరకు కోటనందూరులో రైతన్న మీకోసం పోస్టులను మార్కెట్ యార్డ్ డైరెక్టర్ వెలగా వెంకట కృష్ణారావు ఆవిష్కరించడం జరిగింది రైతులకు పండిన పంటకు గిట్టుబాటు ధర తోపాటు వ్యవసాయ లో లోటుపాటులను తెలుసుకోవడం కోసం రైతన్న మీకోసం కార్యక్రమాన్ని గౌరవ ముఖ్యమంత్రివర్యులు నారా చంద్రబాబు నాయుడు ప్రవేశపెట్టడం జరిగిందని ఈ కార్యక్రమాన్ని ప్రతి ఒక్క రైతు సద్వినియోగం చేసుకోవాలని ఆయన అన్నారు

## ఉచిత కళ్ళజోళ్లు పంపిణీ..





**ఆలమూరు, నవంబర్ 24(అఖండ భూమి న్యూస్):** మండలంలోని బడుగువానిలంక గ్రామంలో ఉమెన్ డెవలప్మెంట్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ట్రస్ట్ చైర్మన్ బూసి విద్య ప్రసన్న నేతృత్వంలో సోమవారం ఉచిత కళ్ళజోళ్లు పంపిణీ కార్యక్రమాన్ని చేపట్టారు.ముఖ్య అతిథులుగా ఆలమూరు మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు ఈదల సత్తిబాబు,సత్యం స్టడీ సర్కిల్ అధినేత బూసి విద్యా సాగర్ హాజరయ్యారు. గతంలో నిర్వహించిన కంటి పరీక్షలలో గుర్తించిన దృష్టి లోపాలున్న సుమారు 73 మంది రోగులకు కళ్ళజోళ్లు అందజేశారు. ఈ సందర్భంగా చైర్మన్ విద్య ప్రసన్న మాట్లాడుతూ గ్రామీణ ప్రాంత ప్రజలకు ఆరోగ్య సేవలు చేరేలా చేయడం తమ ట్రస్ట్ ముఖ్య లక్ష్యమన్నారు.ప్రజలకు ఆరోగ్యంపై అవగాహన పెంపొందించేందుకు ఇలాంటి కార్యక్రమాలను నిరంతరం చేపడతామని తెలిపారు. ముఖ్య అతిథులు మాట్లాడుతూ ఉమెన్ డెవలప్మెంట్ ట్రస్ట్ చేస్తున్న సేవలను అభినందిస్తూ,వాళ్లు కష్టపడి సంపాదించిన దానిలో కొంత భాగాన్ని సమాజ సేవకు వినియోగిస్తూ ముందుకు రావడం ఎంతో ప్రశంసనీయమని పేర్కొన్నారు. ఇలాంటి సేవా కార్యక్రమాలు సమాజంలో మంచి మార్పుకు దారి తీస్తాయన్నారు. ఈ కార్యక్రమంలో ఈదల నల్లబాబు,వడ్డి దొరయ్య నాయుడు, బోడపాటి మారుతి,పాలూరి గోవిందు, గట్టి సుబ్రహ్మణ్యం, ముప్పిరి వెర్రియ్య, దిడ్డి రాము,ట్రస్ట్ సభ్యులు, గ్రామస్థులు పాల్గొన్నారు.

## యువత ముందుండి నడిపించిన రక్తదాన శిబిరం





**అనకాపల్లి జిల్లా నాతవరం మండలం నవంబర్ 24 (అఖండ భూమి న్యూస్):** అనకాపల్లి జిల్లా నాతవరం మండల కేంద్రంలో తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి యువ నాయకులు చింతకాయల విజయ్ బాబు జన్మదిన పురస్కరించుకొని నాతవరంలో సోమవారం కె ఎస్ ఆర్ టీం గణేష్ అసోసియేషన్ మరియు మండలంలో గల యువత ఆధ్వర్యంలో రక్తదాన శిబిరాన్ని ఏర్పాటు చేశారు దీనికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన తాండవ ప్రాజెక్ట్ చైర్మన్ కరక సత్యనారాయణ రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు అనంతరం వివిధ గ్రామాల నుండి స్వచ్ఛందంగా యువత పాల్గొని రక్తదానం చేయడం జరిగింది . ఈ సందర్భముగా ఆయన మాట్లాడుతూ పుట్టినరోజు సందర్భంగా ఇటువంటి సేవా కార్యక్రమాల్లో యువత పాల్గొని రక్తం దానం చేయడం ఎంతో ఆనందం ఇస్తుందని ఇటువంటి సేవా కార్యక్రమాలు లో మేము పాల్గొనడం మాకు ఎంతో ఆనందదాయకంగా ఉందని ఆయన అన్నారు ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షులు నందిపల్లి వెంకటరమణ నాతవరం కోఆపరేటివ్ బ్యాంక్ చైర్మన్ అప్పిరెడ్డి మాణిక్యం పీకే గూడెం కోపరేటివ్ బ్యాంక్ చైర్మన్ అంకంరెడ్డి సన్యాసియా మాజీ ఎంపీపీ నేతలు విజయ్ కుమార్ తెలుగుదేశం పార్టీ యువజన విభాగం మండల అధ్యక్షులు పోలుపర్తి సాయి మాజీ ఎంపీటీసీ బంగారు సూరిబాబు చింతకాయల శ్రీను శెట్టి లో వ శెట్టి గోపి పారుపల్లి చిన్నబాబు కొత్త సతీష్ ఇట్టం శెట్టి సీతారామమూర్తి చింతకాయల పెద్ది నాయుడు వివిధ గ్రామాల నుండి విచ్చేసిన తెలుగు యువత పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

## రక్తదాన శిబిరంలో పాల్గొన్న వారికి యువత షీల్డ్ బహుకరణ



**అనకాపల్లి జిల్లా నాతవరం మండలం నవంబర్ 24 (అఖండ భూమి న్యూస్):** అనకాపల్లి జిల్లా నాతవరం మండల కేంద్రంలో సోమవారం తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి యువ నాయకులు చింతకాయల విజయ్ బాబు జన్మదిన పురస్కరించుకొని నాతవరం తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో కేఎస్ఆర్ టీం గణేష్ అసోసియేషన్ మరియు యువత ఆధ్వర్యంలో రక్తదాన శిబిరం ఏర్పాటు చేయడం జరిగింది . ఈ రక్తదాన శిబిరంలో యువత నాతవరం మండలంలో గల వివిధ గ్రామాల నుండి స్వచ్ఛందంగా వచ్చి రక్తదాన శిబిరంలో పాల్గొన్నారు పాల్గొన్న యువతకు విజయబాబు పేరిట షీల్డ్ బహుకరించారు ఈ కార్యక్రమంలో నాతోరీరు మండలం తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షులు నందిపల్లి వెంకటరమణ తాండవ ప్రాజెక్ట్ చైర్మన్ కరక సత్యనారాయణ నాతవరం కోపరేటివ్ బ్యాంక్ చైర్మన్ అప్పి రెడ్డి మాణిక్యం పీకే గూడెం కోపరేటివ్ బ్యాంక్ చైర్మన్ అంకం రెడ్డి సన్యాసియా మాజీ ఎంపీపీ నేతలు విజయ్ కుమార్ మాజీ ఎంపీటీసీ బంగారు సూరిబాబు తెలుగుదేశం పార్టీ మండల యువజన విభాగం అధ్యక్షులు పోలిపర్తి సాయి శెట్టి లోవ శెట్టి గోపి ఇట్టం శెట్టి సీతారామమూర్తి వివిధ గ్రామాల తెలుగుదేశం పార్టీ నాయకులు యువత తదితరులు పాల్గొన్నారు

# మార్చినాటికి రెండోదశ టిడ్కో ఇళ్ల నిర్మాణం సకల సౌకర్యాలతో పూర్తి కావాలి : ప్రత్తిపాటి

**పట్టణంలోని ఎన్టీఆర్ నగర్ లో రెండో దశలో నిర్మిస్తున్న టిడ్కోగృహ సముదాయంలో రూ.7.18 కోట్లతో చేపట్టిన మౌలిక వసతుల కల్పన పనులకు శంకుస్థాపన చేసిన మాజీమంత్రి ప్రత్తిపాటి.**





**చిలకలూరిపేట నవంబర్ 24 (అఖండ భూమి న్యూస్):** గతంలో టీడీపీ ప్రభుత్వంలో తొలిదశలో పూర్తిచేసిన టిడ్కో ఇళ్లను ఇప్పటికే లబ్ధిదారులకు కేటాయించడం జరిగిందని, రెండోదశలో నిర్మిస్తున్న 1008 ఇళ్లనిర్మాణం, మౌలిక వసతుల కల్పనను మార్చినాటికి పూర్తిచేయాలని మాజీమంత్రి, శాసనసభ్యులు ప్రత్తిపాటి పుల్లారావు అధికారుల్ని ఆదేశించారు. గత ప్రభుత్వ నిర్లక్ష్యంతో టీడీపీ హాయాంలో మంజూరైన ఇళ్లనిర్మాణం నేటికీ అసంపూర్తిగా మిగలడం దురదృష్టకరమని ప్రత్తిపాటి వ్యాఖ్యానించారు. సోమవారం ఆయన స్థానిక ఎన్టీఆర్ నగర్లో నిర్మిస్తున్న రెండో దశ టిడ్కో గృహాల్లో రూ.718 కోట్లతో చేపట్టిన మౌలిక వసతుల కల్పన పనులకు కూటమినాయకులు, అధికారులతో కలిసి శంకుస్థాపన చేశారు.

**వైసీపీ హాయాంలో పునాదుల దశ కూడా పూర్తికాలేదు..**

తాను మంత్రిగా ఉన్నప్పుడే రెండోదశకింద నాటి టీడీపీ ప్రభుత్వం 1008 టిడ్కో ఇళ్లు మంజూరు చేసిందని, అప్పుడు ప్రారంభించిన నిర్మాణపనుల్ని వైసీపీ ప్రభుత్వం ఐదేళ్లలో పునాదులు కూడా పూర్తిచేయలేకపోయిందని ప్రత్తిపాటి చెప్పారు. ప్రస్తుతం జరుగుతున్న మౌలిక వసతుల కల్పనలో భాగంగా రోడ్లు, డ్రైన్లనిర్మాణం, విద్యుత్..తాగునీటి సౌకర్యంతో పాటు అన్నిరకాల ఏర్పాట్లపై కూటమిప్రభుత్వం ప్రత్యేక దృష్టి పెట్టిందన్నారు. పనుల నాణ్యతను అధికారులు ఎప్పటికప్పుడు పరిశీలించాలని, లోపాలు లేకుండా ప్రమాణాలకు తగినట్టుగా అన్నిపనులు సకాలంలో పూర్తయ్యేలా చూడాలని ప్రత్తిపాటి సూచించారు. పనుల నిర్వహణ, నాణ్యతలో ప్రభుత్వ మార్గదర్శకాలను విధిగా అమలుచేయాల్సిన బాధ్యత కాంట్రాక్ట్ సంస్థదేనని, సంస్థ ప్రతినిధులు ప్రజల ఆకాంక్షలను దృష్టిలో పెట్టుకోవాలన్నారు. ఇప్పటికే లబ్ధిదారులు నివాసముంటున్న టిడ్కో గృహాల్లో తలెత్తే చిన్నచిన్న సమస్యల పరిష్కారానికి నివాసముండేవారే కమిటీలుగా ఏర్పడి తమ ఇబ్బందుల్ని అధిగమించడంపై దృష్టి పెట్టాలని, ఆ దిశగా అధికారులతో సమన్వయం చేసుకోవాలని ప్రత్తిపాటి సూచించారు. కార్యక్రమంలో టీడీపీ సమన్వయకర్త నెల్లూరి సదాశివరావు, మార్కెట్ యార్డ్ చైర్మన్ షేక్ టీడీపీ కరీముల్లా, మున్సిపల్ చైర్మన్ షేక్ రఫాని,

**జనసేన ఇంచార్జి తోట రాజారమేష్,**

పట్టణ ప్రధాన కార్యదర్శి మద్దుమాల రవి, మున్సిపల్ కమిషనర్ పతి శ్రీహరి బాబు, టీడీపీ నాయకులు వినాయకరావు, మున్సిపల్ కౌన్సిలర్లు, కూటమి నాయకులు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# గత పాలకులు సాగును నిర్లక్ష్యం చేసి తమ బాగుపై శ్రద్ధ పెట్టారు : ప్రత్తిపాటి



**మారుతున్న కాలానికి, ఆహారపు అలవాట్లకు తగినట్టుగా రైతులు తమ సాగు విధానాలు, పైర్ల ఎంపికను మార్చాల్సిన సమయం వచ్చింది.**

**ఫుడ్ ప్రాసెసింగ్ విధానంతో రైతులు తమ ఉత్పత్తులకు అధిక ధరలు పొందవచ్చు.**

**చంద్రబాబు ఉన్నందునే సకాలంలో రైతుల ఉత్పత్తులు కొనుగోళ్లు, మద్దతు ధర సాధ్యమైంది.**

**రైతన్నా మీకోసం కార్యక్రమంలో మాజీమంత్రి ప్రత్తిపాటి.**

**చిలకలూరిపేట నవంబర్ 24 (అఖండభూమి న్యూస్):** ముఖ్యమంత్రిగా చంద్రబాబు ఉన్నందునే సకాలంలో రైతుల ఉత్పత్తుల కొనుగోళ్లు, మద్దతు ధరల అమలు సాధ్యమైందని, నూతన సాగు విధానాలతో రాష్ట్ర వ్యవసాయరంగాన్ని దేశానికే ఆదర్శంగా నిలపాలన్న గట్టి పట్టుదలతో సీఎం ఉన్నారని మాజీమంత్రి, శాసనసభ్యులు ప్రత్తిపాటి పుల్లారావు తెలిపారు. సోమవారం ఆయన నాదెండ్ల మండలంలో కూటమిప్రభుత్వం నూతనంగా నిర్మించిన రైతన్నా మీకోసం కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా గ్రామంలోని రైతుల ఇళ్లకు వెళ్లిన ప్రత్తిపాటి.. ముఖ్యమంత్రి రైతాంగానికి రాసిన లేఖతో పాటు, ప్రభుత్వం అమలు చేయాలనుకుంటున్న నూతన సాగువిధానాలు.. అందించే సబ్సిడీలు, ప్రోత్సాహకాలను వారికి తెలియచేశారు. అనంతరం గ్రామంలో ఏర్పాటు చేసిన బహిరంగసభలో రైతులు, గ్రామస్తుల్ని ఉద్దేశించి మాట్లాడారు.

**గత పాలకుల అసమర్థ పాలన..**

వేరుకు.. కాడకు, ఆలుగడ్డకు ఉల్లిగడ్డకు తేడా తెలియని గత పాలకుల అసమర్థ పాలనతో రైతుఆత్మహత్యల్లో రాష్ట్రం దేశంలోనే అగ్రస్థానంలో నిలిచిందని, వారు తమ బాగోగులపై శ్రద్ధ పెట్టి, సాగును పూర్తిగా నిర్లక్ష్యం చేశారని ప్రత్తిపాటి చెప్పారు. రాష్ట్ర రైతులకు మేలు జరిగి.. రాష్ట్ర వ్యవసాయరంగం దేశానికే ఆదర్శంగా నిలవాలంటే చంద్రబాబు నాయకత్వంతోనే సాధ్యమవుతుందన్నారు. ఏ విధమైన వ్యాపారం చేస్తే లాభాలొస్తాయని ఆలోచించినట్టు.. వ్యవసాయంలో కూడా పరిస్థితులకు తగినట్టుగా ఏ పంట వేస్తే లాభాలు వస్తాయనే ఆలోచన రైతులు చేయాలన్నారు. పత్తి, మిరప, వంటి సాంప్రదాయ పంటల సాగుతో నష్టపోతున్న రైతాంగం, నూతన పైర్ల పెంపుపై ఆలోచన చేయాలన్నారు. గతంలో డ్రిప్ ఇరిగేషన్, స్ప్రింక్లర్ పద్ధతిని రాష్ట్రంలోని కరువు ప్రాంత రైతాంగానికి పరిచయం చేసింది చంద్రబాబేనన్న ప్రత్తిపాటి, కొత్తదనాన్ని ప్రజలకు చేరువచేయడంలో ఆయన ఎప్పుడూ ముందుంటారన్నారు. 2019-24 మధ్య చంద్రబాబును వద్దనుకున్నందుకు రైతాంగం ఎంత నష్టపోయిందో చూశామన్నారు.

**ఫుడ్ ప్రాసెసింగ్ విధానాలతో రైతులకు అధిక లాభాలు..**

వ్యవసాయం చేసిన వ్యక్తిగా రైతుల కష్టాలు..కన్నీళ్లు తనకు తెలుసన్న ప్రత్తిపాటి.. మారుతున్న కాలం.. ఆహారపు అలవాట్లకు అనుగుణంగా రైతులుకూడా కొత్త పంటల సాగువైపు మొగ్గుచూపాలన్నారు. సరికొత్త విధానాలతో కొత్తపంటల్ని సాగుచేస్తే దిగుబడి, లాభాలు రెండూ రైతుల సొంతమవుతాయన్నా రు. అలానే పండించే ఉత్పత్తుల్ని రైతులే సొంతంగా ఫుడ్ ప్రాసిసింగ్ చేయడం ద్వారా మరిన్ని లాభాలు పొందవచ్చన్నారు. రైతులు పండించే మిర్చిని స్పైసెస్ బోర్డు వారు పొడి చేసి మార్కెట్ చేస్తున్నారని, అలానే కొన్ని దేశాల్లో కూరగాయల్ని ప్రాసెస్ చేసి ఎక్కువ కాలం నిల్వ ఉండేలా చేస్తున్నారన్నారు. అటువంటి ప్రాసెసింగ్ వ్యవస్థను రాష్ట్ర రైతాంగానికి పరిచయం చేయాలన్న ఆలోచనలో ముఖ్యమంత్రి ఉన్నారని ప్రత్తిపాటి చెప్పారు. ప్రజల ఆహారపు అలవాట్లు మారాయన్న ప్రత్తిపాటి ... గతంలోబియ్యం తినేవారు ఇప్పుడు కొర్రలు, అరికెలు, రాగులు వంటివి తీసుకుంటున్నారన్నారు. అపరాలు, ఉద్యాన, కూరగాయల పంటల సాగుతో ఎక్కువ లాభాలు వస్తాయని, ఆ దిశగా రైతులు వ్యవసాయ శాఖ సూచనలు పాటించాలన్నారు. రైతన్నా మీకోసం కార్యక్రమంలో భాగంగా తమ ఇళ్లకు వచ్చే వ్యవసాయ సిబ్బంది సేవల్ని రైతాంగం సద్వినియోగం చేసుకోవాలన్నారు. ప్రభుత్వం సబ్సిడీపై అందించే శనగలను రైతులకు పంపిణీ చేసిన ప్రత్తిపాటి.. అనంతరం గ్రామరైతులతో ప్రత్యేకంగా మాట్లాడారు. టార్పాలిన్, సిల్పాలిన్ పట్టలు, తైవాన్ స్ప్రేయర్లు కావాలని, పత్తి కొనుగోళ్లలో జాప్యాన్ని నివారించాలని ఈ సందర్భంగా రైతులు ప్రత్తిపాటిని కోరారు. రైతులు కోరేవి వీలైనంత త్వరగా వారికి అందేలా చూడాలని, ఉన్నతాధికారులకు పరిస్థితులు వివరించి క్షేత్రస్థాయిలో ప్రతి రైతుకు మేలు జరిగేలా చూడాలని ఈ సందర్భంగా స్థానిక వ్యవసాయ అధికారులకు ప్రత్తిపాటి సూచించారు. కార్యక్రమంలో టీడీపీ సమన్వయకర్త నెల్లూరి సదాశివరావు, మార్కెట్ యార్డ్ చైర్మన్ షేక్ టీడీపీ కరీముల్లా, జనసేన ఇంచార్జ్ తోట రాజారమేష్, మండల అధ్యక్షులు బండారుపల్లి సత్యనారాయణ, జవ్వాజి మధన్ మోహన్, కామినేని సాయిబాబు, జిల్లా రైతు అధ్యక్షులు మద్దూరి వీరారెడ్డి, సొసైటీ చైర్మన్ నల్లమోతు హరిబాబు, రైతు నాయకులు గుర్రం నాగపూర్ణ చంద్రరావు, యనమదల సూర్య నారాయణ, డిఏవో జగ్గారావు, అగ్రికల్చర్ అధికారులు, టీడీపీ నాయకులు, కూటమి నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

# "గీతా జయంతి" టీటీడీ భగవద్గీత శ్లోక కంఠస్థ పోటీలు

**"నిత్య జీవితంలో భగవద్గీత- భావ విశ్లేషణ" వ్యాసరచన పోటీ**



**కొయ్యూరు అల్లూరి జిల్లా నవంబర్ 24 (అఖండ భూమి న్యూస్):** గీతా జయంతి సందర్భంగా భగవద్గీత శ్లోక కంఠస్థ పోటీలు నిర్వహించనున్నట్లు టిటిడి హిందూ ధర్మ ప్రచార పరిషత్ ప్రోగ్రాం అసిస్టెంట్ చల్లా సత్యనారాయణ తెలిపారు. తిరుమల తిరుపతి దేవస్థానములు హిందూ ధర్మ ప్రచార పరిషత్ ఆధ్వర్యంలో ఈనెల 29, 30 తేదీల్లో చోడవరం విశాఖపట్నం లో ఈ పోటీలు నిర్వహించబడునన్నారు. ఈనెల 29 అనకాపల్లి జిల్లా చోడవరం అన్నమాచార్య సంగీత పీఠం లోను, 30న విశాఖ ఎంవిపి కాలనీలో గల హిందూ ధర్మ ప్రచార పరిషత్ కార్యాలయంలోనూ భగవద్గీత శ్లోక కంఠస్థ పోటీల నిర్వహణకు ఏర్పాట్లు చేసామన్నారు. భగవద్గీత శ్లోక కంఠస్థ పోటీలు ఆరు నుండి తొమ్మిది తరగతుల వారికి 14వ అధ్యాయం గుణత్రయ విభాగయోగం, 10 వ తరగతి ఇంటర్మీడియట్ విభాగంలో 16వ అధ్యాయం దైవాసుర సంపద్విభాగయోగం నుండి పోటీలు నిర్వహించబడతాయన్నారు. 18 నుండి 45 ఏళ్ల వయసు వారికి 'నిత్య జీవితంలో భగవద్గీత- భావ విశ్లేషణ' అంశంపై వ్యాసరచన పోటీలు నిర్వహించటం జరుగుతుందన్నారు. ప్రతి విభాగం లోను గెలుపొందిన విజేతలకు ప్రథమ బహుమతిగా 1116, ద్వితీయ బహుమతిగా 816, తృతీయ బహుమతిగా 516 పారితోషకంతో పాటు సర్టిఫికెట్లు అందజేయబడతాయన్నారు. 29, 30 తేదీల్లో ఉదయం 9 గంటల నుండి ప్రారంభం కానున్న ఈ పోటీలలో పాల్గొన దలిచే ఆసక్తిగల విద్యార్థులు, అభ్యర్థులు తమ పేర్లను నమోదు చేయించుకోవాలన్నారు. మరిన్ని వివరాలకు చోడవరం అన్నమాచార్య సంగీత పీఠం 7077265383, 99088 68874 హెచ్డిపిపి కార్యాలయం ఎంవీపీ కాలనీ 8500641729 లను సంప్రదించాలని ప్రోగ్రామ్ అసిస్టెంట్ సత్యనారాయణ కోరారు.

# ఇర్రిపాకలో రైతన్న మీకోసం కార్యక్రమం ప్రారంభించిన ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ








**వ్యవసాయాన్ని లాభసాటిగా చేసేందుకే రైతులకు ఈ కార్యక్రమం ఎమ్మెల్యే నెహ్రూ**

**కాకినాడ జిల్లా జగ్గంపేట నవంబర్ 24 (అఖండ భూమి న్యూస్):** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం వ్యవసాయ రంగాన్ని బలోపేతం చేసి, సాగును లాభసాటిగా మార్చడమే ఏకైక లక్ష్యంగా 'రైతన్నా మీకోసం' అనే వినూత్న కార్యక్రమానికి శ్రీకారం చుట్టిందని ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ అన్నారు. జగ్గంపేట మండలం ఇర్రిపాక గ్రామంలో సోమవారం రైతన్న మీకోసం కార్యక్రమాన్ని ప్రారంభించి వ్యవసాయ శాఖ అధికారులు, ప్రజా ప్రతినిధులతో కలిసి ర్యాలీగా అన్నదాతల ఇళ్లకు వెళ్లి రైతుల సమస్యలు తెలుసుకుని లాభసాటి వ్యవసాయానికి పలు సూచనలు అందించారు. జగ్గంపేట వ్యవసాయ శాఖ సహాయ సంచాలకులు గరిమెళ్ళ శ్రీనివాస్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం ముఖ్యమంత్రి చంద్రబాబు ఆదేశాలతో ఈ నెల 24వ తేదీ నుండి 29 వరకు వారం రోజుల పాటు రాష్ట్రవ్యాప్తంగా అన్ని గ్రామాలలో ఈ కార్యక్రమం నిర్వహిస్తున్నామని, ఈ ప్రత్యేక కార్యక్రమంలో ప్రభుత్వ అధికారులు, ప్రజాప్రతినిధులు నేరుగా అన్నదాతల ఇళ్లకు వెళ్లివారితోమమేకమవుతామ వ్యవసాయంలో రైతులకు ఎదురవుతున్న సమస్యలను, ముఖ్యంగా అధిక పెట్టుబడి, సరైన మార్కెటింగ్ లేమి వంటి సవాళ్లను అర్థం చేసుకోవడం, ప్రకృతి వ్యవసాయం ప్రోత్సహించడం, పామాయిలు తోటలో అంతర పంటలు సిపార్స్ మరియు తగిన పరిష్కారాలను సూచించడం ఈ కార్యక్రమం యొక్క ప్రధాన ఉద్దేశం అని ఎమ్మెల్యే నెహ్రూ అన్నారు. రైతుల వద్దకే వెళ్లి వారికి అవగాహన కల్పించడం ద్వారా, ప్రభుత్వ పథకాలు, ఆధునిక సాగు పద్ధతులు మరింత సమర్థవంతంగా క్షేత్ర స్థాయిలో అమలు అయ్యేలా చూడాలని ప్రభుత్వం భావిస్తోంది అని దీనిద్వారా వ్యవసాయాన్ని లాభసాటిగా చేయటమే ప్రభుత్వ ముఖ్య ఉద్దేశమని ఎమ్మెల్యే నెహ్రూ అన్నారు. ఈ కార్యక్రమంలోజగ్గంపేట వ్యవసాయ అధికారి నరసింహం.. ఉద్యాన శాఖ అధికారిణి శ్రీవల్లి,వ్యవసాయ సహాయకులు శ్యామ్ , సందీప్ వ్యవసాయ ఉద్యాన శాఖల మండల అధికారులు, ప్రజా ప్రతినిధులు, కుటమి నాయకులు పాల్గొన్నారు.

అఖండ భూమి

మంగళవారం 25 - 11 - 2025

# డీ పట్టా భూమి ఆక్రమణకు యత్నాలు!?

35 ఏళ్లుగా సాగులో నా భూమి ఆక్రమణకు ప్రయత్నాలు!?

న్యాయం కోసం ఒంటరి మహిళ సీతా రామనేశ్వరి పోరాటం!?

స్పందించని అధికార యంత్రాంగం!??

కనిపించిన వారి కల్లా చేతులెత్తి మొక్కుతున్న బాధితురాలు!??

**బుచ్చయ్యపేట, నవంబర్ 24 (అఖండ భూమి న్యూస్):** సాగుకు ఉపయోగపడకుండా ఉన్న భూమిని సాగులోకి తీసుకొచ్చి 35 ఏళ్లుగా సాగు చేస్తూ డి-పట్టా పొందిన భూమిని కొంతమంది అక్రమార్కులు ఆక్రమించేందుకు చూస్తుండడంతో బాధితురాలు కనిపించిన వారి కల్లా చేతులెత్తి మొక్కుతూ కాళ్లు అరిగేలా కార్యాలయాల చుట్టూ తిరుగుతున్న సంఘటన అనకాపల్లి జిల్లా, బుచ్చయ్యపేట మండలంలో చోటుచేసుకుంది. సంఘటనకు సంబంధించి బాధితురాలు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. అనకాపల్లి జిల్లా బుచ్చయ్యపేట మండలం తైపురం గ్రామానికి చెందిన సీతా రామనేశ్వరి మన కుటుంబంతో సుమారు 35 సంవత్సరాలుగా తైపురం గ్రామంలో నివసిస్తున్నామనీ, భూమి లేని నిరుపేద కుటుంబం కావడంతో, తమ భర్త సీతా రాముతో కలిసి కొండ ప్రాంతంలోని భూమిని శ్రమతో శుభ్రం చేసి, తుప్ప డొంకలు తొలగించి, సాగుకు అనువుగా మార్చుకున్నామని తెలిపారు. ప్రభుత్వ విధానాల ప్రకారం ఆ భూమికి అప్పటి ప్రభుత్వం డీ-ఫారం పట్టా ఆమె భర్త సీతా రాము పేరుతో మంజూరు చేసింది. సర్వే నెంబర్ 285 /2.పట్టా పొందిన తర్వాత దంపతులు ఆ భూమిలో జీడిమామిడి తోట ఏర్పాటు చేసి,అప్పటి నుంచి ఇప్పటివరకు

**ఆతోటను చూసుకుంటూ వారి జీవనం సాగింది.**

ప్రతి సీజన్‌లో పండిన దిగుబడిపై ఆధారపడుతూ, కెనరా బ్యాంక్ నుండి క్రాప్ లోన్ తీసుకుని సాగుకు పెట్టుబడి పెట్టి,పంట చేతికొచ్చిన వెంటనే ఆ రుణం తీర్చేసే జీవన విధానం కొనసాగించేవారు. ఇదిలా ఉండగా,ఆమె భర్త సీతా రాము 2020లో అనారోగ్యంతో మరణించడంతో,ఆయన పేరుతో జమయ్యే రైతు



భరోసా,పీఎం కిసాన్ యోజన వంటి ప్రభుత్వ పథకాలు ఆగిపోయాయి. తదనంతరం, భూమి వారసత్వ ప్రక్రియలో భాగంగా,అప్పటి మండల రెవెన్యూ అధికారులు ఆ భూమిని సీతా రామనేశ్వరి పేరుకు మార్చి, ప్రస్తుతం ఆమె పేరుతోనే అన్నదాత సుఖీభవ, పీఎం కిసాన్ వంటి పథకాల లబ్ది పొందెల సాయం చేశారన్నారు, అయితే, భూముల రేట్లు పెరగడంతో, ఆమె ఒంటరి మహిళ అనే అంశాన్ని దుర్వినియోగం చేస్తూ,తన భర్తకు తమ్ముళ్లైన సీత రమేశ్వరరావు, సీత ఎర్రి నాయుడు, సీత అర్జున్ రావు అనే ముగ్గురు వ్యక్తులు భూమిని ఆక్రమించేందుకు ప్రయత్నిస్తున్నారని ఆమె ఆరోపించారు.గతంలో వీరు తనపై దాడి చేయడంతో, ఆమె




స్థానిక బుచ్చయ్యపేట పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేయగా, పోలీసులు వీరిపై ఎఫ్.ఐ.ఆర్ నమోదు చేసినట్లు తెలిపారు.తదుపరి విచారణలో "ఈ భూమిలో మీకు సంబంధం ఏమిటి?" అనే అనుమానాలతో, అప్పటి ఎస్సై, ఎమ్మార్వో ఇద్దరూ ఈ ముగ్గురు వ్యక్తులపై బైండోవర్ చేసి నీ భూమికి ఎటువంటి భయం లేదు, అని అప్పటి మండల రెవెన్యూ అధికారి హామీ ఇచ్చారన్నారు తన భూమి రోడ్డు పక్కన ఉండడంతో, ప్రజలు చెత్త వేయడం, పంటను నాశనం చేయడం, భూమిలోకి వచ్చి పంటకు నష్టం చేయడం వంటి సమస్యలు తరచూ ఎదురయ్యాయి.తమ శ్రమతో సాగుచేసుకునే భూమి నష్టపోతున్నామనే ఆందోళనతో, తన సరిహద్దులు ప్రకారం భూమి చుట్టూ ఫెన్సింగ్ లైన్ వేసుకొని, అక్కడే భద్రత కోసం ఒక చిన్న రేకుల షెడ్డు నిర్మించి నివాసం ఉంటున్నామని ఆమె తెలిపారు. ఇంత జరిగినప్పటికీ, ఇటీవల మళ్లీ ఆమెను బెదిరిస్తూ, స్థానిక రాజకీయ నాయకుల అండతో భూమి వాటా ఇవ్వకపోతే తిరిగి దాడులు చేస్తామని బెదిరింపులు వచ్చాయని సీతా రామనేశ్వరి ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. "నేను ఒంటరిగా జీవిస్తున్నాను. మా భర్తతో కలిసి శ్రమించి సాగు చేసుకుంటున్న ఈ భూమినే మా జీవనాధారం. భయం, బెదిరింపులు, ఆక్రమణ యత్నాల మధ్య జీవితం వేధిస్తోంది.నాకు న్యాయం చేయాలి" అంటూ ఆమె మండల రెవెన్యూ అధికారులు, పోలీసులు, ప్రజా ప్రతినిధులను కోరారు.

# రైతన్న మీకోసం వారోత్సవాలు ప్రారంభం.



మండల అధ్యక్షుడు చిట్యాల. వెంగళ్ రెడ్డి

మండల వ్యవసాయ అధికారి కే నీరజ

**యర్రగొండపాలెం నవంబర్ 24 (అఖండ భూమి న్యూస్):** ఎర్రగొండపాలెం మండలంలో అన్ని రైతు సేవ కేంద్రాల పరిధిలో రైతన్న మీకోసం వారోత్సవాలు ప్రారంభం అయ్యాయి. ఈనెల 24 నుండి 29 వరకు జరుగుతుంది. డిసెంబర్ మూడో తేదీన గ్రామస్థాయిలో వర్క్ షాప్ నిర్వహించి రబీ 2025- 26, ఖరీఫ్ రబీ 2026-27 యాక్షన్ ప్లాన్ ప్రతి రైతుకు తయారు చేయడం జరుగుతుంది. ఈ వారం పాటు జరిగే వారోత్సవాలలో గ్రామస్థాయి సిబ్బంది అయినటువంటి రైతు సేవ కేంద్ర సిబ్బంది, గ్రామ రెవెన్యూ అధికారి, గ్రామ ఇంజనీరింగ్ అసిస్టెంట్, గ్రామ ఎనర్జీ అసిస్టెంట్, అభ్యుదయ రైతు, ప్రకృతి వ్యవసాయం సిబ్బంది కలిసి ఒక బృందం గా ఏర్పడి గ్రామ స్థాయిలో ప్రతి రైతు కుటుంబం వద్దకు వెళ్లి ప్రభుత్వం రైతుల కోసం అమలు చేస్తున్న పథకాలు వివరించడం, రసాయనిక ఎరువులు వాడకం తగ్గించి ప్రకృతి వ్యవసాయం వలన కలిగే ప్రయోజనాలు వివరిస్తూ, ప్రకృతి వ్యవసాయం వైపు రైతులు ముగ్గు చూపే విధంగా చేయడం, రైతుల వద్ద ఏంత్ర పరికరాలు వాడుకలో ఉన్నాయి వారికి అవసరమైన యంత్ర పరికరాలు గురించి తెలుసుకొని ప్రభుత్వానికి తెలియజేయడం రైతుల వద్ద నుండి సలహాలు సూచనలు తీసుకుని ప్రభుత్వానికి తెలియజేయడం జరుగుతుంది. కే నీరజ ఎర్రగొండపాలెం మండల తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షులు చిట్యాల వెంగల్ రెడ్డి కలిసి ఆమని గుడిపాడు గ్రామంలో ఇంటింటికి తిరిగి రైతన్న మీకోసం వారోత్సవాలు ప్రారంభించడం జరిగింది. ఈ కార్యక్రమంలో వెంగల్ రెడ్డి మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం రానున్న ఐదు సంవత్సరాలలో రైతును రాజును చేసేందుకు ఐదు విధానాలతో కార్యాచరణ అమలు చేస్తున్నారు. అవి నీటి భద్రత, డిమాండ్ ఆధారిత పంటలు, అగ్రిటెక్స్, ఫుడ్ ప్రాసెసింగ్, ప్రభుత్వం నుంచి మద్దతు. ఈ ఐదు విధానాలతో రైతులను సంక్షోభం నుంచి సంక్షేమం దిశగా అడుగు వేసేలా ప్రభుత్వం చర్యలు తీసుకుంటుంది. రైతులకు పెట్టుబడి సాయం గా అన్నదాత సుఖీభవ పీఎం కిసాన్ పథకం కింద రెండు విడుతలల్లో 14 వేల రూపాయలు ఇవ్వడం జరిగింది. అదేవిధంగా సూక్ష్మ బిందు సేద్యం ద్వారా రైతులకు 90 శాతం రాయితీపైన డ్రిప్పులు స్ప్రింక్లర్లు ఇవ్వడం జరిగింది. ముందు కూడా రైతులకు ఎంతో తోడ్పాటును అందిస్తామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సచివాలయ సిబ్బంది రైతులు పాల్గొన్నారు.

# జాతీయ రహదారుల ప్రాజెక్టు పనులకు భూ సేకరణ వేగవంతం చేయాలి

జిల్లా కలెక్టర్ డాక్టర్ వి వినోద్ కుమార్

**బాపట్ల జిల్లా క్రైమ్ బ్యూరో ఐదుగు కృష్ణ నవంబర్ 24 (అఖండ భూమి న్యూస్):** జాతీయ రహదారుల పనుల పురోగతిపై జిల్లా కలెక్టర్ డాక్టర్ వి వినోద్ కుమార్ స్థానిక కలెక్టరేట్ లోని వీక్షణ సమావేశ మందిరంలో సంబంధిత అధికారులతో సమావేశం నిర్వహించారుఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బాపట్ల జిల్లా లో వెళ్లే జాతీయ రహదారులు 544జి,167ఎ,16,544డి ప్రాజెక్టు పనులను పూర్తి చేయుటకు కావలసిన భూసేకరణలో ఉండే కోర్ట్ సమస్యలను త్వరితగతిన పరిష్కరించి జాతీయ రహదారుల పురోగతిని మెరుగుపరిచే విధంగా అధికారులు పనిచేయాలని ఆయన అన్నారు బాపట్లలో రైల్వే ట్రాక్ ఎలక్ట్రికల్ సబ్ స్టేషన్ ఏర్పాటుకు కావలసిన భూసేకరణ విషయమై జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్ అధికారులను ఆరా తీశారు. భూ సేకరణకు సంబంధించి రెవిన్యూ అధికారులు, రైల్వే అధికారులు సంయుక్తంగా స్థల పరిశీలన చేసి నివేదిక అందజేయాలని ఆయన అధికారులకు సూచించారు. ఎలక్ట్రికల్ సబ్ స్టేషన్ ఏర్పాటుకు అదనంగా 2.53 ఎకరాల భూమి కొరకు ప్రతిపాదన పంపాలని జిల్లా కలెక్టర్ రైల్వే అధికారులకు




సూచించారు. చుండూరు మండలం మోదుకూరు, చుండూరు వద్ద లెవెల్ క్రాసింగ్ పనులను వేగవన్నం చేయాలని ఆయన అన్నారు.బాపట్లలో రైల్వే స్టేషన్ పరిసరాల అభివృద్ధికి సంబంధించి స్థల సేకరణ విషయంలో పూర్తిగా సహాయ సహకారాలు అందిస్తామని జిల్లా అభివృద్ధికి కృషి చేయాలని ఆయన రైల్వే అధికారులకు తెలిపారు బాపట్ల జిల్లాలో ప్రవహించే ఈస్ట్ తుంగభద్ర డ్రైన్ రొంపెరు రైట్ అర్మ్, సాఖీ డ్రైన్ గుంటూరు ఛానల్ గణపవరం స్వామి డ్రైన్, నల్లమడ డ్రైన్ ఆధునీకరణ పనులలో సమస్యలను అధిగమించి పనులు వేగవంతం చేయాలని, జిల్లా కలెక్టర్ డాక్టర్ వి వినోద్ కుమార్ డ్రైనేజీ శాఖాధికారులకు పలు సూచనలు చేశారు బాపట్ల జిల్లాలో దారిద్య రేఖకు దిగువన ఉన్నటువంటి లబ్ధిదారులకు ఇళ్ల స్థలాలను కేటాయింపుకు స్థల సేకరణలో తగు చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ వి వినోద్ కుమార్ జిల్లా కలెక్టర్ కార్యాలయ ల్యాండ్ సెక్షన్ సూపర్డెంట్ కు తగు సూచనలు చేశారు జిల్లాలోని బాపట్ల చీరాల అద్దంకి రేపల్లె మండలాల్లో సేవేజ్ వాటర్ ట్రీట్మెంట్ ప్లాంట్ ఏర్పాటుకు స్థల సేకరణకు చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ ఆర్డీవోలకు సూచించారు జిల్లాలో సోలార్ ప్రాజెక్ట్ ఏర్పాటుకు పలు మండలాల్లో అభివృద్ధి పనులకు సంబంధించి స్థల ఏర్పాటుకు వచ్చిన దరఖాస్తులపై తగు చర్యలు తీసుకోవాలని ఆయన అధికారులకు పలు సూచన చేశారు ఈ కార్యక్రమంలో జిల్లా రెవెన్యూ అధికారి గంగాధర్ గౌడ్ ల్యాండ్ ఎక్విజిషన్ సెక్షన్ సూపర్డెంట్ శ్రీలక్ష్మి వీక్షణ సమావేశం ద్వారా బాపట్ల చీరాల రెవెన్యూ డివిజన్ అధికారులు గ్లోరియా చంద్రశేఖర్ అద్దంకి, జే పంగులూరు, చీరాల పర్చూరు కారంచేడు తాహాసిల్దార్లు జాతీయ రహదారులు మరియు రైల్వే అధికారులు తదితరులు పాల్గొన్నారు

# రైతన్న మీకోసం వారోత్సవాలు ప్రారంభం




**యర్రగొండపాలెం నవంబర్ 24 (అఖండ భూమి న్యూస్):** యర్రగొండపాలెం నియోజకవర్గ పరిధిలోని అన్ని రైతు సేవ కేంద్రాల పరిధిలో రైతన్న మీకోసం వారోత్సవాలు ప్రారంభం అయ్యాయి. ఈ కార్యక్రమం ఈనెల 24 నుండి 29 వరకు జరుగుతుంది. డిసెంబర్ మూడో తేదీన గ్రామస్థాయిలో వర్క్ షాప్ నిర్వహించి రబీ 2025- 26, ఖరీఫ్ మరియు రబీ 2026-27 యాక్షన్ ప్లాన్ ప్రతి రైతుకు తయారు చేయడం జరుగుతుంది. ఈ వారం పాటు జరిగే వారోత్సవాలలో గ్రామస్థాయి సిబ్బంది అయినటువంటి రైతు సేవ కేంద్ర సిబ్బంది, గ్రామ రెవెన్యూ అధికారి, గ్రామ ఇంజనీరింగ్ అసిస్టెంట్, గ్రామ ఎనర్జీ అసిస్టెంట్, అభ్యుదయ రైతు, ప్రకృతి వ్యవసాయం సిబ్బంది కలిసి ఒక బృందం గా ఏర్పడి గ్రామ స్థాయిలో ప్రతి రైతు కుటుంబం వద్దకు వెళ్లి ప్రభుత్వం రైతుల కోసం అమలు చేస్తున్న పథకాలు వివరించడం, రసాయనిక ఎరువులు వాడకం తగ్గించి ప్రకృతి వ్యవసాయం వలన కలిగే ప్రయోజనాలు వివరిస్తూ, ప్రకృతి వ్యవసాయం వైపు రైతులు ముగ్గు చూపే విధంగా చేయడం, రైతుల వద్ద ఏంత్ర పరికరాలు వాడుకలో ఉన్నాయి వారికి అవసరమైన యంత్ర పరికరాలు గురించి తెలుసుకొని ప్రభుత్వానికి తెలియజేయడం మరియు రైతుల వద్ద నుండి సలహాలు సూచనలు తీసుకుని ప్రభుత్వానికి తెలియజేయడం జరుగుతుంది. పి.ఆదిరెడ్డి పుల్లలచెరువు మండలం నరజాములతాండ మండలం వీరభద్రాపురం, గంజివారిపల్లి లో జరుగుతున్న రైతన్న మీకోసం వారోత్సవాలు ప్రారంభించి అన్ని గ్రామాల్లో ఈ కార్యక్రమం జరిగే విధంగా పర్యవేక్షిస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో పి.ఆదిరెడ్డి మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం రానున్న ఐదు సంవత్సరాలలో రైతును రాజును చేసేందుకు ఐదు విధానాలతో కార్యాచరణ అమలు చేస్తున్నారు. అవి నీటి భద్రత, డిమాండ్ ఆధారిత పంటలు, అగ్రిటెక్స్, ఫుడ్ ప్రాసెసింగ్ ప్రభుత్వం నుంచి మద్దతు. ఈ ఐదు విధానాలతో రైతులను సంక్షోభం నుంచి సంక్షేమం దిశగా అడుగు వేసేలా ప్రభుత్వం చర్యలు తీసుకుంటుంది. రైతులకు పెట్టుబడి సాయం గా అన్నదాత సుఖీభవ పీఎం కిసాన్ పథకం కింద రెండు విడుతలల్లో 14 వేల రూపాయలు ఇవ్వడం జరిగింది. అదేవిధంగా సూక్ష్మ బిందు సేద్యం ద్వారా రైతులకు 90 శాతం రాయితీపైన డ్రిప్పులు స్ప్రింక్లర్లు ఇవ్వడం జరిగింది. ఇక ముందు కూడా రైతులకు ఎంతో తోడ్పాటును అందిస్తామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సచివాలయ సిబ్బంది మరియు రైతులు పాల్గొన్నారు.



# ప్రజా ఆరోగ్య సేవల మెరుగుదలకు నర్సాపురం ప్రభుత్వ ఆసుపత్రికి జాతీయ నాణ్యత హామీ బృందం పరిశీలన

**రంపచోడవరం, నవంబర్ 24 (అఖండ భూమి న్యూస్):** అల్లూరి సీతారామరాజు జిల్లా రంపచోడవరం మండలం ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలనే లక్ష్యంతో జాతీయ నాణ్యత హామీ ప్రమాణాల పరిశీలనా బృందం నేడు నర్సాపురం ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని సందర్శించింది. ఆసుపత్రిలోని పరిసరాలు, పరిశుభ్రత, వైద్య సేవలు, రోగులకు అందించే సౌకర్యాలు, ఔషధ లభ్యత, ప్రసూతి సేవలు, అత్యవసర చికిత్స విభాగాన్ని బృందం పూర్తిగా పరిశీలించింది. ఈ సందర్భంగా బృంద సభ్యులు ఆసుపత్రి కార్యకలాపాలను సమీక్షించి, సేవలను మరింత మెరుగుపరిచే దిశగా కొన్ని సూచనలు అందజేశారు. ప్రజల ఆరోగ్యం పట్ల మరింత శ్రద్ధ చూపాలని, ముఖ్యంగా సిబ్బంది సమయపాలన, రోగుల పట్ల వ్యవహారం, రికార్డు నిర్వహణ, పరిశుభ్రతపై ప్రత్యేక దృష్టి పెట్టాలని సూచించారు. పరిశీలన కార్యక్రమంలో జాతీయ నాణ్యత హామీ బృందానికి చెందిన వైద్య నిపుణులు డాక్టర్ అరుముగం, డాక్టర్ సబీర్ పటేల్ పాల్గొన్నారు. వారితో కలిసి నర్సాపురం ప్రాథమిక ఆరోగ్య కేంద్ర వైద్యాధికారి డాక్టర్ బి. సుజిత, డాక్టర్ పి. కృష్ణ పవన్,




డాక్టర్ డేవిడ్, డాక్టర్ కెవిన్ అలాగే ఆసుపత్రి వైద్య సిబ్బంది పాల్గొన్నారు. పరిశీలన అనంతరం వైద్య సిబ్బంది సూచనలను పాటిస్తూ ప్రజలకు ఇంకాస్త నాణ్యమైన, బాధ్యతాయుతమైన సేవలను అందించడానికి కట్టుబడి ఉన్నామని తెలియజేశారు. ప్రజా ఆరోగ్య రక్షణ %-% ప్రభుత్వ బాధ్యత, వైద్యుల సేవలకు ప్రజల అభినందన నర్సాపురం ప్రభుత్వ ఆసుపత్రిని సందర్శించిన జాతీయ నాణ్యత హామీ ప్రమాణాల బృందం ఈ తనిఖీ ద్వారా వైద్య సేవల ప్రమాణాల పెంపుకు మార్గం సుగమం చేసింది. గ్రామీణ ప్రాంత ప్రజల ఆరోగ్యానికి పెద్దపీట ప్రజలకు సమయానుకూలమైన, నాణ్యమైన వైద్య సేవలందించడమే లక్ష్యం.

# ప్రాంతీయ సంయుక్త సంచాలకులను కలిసిన సాహితీవేత్త గొట్టిముక్కుల నాసరయ్య



**త్రిపురాంతకం నవంబర్ 24 (అఖండ భూమి న్యూస్):** త్రిపురాంతకం మండలానికి చెందిన స్థానిక ప్రముఖ రచయిత, అధ్యాపకులు, శ్రీశ్రీ కళావేదిక ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర కార్యదర్శి గొట్టిముక్కుల నాసరయ్య సోమవారం ఒంగోలులోని ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ సమాచార పౌరసంబంధాల శాఖ ప్రాంతీయ సంయుక్త సంచాలకులు శ్రీమతి కస్తూరిబాయి తెల్లని ఆమె కార్యాలయంలో మర్యాద పూర్వకంగా కలిసి తాను రాసిన నడిచే నీడలు పుస్తకాన్ని అందజేశారు, ఈ సందర్భంగా ఆమె రచయిత జి. నాసరయ్యను అభినందించారు.

# బాలికలను రక్షించడం అందరి బాధ్యత.



**జి.మాడుగుల, నవంబర్ 24 (అఖండ భూమి న్యూస్):** బాలికలను చదివించడం, రక్షించడం అందరి బాధ్యత అని జి.మాడుగుల సిడిపిఒ బాలచంద్ర మణి దేవి అన్నారు. సోమవారం స్థానిక ఎంపిడిఓ కార్యాలయం సమావేశ మందిరంలో భేటీ బచావో భేటీ పడవో కార్యక్రమం నిర్వహించారు. పిల్లలు బాల్య వివాహాలు నిరోధించాలని చిన్న తనం లోనే గర్భిణీ అయితే బాలికకు ఆరోగ్య సమస్యలు వస్తుంటాయని ఆమె తెలిపారు.మాదక ద్రవ్యాలు, ఇతర వ్యసనాల నుండి పిల్లలను దూరంగా ఉంచేలా తల్లిదండ్రులకు అవగాహన కల్పించాలని ఏ టి డబ్ల్యు ఓ నాగ శిరీష అన్నారు.బాలికలు చేసుకొని ప్రోత్సాహం కల్పించడానికి ప్రభుత్వం మిషన్ వాత్సల్య, తో పాటు వివిధ స్కీమ్ లు ఉన్నాయని తహశీల్దార్ తెలిపారు.పిల్లలు చెడు వైపు వెళ్లకూడదని అన్నారు. పిల్లల పరి రక్షణ కమిటీలు, వన్ స్టాప్ సెంటర్, బలసదనం వంటి వాటిపై వివరించారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్ రాజ్ కుమార్ గిడ్డి, ఏ టి డబ్ల్యు ఓ నాగ శిరీష, వైద్యాధికారి ఇందిరా, సిడిపిఒ బాలచంద్ర మణి దేవి తదితరులు పాల్గొన్నారు.

# ఉచిత అన్నా క్యాంటీన్ లో పేదలకు అన్నదానం

ఈవారం దాత గోకవరం గ్రామదేవత గుబ్బలమ్మ అమ్మవారి దేవస్థానం వైస్ చైర్మన్ గండ్రెడ్డి సన్యాసిరావు లక్ష్మీ దంపతుల కుమార్తె వసంత పుట్టినరోజు సందర్భంగా అన్నా క్యాంటీన్ నిర్వహించారు.





**కాకినాడ జిల్లా జగ్గంపేట నవంబర్ 24 (అఖండ భూమి న్యూస్):** జగ్గంపేట శాసనసభ్యులు జ్యోతుల నెహ్రూ, జ్యోతుల నవీన్ ఆశీస్సులతో దాతల సహకారంతో ప్రతి సోమవారం ఎన్టీఆర్ విగ్రహం వద్ద నిర్వహిస్తున్న ఉచిత అన్నా క్యాంటీన్ కు ఈసోమవారం ఆర్థిక సహాయం అందించిన దాతగోకవరం గ్రామదేవత గుబ్బలమ్మ అమ్మవారి దేవస్థానం వైస్ చైర్మన్ గండ్రెడ్డి సన్యాసిరావు లక్ష్మీ దంపతుల కుమార్తె వసంత పుట్టినరోజు సందర్భంగా అన్నా క్యాంటీన్ నిర్వహించారు.సన్యాసిరావుకుమారులుగండ్రెడ్డిసాయిరాం,గండ్రెడ్డివీర మణికంఠ ఆర్థిక సహాయంతో నిర్వహించిన ఉచిత అన్నా క్యాంటీన్ కు ముఖ్యఅతిథిగాజగ్గంపేట శాసనసభ్యులు, టీటీడీ బోర్డు సభ్యులు జ్యోతుల నెహ్రూ హాజరై అన్న క్యాంటీన్ ప్రారంభించి పేదలకు అన్నం వడ్డించారు. అనంతరం దాత వసంత పుట్టినరోజు సందర్భంగా ఆమెకు ఆశీస్సులు అందించారు. ఈ సందర్భంగా జ్యోతుల నెహ్రూ మాట్లాడుతూ పేదల ఆకలి తీర్చేందుకే టిడిపి ఆవిర్భవించిందని 44 సంవత్సరాలుగా ప్రజలకు అన్ని విధాల అండగా ఉందని జగ్గంపేటలో దాతల సహకారంతో నాలుగున్నర సంవత్సరాలుగా ఉచిత అన్న క్యాంటీన్ నిర్వహిస్తున్నామని జగ్గంపేటలో ప్రభుత్వ అన్న క్యాంటీన్ భవనం పూర్తయిందని తొందరలోనే అన్నా క్యాంటీన్ ప్రారంభిస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలోగండ్రెడ్డిసాయిరాం,గండ్రెడ్డి వీర మణికంఠ,ఎస్వీఎస్ అప్పలరాజు, జీను మణిబాబు, పోతుల మోహనరావు, దేవరపల్లి మూర్తి, జీను పెద్ద రాంబాబు, మండపాక అప్పన్న దొర, మారిశెట్టి రాధా, దేగల సత్తిబాబు, బద్ది సురేష్, సాంబత్తుల చంద్రశేఖర్, మారిశెట్టి గంగ, ఎండి కాజా, దుర్గపు ప్రకాష్, వాకా రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# నర్సీపట్నం మార్కెట్ యార్డులో సొంత నిధులతో ఆర్వోప్లాంట్ ఏర్పాటు చేసిన డైరెక్టర్ వెలగా వెంకటకృష్ణారావు

చింతకాయల విజయ్ జన్మదిన సందర్భంగా ప్రారంభం

**నర్సీపట్నం నవంబర్ 24 (అఖండ భూమి న్యూస్):** నర్సీపట్నం మున్సిపాలిటీ పెదబొడ్డేపల్లి వ్యవసాయ మార్కెట్ యార్డులో మార్కెట్ కమిటీ డైరెక్టర్ వెలగా వెంకటకృష్ణారావు రూ.30వేల సొంత నిధులతో ఆర్వో ప్లాంట్ ను ఏర్పాటు చేశారు. ఈ మేరకు సోమవారం తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చింతకాయల విజయ్



జన్మదినాన్ని పురస్కరించుకొని ప్రారంభించారు. ఈ సందర్భంగా మార్కెట్ కమిటీ ఛైర్మన్ గవిరెడ్డి వెంకటరమణ మాట్లాడుతూ డైరెక్టర్ కృష్ణారావు తన సొంత నిధులతో ఇక్కడ ఆర్వో ప్లాంట్ ఏర్పాటు చేసి స్వచ్ఛమైన తాగునీటిని అందించే ఏర్పాటు చేయడం హర్షణీయమని కొనియాడారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ వైస్ ఛైర్మన్ చిటికెల కన్నయ్యనాయుడు, ఇతర డైరెక్టర్లు పాల్గొన్నారు.

# తామరపల్లి గ్రామంలో "రైతన్నా మీ కోసం" కార్యక్రమానికి మంచి స్పందన ౦ పంటలు, పాడి రంగం, ఆర్థిక సహాయాలపై రైతులకు అవగాహన

డిమాండ్ ఆధారిత పంటలు వేసుకుంటే మంచి ఆదాయం ౦ రైతుల సమస్యలు ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్తామని ఎమ్మెల్సీ సభ్యుల హామీ

**రంపచోడవరం, నవంబర్ 24 (అఖండ భూమి న్యూస్):** అల్లూరి సీతారామరాజు జిల్లా రంపచోడవరం మండలం తామరపల్లి పంచాయతీ పరిధిలోని తామరపల్లి గ్రామంలో "రైతన్నా మీ కోసం" కార్యక్రమం సంకల్పంతో సాగింది. రైతులు పెద్ద సంఖ్యలో పాల్గొని తమ సమస్యలు, అభిప్రాయాలు తెలిపారు. కార్యక్రమంలో వీఆర్వో





సత్యనారాయణ మాట్లాడుతూ నీటి భద్రత డిమాండ్ ఆధారిత పంటల ప్రాధాన్యత వ్యవసాయ సాంకేతిక పరిజ్ఞాన ఆహార ప్రాసెసింగ్‌పాడి రైతులకు ప్రయోజనకరమైన పథకాలపై విస్తృతంగా రైతులకు అవగాహన కల్పించారు. తరువాత ముసురుమిల్లి ఎంపీటీసీ సభ్యులు వంశి కుంజం మాట్లాడుతూ ౦ "వ్యవసాయంలో డిమాండ్ ఉన్న పంటలు పెంచితే రైతులకు అధిక ఆదాయం వస్తుంది. ఈ విషయాన్ని ప్రతి రైతు ఆలోచనలో పెట్టుకోవాలి" అన్నారు. అలాగే రైతులకు అందించే అన్నదాత నిధి విషయంలో మాట్లాడుతూ ౦ "అన్నదాత డబ్బులు ఎవరికీ పడలేదన్న వివరాలను సచివాలయంలో జాబితా రూపంలో ఉంచాం. ప్రతి రైతు తన పేరు ఉందో లేదో పరిశీలించాలి. కౌలు రైతులకు అన్నదాత నిధి రాకపోవడం దృష్టిలో ఉంచుకొని ఉన్నతాధికారుల దృష్టికి విషయాన్ని తీసుకెళ్తాం" అన్నారు.

**పాడి రంగంలో ఉన్న రైతులకు సూచిస్తూ**

"పశువులకు సంబంధించిన సమస్యలపై ఏవైనా ఉంటే సంబంధిత పశువైద్య సహాయకులను వెంటనే సంప్రదించాలి. ప్రభుత్వం అందిస్తున్న సేవలను రైతులు పూర్తిగా ఉపయోగించుకోవాలి" అని కోరారు. కార్యక్రమంలో పాల్గొన్నావారు మాజీ రైతు భరోసా కేంద్ర చైర్మన్ అబ్బులు, వీఆర్వో సత్యనారాయణ, వ్యవసాయ సహాయకుడు జేమ్స్, ఇంజనీరింగ్ సహాయకుడు రామసీత, ఫీల్డ్ అసిస్టెంట్ శ్రీను తదితరులు.

అఖండ భూమి

మంగళవారం 25 - 11 - 2025

## అనంతగిరిలో ఆదివాసీ సత్య గ్రహ యాత్ర

నవంబర్26నుండి ప్రారంభం!

మూడు రోజులపాటు సాగనున్న యాత్ర!

ఈనెల తొమ్మిదిన చింతూరులో మొదలైన యాత్ర!



**అనంతగిరి, నవంబర్ 24 (అఖండ భూమి న్యూస్):** అనంతగిరి మండలంలో నవంబర్ 26 నుండి ఆదివాసి సత్యగ్రహ యాత్ర ప్రారంభం కానుందని ఆంధ్రప్రదేశ్ ఆదివాసి జెఏసి అనంతగిరి మండల కమిటీ సభ్యులు పేర్కొన్నారు. ఈ సందర్భంగా వారు సోమవారం ఒక ప్రకటన విడుదల చేసారు. రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు హామీ ప్రకారం షెడ్యూల్ ప్రాంత ఉద్యోగ నియామకాల చట్టం చేయాలని డిమాండ్ చేసారు,అలాగే రంప చోడవరం కేంద్రంగా మరో ఆదివాసి జిల్లా ఇవ్వాలని కోరారు,నవంబర్ 9న చింతూరులో మొదలైన ఆదివాసి సత్యగ్రహ యాత్ర నవంబర్ 26 నుండి అనంతగిరి మండలంలో మొదలవుతుందని ఆంధ్రప్రదేశ్ ఆదివాసి జెఏసి అనంతగిరి మండల కమిటీ తెలిపింది.ఈనెల 27న మండలంలో మొదలై అరకులోయ, డుంబ్రిగూడ మండలాలలో కొనసాగునని తెలిపారు.ఈ యాత్ర మండలంలో గల మారుమూల ప్రాంతాలలో కొనసాగునని అన్నారు, ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి అరుకు ఎన్నికల సభలో, పాడేరులో ప్రపంచ ఆదివాసి దినోత్సవహం సందర్భంగా జీవో నెంబర్ 3 కు ప్రత్యామ్నయం జీవో తీసుకొస్తానని మాట ఇచ్చారని గుర్తు చేసారు, షెడ్యూల్ ప్రాంతాల ఉద్యోగ నియామకల చట్టం చేసి తన హామీని నిలబెట్టుకోవాలని డిమాండ్ చేశారు . అలాగే హైడ్రో పవర్ ప్రాజెక్టులు ఇతర సమస్యలు తెలుసుకోవడానికి మూడు రోజులపాటు మండలంలో ఆదివాసి సత్యగ్రహ యాత్ర కొనసాకుతుందని తెలిపారు, ఆదివాసులంతా యాత్రలో స్వచ్ఛందంగా పాల్గొని తమ సమస్యలు విన్నవిస్తూ ఈ కార్యక్రమంలో భాగస్వామ్యం కావాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో అనంతగిరి మండల జేఏసి కన్వీనర్ పాంగి రవీంద్ర,కో కన్వీనర్ బి.చంటి బాబు,భారత్ ఆదివాసీ పార్టీ అరకు ఇంచార్జి,డా.రామకృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

## చెకుముకి టాలెంట్ టెస్టులో ప్రతిభ కనబరిచిన ధర్మవరం శ్రీ ప్రతిభ విద్యాలయ విద్యార్థులు





**ప్రత్తిపాడు,(అఖండభూమి న్యూస్ నవంబర్ 24):** కాకినాడ జిల్లా సామర్లకోట మండలం ఉండూరులో ప్రకాశరావు పేట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో నిర్వహించిన జన విజ్ఞాన వేదిక మండల ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ ఆధ్వర్యంలో చేపట్టిన చెకుముకి టాలెంట్ టెస్టులో ప్రత్తిపాడు మండలం ధర్మవరం శ్రీ ప్రతిభ విద్యాలయ విద్యార్థినీ విద్యార్థులు ఉత్తమ ప్రతిభ కనబరిచి జిల్లా స్థాయి పోటీల్లో కన్సోలేషన్ బహుమతి సీనియర్స్ విభాగంలో 8వ తరగతి చదువుచున్న ముద్దా సత్య,9వ తరగతి చదువుచున్న దేవరపు సుదర్శన్ కార్తీక్,10 వ తరగతి చదువుచున్న ముద్దా గోపాలకృష్ణ పొందినట్లు దాసం శేషారావు తెలియజేశారు.జిల్లాస్థాయిలో సీనియర్ విభాగంలో కన్సోలేషన్ బహుమతి పొందిన వారికి శ్రీ ప్రతిభ విద్యాలయ అధినేత దాసం శేషారావు,ఏవో నాగేశ్వరరావు, ప్రధానోపాధ్యాయులు సత్యనారాయణ,ఉపాధ్యాయినీ ఉపాధ్యాయులు,జువ్వల స్వామి తదితరులు అభినందించారు.

## విజయవాడ స్వరాజ్ మైదానంలో జరగనున్న ధర్నా కార్యక్రమంలో పిలుపు

జై భీమ్ రావ్ భారత్ ఇన్చార్జ్ దర్శి వెంకటేశ్వర్లు



**పుల్లల చెరువు నవంబర్ 24 (అఖండ భూమి న్యూస్):** ప్రపంచ మేధావి, భారత రాజ్యాంగ నిర్మాత, భారత ప్రజలకు ఆదర్శప్రాయుడు, భారతరత్న అయినటువంటి డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ 125 అడుగుల విగ్రహ ప్రాంగణము అయినటువంటి విజయవాడ స్వరాజ్ మైదానం ను ప్రస్తుత అధికార కూటమి ప్రభుత్వం నిర్లక్ష్యం చేసి, పారిశుద్ధ్య కార్మికులను తొలగించడం మూలాన బాబాసాహెబ్ అంబేద్కర్ విగ్రహ ప్రాంగణము శుభ్రత లోపించి, ఎంతో అశుభ్రంగా చెత్తా చెదారం దుమ్ము ధూళి మురికితో పేరుకుపోయి ఉన్నది, దీనికి కారణం ఈ కూటమి ప్రభుత్వం. ఈ విషయమై బుద్ధిష్ట్ సొసైటీ ఆఫ్ ఇండియా జాతీయ ప్రధాన కార్యదర్శి మరియు జై భీమ్రావు భారత్ పార్టీ అధికార ప్రతినిధి అయినటువంటి శ్రీ వై కొండలరావు హైకోర్టులో ఆశ్రయించారు ఈ కేసును జై భీమ్ రావు భారత్ పార్టీ వ్యవస్థాపక అధ్యక్షులు గౌరవనీయులు శ్రీ జడ శ్రావణ్ కుమార్ వాదనను వినిపించగా గౌరవ హైకోర్టు వారు కూటమి ప్రభుత్వానికి బాబాసాహెబ్ అంబేద్కర్ విగ్రహ ప్రాంగణము అయిన స్వరాజ్ మైదానమును శుభ్రపరిచి యధావిధిగా పారిశుద్ధ్య కార్మికులను నియమించాలని ఉత్తర్వులు జారీ చేసింది. అయినప్పటికీ భారత రాజ్యాంగ నిర్మాత, నవయుగ భారతావనికి దిక్సూచి, ప్రపంచ మేధావి, భారత యువతకు ఆదర్శప్రాయుడు, ఈ దేశంలో ఉన్న మహిళలకు, అట్టడుగు వర్గాల ప్రజలకు దైవ సమానులు అయిన డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ విగ్రహ ప్రాంగణమును ఈ కూటమి ప్రభుత్వం నిర్లక్ష్యం చేసింది కాబట్టి భారత రాజ్యాంగ ఆమోద దినోత్సవం అయినా ఈనెల 26 11 25వ తేదీన విజయవాడ స్వరాజ్ మైదానం నందు డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ విగ్రహ సాక్షిగా ధర్నా కార్యక్రమం జై భీమ్రా భారత్ పార్టీ చేపడుతుంది కాబట్టి ఈ రాష్ట్రంలో ఉన్నటువంటి డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ వారసులు జైభీమ్ రావ్ భారత్ పార్టీ నాయకులు కార్యకర్తలు, బహుజన మేధావులు అందరూ విద్యావంతులు, ఉద్యోగులు, విద్యార్థి సంఘాలు, మహిళలు విరివిగా పాల్గొని ఈ కార్యక్రమంను జయప్రదం చేయాలని కోరుకుంటూ అందరికీ జై భీమ్ జైభీమ్ రావ్ భారత్ పార్టీ దర్శి వెంకటేశ్వర్లు (%ణం=% ) యర్రగొండపాలెం నియోజకవర్గ ఇంచార్జ్ పిలుపునిచ్చారు.

## శ్రీశైల దేవస్థాన అన్న ప్రసాద వితరణకు భక్తుల విరాళం



**శ్రీశైలం నవంబర్ 24 (అఖండ భూమి న్యూస్):** శ్రీశైల దేవస్థానం అన్నప్రసాద వితరణకు టి. హేమాచలపతిరెడ్డి, చిత్తూరు వాస్తవ్యులు అన్నప్రసాద వితరణ పథకానికి విరాళం రూ. 1,00,116 /-లనుఅందజేశారు.ఈ మొత్తాన్ని పర్యవేక్షకులుకె.అయ్యన్నకుఅందజేయడం జరిగింది. దాతకుతగురశీదు, ప్రసాదాలు, శేషవస్త్రంఅందజేయబడ్డాయి.

## నవంబర్ 26 రాజ్యాంగ పరిరక్షణ పోరాటాన్ని జయప్రదం చేయండి

రాజమండ్రి లో ప్రదర్శనను జయప్రదం చేయండి

వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు తాటిపాక మధు పిలుపు



**రాజమహేంద్రవరం నవంబర్ 24 (అఖండ భూమి న్యూస్):** నవంబర్ 26వ తేదీన రాజ్యాంగాన్ని రక్షించుకుందాం, ప్రజాస్వామ్యాన్ని కాపాడుకుందామని రైతు , వ్యవసాయ సంఘాలు, కేంద్ర కార్మిక సంఘాలు ఉమ్మడిగా ఇచ్చిన పిలుపును రాజమండ్రి లో జయప్రదం చేయాలని ఆంధ్ర ప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు తాటిపాక మధు సమ రైతులకు, కార్మికులకు వ్యవసాయ కూలీలకు పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా ఆయన ఒక పత్రిక ప్రకటన విడుదల చేసారు ఆయన మాట్లాడుతూ 500 రైతు సంఘాలు 13 కేంద్ర కార్మిక సంఘాలు కలిసి నవంబర్ 26వ తేదీన అన్ని జిల్లా కేంద్రాలలో ఆందోళనలకు పిలుపునిచ్చిన సందర్భంగా కార్మికులు, రైతులు, పెద్ద సంఖ్యలో హాజరై రాజ్యాంగాన్ని, ప్రజాస్వామ్యాన్ని, కార్మిక హక్కులను కాపాడుకోవాలని పిలుపునిచ్చారు. మోడీ ప్రభుత్వం బీహార్ ఎన్నికల అనంతరం అమలులోకి తెచ్చిన నాలుగు లేబర్ కోడ్లు రాజ్యాంగ స్ఫూర్తికి విరుద్ధమైనవని తెలిపారు. ఢిల్లీ సరిహద్దుల్లో రైతాంగ పోరాటం ముగిసి ఐదేళ్లు కావస్తున్న సందర్భంగా మోడీ ప్రభుత్వం ఇచ్చిన హామీ పంటలకు గిట్టుబాటు ధర చట్టాన్ని నేటికీ తీసుకు రాలేదని విమర్శించారు. ప్రతి గంటకు 10 మంది రైతులు ఆర్థిక ఇబ్బందులతో ఆత్మహత్యలు చేసుకోవడానికి మోడీ ప్రభుత్వ కార్పొరేట్ అనుకూల విధానాలే కారణమని ఎద్దేవా చేశారు. కేవైసీ పేరుతో ఉపాధి హామీ కార్మికులను 23 లక్షల మందిని తొలగించారని, తక్షణం పంటలకు గిట్టుబాటు ధర చట్టాన్ని చేయాలని, కార్మిక వ్యతిరేక నాలుగు లేబర్ కోడ్లు అమలు నిలుపుదల చేయాలని, ఉపాధి హామీ పథకాన్ని 200 రోజులు పెంచి రోజుకు 600 వేతనం చెల్లించాలని డిమాండ్ చేశారు.

## నిరుపేదల నివాసాలను ఖాళీ చేయించవద్ద బాపట్ల సిఐటియు నాయకులు కె.శరత్

మత్స్యకార మహిళల నిరసన





**బాపట్ల జిల్లా క్రైమ్ బ్యూరో ఐదుగు కృష్ణ నవంబర్ 24 (అఖండ భూమి న్యూస్):** యేళ్ళ తరబడి శాశ్వత నివాసాలు ఏర్పరచుకుని చేపలు వేట చేసుకుంటూ మరి కొందరు సముద్ర తీరాన చిరు వ్యాపా జీవనాధారంగా జీవనం సాగిస్తున్న 35 కుటుంబాలను పర్యాటక రంగం అభివృద్ధి పేరుతో నివాసాలుఉంటున్న ఇళ్లను ఖాళీ చేయమని నోటీసులు ఇవ్వడం దుర్మార్గమని సిఐటియు నాయకులు కె.శరత్ అన్నారు సోమవారం ప్రజా సమస్యల పరిష్కార వేదికలో ఇళ్ళు ఖాళీ చేయొద్దంటూ జిల్లా కలెక్టర్ కు వినతి పత్రం అందజేసిన అనంతరం బాధిత మహిళలు కలెక్ట రేట్ వద్ద నిరసన వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా కలెక్టరేట్ వద్ద బాధిత మహిళలతో కలిసి శరత్ మాట్లాడుతూ బాపట్ల మండలం అడవి పంచాయితీ పరిధిలో సూర్యలంక లో ఏళ్ల తరబడి కడలిని నమ్ముకుని చేపల వేట చేసుకుంటూ చిరు వ్యాపారాలు చేసుకుంటూ జీవనం సాగిస్తున్న 35 కుటుంబాలు జీవిస్తున్నారు. పర్యాటకం పేరుతో పేదలు ఎవరు ఆ ప్రాంతంలో నివసించే అర్హత లేదంటూ ధనికులు, బడా వ్యాపారవేత్తలు విలాసవంతమైన జీవితం జీవించడానికి పేదలు అడ్డుగా ఉన్నారని ధనవంతులు ఉండే ప్రాంతాలలో నిరుపేదలు ఉండటానికి వీలు లేదంటూ తక్షణమే ఇళ్ళు ఖాళీ చేయాలనిరెవెన్యూ అధికారులు నివాసాలు అంటున్న వారి స్థలాలు ఖాళీ చేయాలని నోటీసులు ఇచ్చారు. అనేక పర్యాయాలు ఈ సమస్యపై మండల స్థాయి నుండి జిల్లా స్థాయి అధికారులకు, ప్రజా ప్రతినిధులకు అర్జీల ద్వారా విన్నవించుకున్నప్పటికి వీరి సమస్య సమస్య సమస్యగానే ఉందన్నారు. పర్యాటకం పేరుతో ఇప్పటికే ఉన్నచోట నుండి అధికారులు దౌర్జన్యంగా వెళ్లిపోమంటే మేము ఎక్కడికి వెళ్ళాలని జాలర్లు వాపోతున్నారు . ఇప్పుడు ఉంటున్న ప్రదేశాన్ని పర్యాటక అభివృద్ధికి 25 ఎకరాలు ఇచ్చామంటూ తక్షణమే ఖాళీ చేయాలంటూ ఒత్తిడి చేస్తున్నారన్నారు. వారు నివాసం ఉంటున్న ప్రాంతంలోనే జీవనోపాధి దృష్ట్యా ఉన్నచోటే పట్టాలు ఇవ్వాలని కోరూతూ ప్రజా సమస్యల పరిష్కార వేదికలు అందజేసిన వినతిపత్రంలో పేర్కొన్నట్లు శరత్ చెప్పారు కార్యక్రమంలో లక్ష్మి తిరుపతమ్మ స్వాములు మహిళలు పాల్గొన్నారు.

## కొత్తడా రైతు భరోసా కేంద్రంలో ధాన్యం కొనుగోలు ప్రారంభం ు రైతన్నా మీకోసం కార్యక్రమంతో మండలంలో కొత్త ఉత్సాహం








రైతు ఇంటింటికీ వెళ్లి సర్వే%ొ% పంటకు ప్రభుత్వం నిర్ణయించిన కనీస ధర హామీ

**రంపచోడవరంనియోజకవర్గం, నవంబర్ 24 (అఖండ భూమి న్యూస్):** అల్లూరి సీతారామరాజు జిల్లా గంగవరం మండలం కొత్తడా గ్రామంలోని రైతు భరోసా కేంద్రంలో ధాన్యం కొనుగోలు కార్యక్రమం ఘనంగా ప్రారంభమైంది. గ్రామ సర్పంచ్ సారపు కామరాజు అధ్యక్షతన నిర్వహించిన ఈ కార్యక్రమానికి మండలంలోని ప్రజా ప్రతినిధులు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు. "రైతన్నా మీ కోసం" కార్యక్రమం కార్యక్రమం సందర్భంగా అధికార ప్రతినిధులు మాట్లాడుతూ ప్రతి రైతు ఇంటింటికీ వెళ్లి, ఐదు కుటుంబాలను ఒక కూటమిగా తీసుకొని ఈ నెల 24 నుంచి 29 వరకు సర్వే నిర్వహించబడుతుంది. రైతులకు వ్యవసాయ అభివృద్ధికి సంబంధించిన ఐదు ముఖ్య సూత్రాలపై అవగాహన కల్పించనున్నామని తెలిపారు. వ్యవసాయ అధికారి కే. విశ్వనాథ్ మాట్లాడుతూ ధాన్యం కొనుగోలు ధరగా ప్రభుత్వం నిర్ణయించిన మేరకు మెరుగైన రకం క్వింటాలుకు ు ?2389 సాధారణ రకం క్వింటాలుకు ు ?2369 చెల్లించబడుతుందని స్పష్టం చేశారు. ప్రజా ప్రతినిధుల సూచనలు ఎంపీపీ కృష్ణారెడ్డి మాట్లాడుతూ "పంట నమోదు చేసుకున్న ప్రతి ఒక్క రైతు తప్పనిసరిగా రైతు సేవా కేంద్రం ద్వారానే అమ్ముకోవాలి. కేంద్రాల్లో పనిచేసే సిబ్బంది రైతులకు అందుబాటులో ఉండాలి. రైతన్నా మీకోసం కార్యక్రమంలో వ్యవసాయ అనుబంధ రంగాల సమస్యలు ఉంటే వాటిని అధికారులు పరిష్కరించేలా టీమ్ దృష్టికి తీసుకురావాలి" అన్నారు.

**జెడ్పీటీసీ బేబీ రత్నం మాట్లాడుతూ ు**

"ప్రతి రైతు తనకు కేటాయించిన మిల్లులోకే ధాన్యం పంపించాలి. ధాన్యంలో తేమ శాతాన్ని పరిశీలించి కనీస నాణ్యతా ప్రమాణాలు పాటించాలి. మధ్యవర్తుల బారిన పడకుండా రైతు సేవా కేంద్రాల్లోనే అమ్మకం జరగాలి. రైతన్నా కార్యక్రమంలో 'రైతు ప్రత్యేక గుర్తింపు సంఖ్య' తప్పనిసరిగా చేయించుకోవాలి" అని సూచించారు.

**సంఘ అధ్యక్షులు పాము అర్జున్ మాట్లాడుతూ ు**

"మండలంలోని మూడు కొనుగోలు కేంద్రాల్లో నియమిత సిబ్బంది ఎప్పటికప్పుడు అందుబాటులో ఉండాలి. శాఖ సూచించిన నిబంధనలకు అనుగుణంగా ధాన్యం సేకరణ జరగాలి. వ్యవసాయ సర్వేలో ప్రతి రైతు పాల్గొని తన సమస్యలు అధికారులకు తెలియజేయాలి" అన్నారు.

**రాష్ట్ర రైతు అధికార ప్రతినిధి కనిగిరి రాంబాబు చెప్పిన ముఖ్యాంశాలు ు**

"దళారులకు అవకాశం ఇవ్వకుండా ప్రతి రైతు రైతు సేవా కేంద్రాల్లోనే ధాన్యం అమ్మాలి. కొనుగోలు పై అవగాహన కల్పించడం బాధ్యతగా తీసుకొని కేంద్ర సిబ్బంది రైతుల పక్షాన నిలవాలి. 'రైతన్నా మీ కోసం' కార్యక్రమం 6 రోజులపాటు జరుగుతుంది ు జనాభాగబహిరంగం కావాలి" అన్నారు.

**కార్యక్రమంలో పాల్గొన్న వారు**

వైస్ ఎంపీపీ గంగాదేవి, ఎంపీటీసీ ఆదినారాయణ, మాజీ ఎంపీపీ ప్రభ, టిడిపి మండల అధ్యక్షులు వెంకటరెడ్డి, మండల అధ్యక్షులు నీలాలమ్మా, మాజీ జెడ్పీటీసీ, కూటమి నాయకుడు వెంకన్న, వివిధ గ్రామాల సర్పంచ్‌లు, ఎంపీటీసీ సభ్యులు, తహసీల్దార్ శ్రీనివాస్, ఏపీసీఎన్ఎఫ్ అధికారి శ్రీనివాస్, వ్యవసాయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

**గ్రామీణ రైతు సంక్షేమానికి పెద్ద అడుగు**

కొత్తడా గ్రామంలో ప్రారంభమైన ఈ కొనుగోలు, రైతన్నా మీ కోసం కార్యక్రమం ు మండలవ్యాప్తంగా రైతుల్లో నూతన నమ్మకం, ఉత్సాహాన్ని నింపిందని ప్రజలు ఆనందం వ్యక్తం చేస్తున్నారు.

## కోరుకొండ సీతానగరం మండలాల్లో నల్లగొండ కోటికేశవరం ఎర్ర గ్రావెల్ దందా అతి ఉధృతం



అధికారుల కళ్ల ముందే అక్రమ తవ్వకాలు లారీల్లకు ఆన్లైన్ మైనింగ్ బిల్లులు లేవని ప్రజల ఆగ్రహం







**గోకవరం, నవంబర్ 24 (అఖండ భూమి న్యూస్):** తూర్పుగోదావరి జిల్లా రాజానగరం నియోజకవర్గం కోరుకొండ సీతానగరం మండలాల్లో నల్లగొండ కోటికేశవరం గ్రామాల పరిసరాల్లో భారీగా ఎర్ర గ్రావెల్ తవ్వకాలు జరుగుతున్న విషయం స్థానిక ప్రజల్లో తీవ్రమైన ఆగ్రహాన్ని రేపుతోంది. కోటికేశవరం గ్రామ శివార్లలోని ఒక పెద్ద మెట్టపైన రోజురోజుకు వెలివేతలు పెరిగిపోతుండగా, అడ్డుకునేందుకు ఎవరు ముందుకు వచ్చినా "మాకు లీజ్ అనుమతులు ఉన్నాయి" అంటూ అక్రమ రవాణాదారులు బెదిరింపులకు దిగుతున్నారని బాధితులు వెల్లడిస్తున్నారు. అయితే నిజమైన అనుమతులు ఉన్నట్లయితే ప్రతి లారీ దగ్గర తప్పనిసరిగా ఉండాల్సిన ఆన్లైన్ మైనింగ్ బిల్ ఒక్కటికూడా లేదు అని గ్రామస్తులు ఆగ్రహం వ్యక్తం చేస్తూ ప్రశ్నిస్తున్నారు. ఈ విషయం వెలుగులోకి రావడంతో నల్లగొండ కోటికేశవరం గ్రామాలో ఉద్రిక్తత నెలకొంది. స్థానికుల వాపోతూ చెబుతున్న మాటలు మరింత ఆందోళన కలిగిస్తున్నాయి %- "అనుమతుల పేరుతో అక్రమ రవాణే జరుగుతోంది" "ప్రతిరోజూ డజన్ల కొద్దీ లారీలు బయలుదేరుతున్నాయి కానీ ఏ పర్మిట్ లేదు" "ప్రశ్నిస్తే బెదిరింపులు%ొ% ఇలాగే కొనసాగితే గ్రామం మొత్తానికే అపాయం" ఈ దందా జరుగుతున్నప్పుడు కోరుకొండ,సీతానగరం రెవెన్యూ అధికారులు రాజమహేంద్రవరం మైనింగ్ అధికారులు ఏం చేస్తున్నారని ప్రజలు నేరుగా ప్రశ్నిస్తున్నారు. నల్లగొండ ప్రజల ఆరోపణలు సరైనవైతే, ప్రభుత్వానికి భారీగా ఆదాయం నష్టమవుతోంది మరియు ప్రకృతిసంపదను దోపిడి చేస్తున్న వారిపై తక్షణ చర్యలు తీసుకోవాలని డిమాండ్లు ఉధృతంగా వినిపిస్తున్నాయి. గ్రామస్తులు హెచ్చరిస్తున్నారు "ఇంకా కాలయాపన చేస్తే భారీ ఆందోళనకు దిగుతాం%ొ% మట్టి తీయడమే కాదు, ఈ దందా వెనుక ఉన్న పెద్దల పేర్లు కూడా బయట పెడతాం" అని వారు స్పష్టం చేశారు. ప్రజల డిమాండ్ స్పష్టంగా ఉంది నల్లగొండ కోటికేశరం పరిధిలో జరుగుతున్న ఎర్ర గ్రావెల్ తవ్వకాలపై తక్షణ విచారణ అన్ని లారీల్లకు ఆన్లైన్ మైనింగ్ బిల్లుల తనిఖీ అక్రమాలకు పాల్పడిన వారిపై కఠిన చర్యలు మరింత వివరాలు వెలుగు చూసే అవకాశం ఉన్నందున ఈ సంఘటన ప్రస్తుతానికి కోరుకొండ సీతానగరం మండలాలో ప్రధాన చర్చాంశమై మారింది.

## పిజిఆర్ఎస్‌లో స్వీకరించిన 200 పైగా అర్జీలు

ప్రభుత్వ ప్రాధాన్యత అంశాల విభాగాల అధికారులతో సమీక్ష

పుష్కరాల నేపథ్యంలో శాఖల ప్రతిపాదనలు వెంటనే హెచ్ఓడీలకు పంపాలి

- కలెక్టర్ కీర్తి చేకూరి





**రాజమహేంద్రవరం నవంబర్ 24 (అఖండ భూమి న్యూస్):** సోమవారం స్థానిక కలెక్టరేట్ పిజిఆర్ఎస్ హాలులో నిర్వహించిన ప్రజా సమస్యల పరిష్కార వేదికలో ప్రజల నుంచి అర్జీలను కలెక్టర్ కీర్తి చేకూరి, ఇతర అధికారులు స్వీకరించారు. జిల్లా నలుమూలల నుండి వచ్చిన ప్రజలు తమ భూసంబంధిత, కుటుంబ, సంక్షేమ సమస్యలను కలెక్టర్ ముందు వినిపించారు. పిజిఆర్ఎస్‌లో మొత్తం రెండు వందలకుపైగా అర్జీలు స్వీకరించబడినట్లు కలెక్టర్ కీర్తి చేకూరి తెలిపారు. అర్జీల పరిష్కారంలో ప్రతి శాఖాధికారి వ్యక్తిగత బాధ్యత వహించి సమస్యల్ని నిర్దిష్ట కాలపట్టికలో పరిష్కరించాలని సూచించారు. ప్రజలు చేసిన ప్రతి ఫిర్యాదుపై స్పష్టమైన విచారణ జరిపి తక్షణ చర్యలు తీసుకోవాలని ఆమె ఆదేశించారు. క్షేత్ర స్థాయిలో అధికారులకి అర్జీలు అందచేయాలని సూచించారు. 1100 టోల్ ఫ్రీ నెంబర్ కు ఫోన్ చేసి కూడా అర్జీలు ఇవ్వలని సూచించారు. జూమ్ కాన్ఫరెన్స్ ద్వారా క్షేత్ర స్థాయి అర్జీలు పై కలెక్టర్ ఆదేశాలు జారీ చేయడం జరిగింది.

**అధికారులతో సమీక్షా:** జిల్లా రెవెన్యూ, అభివృద్ధి, హౌసింగ్, సంక్షేమ శాఖలకు చెందిన ఐదుగురు ముఖ్యాధికారులతో పలు సమస్యలపై కలెక్టర్ సమీక్ష నిర్వహించారు. హౌసింగ్ సర్వే పురోగతి, భూ రికార్డుల శుద్ధి, రెవెన్యూ వివాదాల పరిష్కారం మరియు ప్రజలకు పారదర్శక సేవల అందుబాటుపై కలెక్టర్ ప్రత్యేక దృష్టి సారించారు. 2027 గోదావరి పుష్కరాల నేపథ్యంలో చేపట్టాల్సిన పనులకు అవసరమైన నిధుల మంజూరుకు సంబంధిత శాఖలు వెంటనే తమ ప్రతిపాదనలు హెడ్ఆఫీసులకు పంపించాలని జిల్లాకలెక్టర్ కీర్తి చేకూరి ఆదేశించారు. ప్రధానమంత్రి ఆవాస్ యోజన (%ూపీహ్%) కింద గృహాల మంజూరుకు జిల్లావ్యాప్తంగా జరుగుతున్న సర్వేను నవంబర్ 30లోపు తప్పనిసరిగా పూర్తి చేయాలని, స్థలం ఉన్నా ఇల్లు లేని అర్హులందరి వివరాలను నిర్ణీత యాప్‌లో నమోదు చేయాలని ఆమె పేర్కొన్నారు. నమోదు గడువు దాటితే పేదలకు గృహ మంజూరులో మరో 2%-%3 సంవత్సరాల ఆలస్యానికి దారితీసే అవకాశం ఉందని కలెక్టర్ హెచ్చరించారు.

**పిజిఆర్ఎస్‌లో వచ్చిన కొన్ని అర్జీలు ు**

తాళ్లపూడి నివాసి మల్లిపూడి కుటుంబరావు కోరుకొండ మండలం మధురపూడిలో 5.65 ఎకరాలు, గాడాలలో 14.065 ఎకరాల భూమిని ధర్మతేజా సోషల్ సర్వీస్ సొసైటీ పేరుతో ఆన్‌లైన్‌లో రిజిస్టర్ చేయాలని చేసిన అర్జీపై తహసిల్దార్ తక్షణ విచారణ చేపట్టాలని కలెక్టర్ ఆదేశించారు. కాతేరూ కు చెందిన కే. దళయ సర్వే నం. 110/3లోని నిషేధ జాబితాలో ఉన్న భూమి రికార్డుల సవరణ కోరగా, దానిపై సమగ్ర పరిశీలన చేయాలని ఆదేశించారు. పెరవలి మండలం ముక్కామల గ్రామానికి చెందిన కేతా వెంకట్రావు, సరోజి తమ కూతుళ్లు పద్మావతి, తోట రాణి తమను చూసుకోకపోవడం, గతంలో వారి పేరుతో చేసిన భూ రిజిస్ట్రేషన్ రద్దు చేయాలని చేసిన అర్జీపై ఆర్డీవో చర్యలు తీసుకోవాలని సూచించారు. రాజమండ్రి కోటిలింగాలపేట కు చెందిన పి. జగదీశ్ రీ-సర్వే రిపోర్ట్ సవరణ కోరడంతో, సంబంధిత రికార్డులు పరిశీలించి నివేదించాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జిల్లా రెవెన్యూ అధికారి టి. సీతారామమూర్తి, ఎస్డిసి పి. భాగ్యలక్ష్మి, డీఎస్పీ విద్య, సీపీవో ఎల్. అప్పలకొండ, డీఎల్డిఓ పి. వీణాదేవి, జిల్లా అధికారులు ఆర్. సురేష్, వి. పార్వతి, ఎన్. బుజ్జి, కే. తిలక్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# ఆంధ్రప్రదేశ్ లో రాజకీయ మార్పు అనివార్యం

సంపదను , భూమిని సామాన్యుల దరికి చేరుద్దాం ..

175 నియోజకవర్గాల్లో

కో -ఆర్డినేటర్లకు ఆహ్వానం ..

25 పార్లమెంటరీ కన్వీనర్ స్థానాలకు ఆర్పిసి స్వాగతం .

జిల్లా కమిటీ అధ్యక్ష, కార్యదర్శి స్థానాలకు సిద్ద పడండి .

మేడా శ్రీనివాస్, పిలుపు,

రాష్ట్రీయ ప్రజా కాంగ్రెస్..

ఆంధ్రప్రదేశ్ లో రాజకీయ మార్పు జరగాల్సిందే . లేకుంటే పేదరికం మోయాల్సిందేనని రాష్ట్రీయ ప్రజా కాంగ్రెస్ (అర్పిసి) ప్రధాన కార్యాలయంలో జరిగిన పార్టి వారాంతపు సమావేశంలో అర్పిసి వ్యవస్తాపక అధ్యక్షులు మేడా శ్రీనివాస్ ఆవేదన చెందారు .





**రాజమహేంద్రవరం నవంబర్ 24 (అఖండ భూమి న్యూస్):** ఆంధ్రప్రదేశ్ లో గల ప్రస్తుత ప్రధాన వ్యాపార రాజకీయ పార్టిల కారణంగా రాష్ట్రం తీవ్రంగా నష్టపోతుంది . ఆంధ్ర రాష్ట్రంలో గల యువత స్వచ్ఛందంగా రాజకీయాల్లోకి రావాల్సిన తరుణం ఆసన్నమైనది . ఆంధ్రుల మౌనం కారణంగా రాష్ట్ర సంపదను కేంద్ర ప్రభుత్వం ఇతర రాష్ట్ర రాజకీయ అవసరాలకు దోచుకు పోతున్నది . మోదీ సర్కార్ ను మన రాష్ట్ర అవసరాలను ప్రశ్నించే దమ్ములేని దద్దమ్మలు పార్లమెంట్ లో మన రాష్ట్రం నుండి ఎమ్ పి లుగా కొనసాగుతున్నారు . ప్రస్తుత ఆంధ్రప్రదేశ్ లో స్వపక్ష , విపక్ష పార్టిలు రెండు మోదీ కాళ్ళకు బాంచన్ అంటు రాష్ట్ర భవిష్యత్ ను తాకట్టు పెడుతున్నారు . ఆంధ్రప్రదేశ్ నుండి అసెంబ్లీ , పార్లమెంట్ లో ప్రాతినిత్యం వహిస్తున్న ఏ ఒక్క ప్రజాప్రతినిధి అయినా తన సొంత నియోజకవర్గం సమస్యలు , అభివృద్ధి పైన గళ మెత్తిన ఏ ఒక్క సమర్ధుడైన ఎమ్మెల్యే , ఎంపి ఉన్నారా ! ఈ తరుణంలో ఇలాంటి లంగా నేతలను నమ్మి మోసపోకుండా మన కోసం , మన బిడ్డల భవిష్యత్ కోసం ప్రస్తుత ఆంధ్ర రాష్ట్రంలో గల యువతీ యువకులు , పట్టభద్రులు, స్వచ్ఛమైన ఆంధ్ర బావజాలం గలవారు ఆంధ్రప్రదేశ్ లోగల 175 అసెంబ్లీ నియోజకవర్గాల నుండి ప్రాతినిత్యం చేపట్టి చట్ట సభలకు రావాలని , అందుకోసం "రాష్ట్రీయ ప్రజా కాంగ్రెస్" నుండి తమ తమ నియోజకవర్గాలకు కో - ఆర్డినేటర్లుగా బాధ్యతలు చేపట్టాలని ఆయన కోరారు . ఆంధ్రప్రదేశ్ లో గల 25 పార్లమెంట్ నియోజకవర్గాల నుండి ప్రాతినిత్యం వహిస్తున్న ఎమ్ పి,లు పార్లమెంట్ లో పోకచెక్క పాత్ర పోషిస్తున్నారు . ఆంధ్ర రాష్ట్ర ప్రతిష్టను ఢిల్లీ నడి వీదుల్లో బజారున పెడుతున్నారు . ఏ ఒక్క ఎమ్ పి అయినా నా ఆంధ్ర రాష్ట్రానికి విభజన చట్టం ప్రకారం హక్కుగా రావాల్సిన ప్రత్యేక హెూదా, రాయితీలతో కూడిన విభజన హామీలు , విభజన సమయంలో 48%, 52% శాతం నిష్పత్తి ఆస్తి రెవిన్యూ వాటా కోసం , రాజకీయ గ్రహణం లేని పోలవరం జాతీయ ప్రాజెక్ట్ నిర్మాణం కోసం , 12 వ ఆర్థిక సంఘం సిఫార్సు మేరకు లాబాల్లో ఆంధ్రప్రదేశ్ దక్కాల్సిన కే జి బేసిన్ వాటా కోసం , కాకినాడ పెట్రో కెమికల్ కాంప్లెక్స్ సాధన కోసం , రామాయపట్నం మేజర్ పోర్ట్ , పూర్తిస్తాయి ప్రభుత్వ రంగ సంస్థగా కడప ఉక్కు ప్యాక్టరి , రైల్వే ప్రాజెక్ట్స్, పారిశ్రామిక అభివృద్ధి , యూనివర్సిటీల స్థాపన , పార్యాటక అభివృద్ధి ఇంకా అనేక అభివృద్ధి సాధనల కోసం ప్రశ్నించి సాధించగల దమ్మున్న ఎంపి ఒక్కరైనా ఆంధ్రప్రదేశ్ నుండి ఉన్నారా ! మన రాష్ట్రంలో వెల కట్టలేని సంపద ఉన్నప్పటికి నాయకత్వ లోపం , ఆర్థిక కుంబకోణల కేసులు , సొంత నేరాలకు సంబందించి మోదీ సర్కార్ ను ప్రశ్నించలేని నిస్సహాయ స్థితిలో మన రాష్ట్ర ఎమ్ పి , లు పళ్ళు కొరుక్కుంటు ఆంధ్రుల ప్రతిష్టను మంట గలుపుతున్నారు . ఆంధ్రప్రదేశ్ ఎమ్ పి లు యావత్ భారతదేశానికే ఆదర్శ వంతులని నిరూపించే గురుతర బాధ్యతలను 25 పార్లమెంట్ నియోజకవర్గాల నుండి నూతనతరం చేతబూని రాష్ట్ర భవిష్యత్ కు పునాదులుగా నిలవాలి . 25 పార్లమెంట్ నియోజకవర్గాల నుండి కన్వీనర్ లుగా బాధ్యతలు చేపట్టే విధంగా ముందుకు రావాలని , అందుకు అర్పిసి సిద్ధంగా వుందని ఆయన పిలుపునిచ్చారు .. ఆంధ్ర మహాసభ - జై ఆంధ్ర ఉద్యమ స్పూర్తితో ఆంధ్రప్రదేశ్ లో గల అన్ని జిల్లాలకు కమిటిలను భర్తి చేస్తున్నాము . ప్రతి జిల్లా నుండి రాజకీయ మార్పే లక్ష్యంగా రాష్ట్రీయ ప్రజా కాంగ్రెస్ నుండి అధ్యక్ష , కార్యదర్శి స్థానాలకు స్వచ్ఛందంగా సిద్దపడి ఆంధ్రరాష్ట్ర భవిష్యత్ ను కాపాడుకోవాలి . అభివృద్ధికి పునాదులుగా నిలబడండి . ఆ నాటి జై ఆంధ్ర ఉద్యమ చరిత్రను నేటి తరాలకు తెలియకుండా ప్రస్తుత వ్యాపార రాజకీయ పార్టిలు కుట్రలు, కుతంత్రాలు చేస్తున్నాయి. జై ఆంధ్ర ఉద్యమంలో ఆ నాటి యువత పాత్ర , ప్రజల మద్దత్తు, త్యాగాలు నేటి తరానికి తెలిస్తే ఇప్పుడు కీర్తింపబడుతున్న ప్రధాన మూల పురుషుల విగ్రహాలను త్రవ్వి పాడేస్తారనే భయంతో నాటి జై ఆంధ్ర ఉద్యమ చరిత్రను నేటి తరానికి తెలియనీయకుండా జాగ్రత్త పడుతున్నారు . బ్రిటిష్ వారి గుండెల్లో గునపం దించిన ఆనాటి నేతాజీ స్వాతంత్ర్య పోరాటంతో సమానమైనది మన ఆంధ్రప్రదేశ్ జై ఆంధ్ర ఉద్యమం అని గుర్తు చేసారు . అంత గొప్ప బావజాలం , ఉద్యమ స్పూర్తితో ఆవిర్భవించిన అర్పిసి పార్టి నూతన ప్రత్యామ్నాయ రాజకీయ నిర్మాణం దిశగా రాజకీయ మార్పును సాధించుకునే గురుతర బాధ్యతను ప్రతి ఆంధ్రుడు అందిపుచ్చుకోవాలి . ఆర్పిసి జిల్లా కమిటిల బాధ్యతలను చేపట్టడానికి ఉరకలు వేయాలి . ఆంధ్రప్రదేశ్ అద్భుత భవిష్యత్తు ను ఈ తరం వాటికి సొంతం చేయాలి . ప్రస్తుత మోదీ సర్కార్ కు ఆంధ్రుల సత్తా , పౌరుషాన్ని రుచి చూపించి కోల్పోతున్న , కోల్పోయిన బంగారు భవిష్యత్ ను సాధించుకుందాం . త్వరపడండి అర్పిసి సభ్యత్వాన్ని స్వీకరించి ఆంధ్రప్రదేశ్ భవిష్యత్ చరిత్రలో చారిత్రిక స్థానాన్ని దక్కించుకోండి . దోచుకుపోతున్న సంపదను , భూమిని సామాన్యుల దరికి చేర్చి ఆంధ్రప్రదేశ్ సంపన్న రాష్ట్రం అని నిరూపిద్దాం . పేదరికం లేని జీవితాలను సామాన్యుల సొంతం చేద్దాం . ఆంధ్రప్రదేశ్ లో యుద్ద ప్రాతిప్రదికన రాజకీయ మార్పు జరగాలి లేకుంటే ప్రతి ఆంధ్రుడు పేదరికాన్ని మోయాల్సిన పరిస్థితులను నిత్యం మన నెత్తిపై వెంటడుతూనే ఉంటాయని ఆర్పిసి అధ్యక్షులు భయాందోళన చెందారు .

**సభకు అర్పిసి సీనియర్ సెక్యులర్ పెండ్యాల కామరాజు అధ్యక్షత వహించారు .**

ఈ సమావేశంలో అర్పిసి సెక్యులర్స్ సర్వశ్రీ తిరుపతి వెంకట రవి , డి వి రమణమూర్తి , సిమ్మా దుర్గారావు , దుడ్డే సురేష్ , వర్దనపు శరత్ కుమార్ , దుడ్డే త్రినాద్ , ఎమ్. డి హుస్సేన్ , మేడిచర్ల శ్రీనివాసరావు, వల్లి శ్రీనివాసరావు , యర్రా బాల మురళి కృష్ణ , కారుమూరి యుగంధర్, గుడ్ల సాయి దుర్గా ప్రసాద్ , దోషి నిషాంత్ , సుంకర వెంకట భాస్కర రంగారావు ఇళ్ల రాము, కారుమూరి శిరీషా , లంక వీర వెంకట సత్యనారాయణ , మాసా సుభద్ర , మాసా రాజులమ్మ , కందివలస రమణ , మండవల్లి సూరిబాబు , చల్లా సాంబశివరావు, కాకర ప్రసాద్ , రాయుడు సుందర కుమార్ తదితరులు అధిక సంఖ్యలో పాల్గొనియున్నారు పాల్గొనియున్నారు ..

# కాలం తీరిన మందులతో ప్రజల ప్రాణాలతో చెలగాటం అడొద్దు.

మెడికల్ కాలేజీల ప్రయివేటీకరణ నిరసిస్తూ

34,39 వార్డులలో రచ్చబండ

-ఇచ్చిన హామీలు నెరవేర్చకుండా ప్రజలను

నమ్మించి, మోసగించిన చంద్రబాబు

-ప్రజల తరుపున పోరాటం చేస్తూనే వుంటాం.

ప్రైవేటీకరణ ఉద్యమం ఆగదు

-34,39 వ వార్డుల రచ్చబండ కార్యక్రమంలో

మాజీ ఎంపీ భరత్





**రాజమహేంద్రవరం, నవంబర్ 24 (అఖండ భూమి న్యూస్):** మెడికల్ కాలేజీల ప్రయివేటీకరణకు వ్యతిరేకంగా వై.ఎస్.ఆర్.కాంగ్రెస్ పార్టీ జాతీయ అధికార ప్రతినిధి, మాజీ ఎంపీ మార్గాని భరత్ రామ్. మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా వైయస్సార్ సీపీ కోటి సంతకాల సేకరణ, బాబు ష్యూరిటీ మోసాలపై 34,39 వ వార్డులకు రచ్చబండ కార్యక్రమం స్థానిక ఆర్యాపురం శ్రీ సత్యనారాయణ స్వామి వారి ఆలయం వద్ద ఏర్పాటు చేసారు. ఈ సందర్భంగా మాజీ ఎంపీ భరత్ మాట్లాడుతూ చంద్రబాబు ఎన్నికల ముందు ఎన్నో హామీలు ఇచ్చి వాటిని నెరవేర్చకుండా మోసం చేస్తున్నారని విమర్శించారు. దీన్ని ప్రజల్లోకి తీసుకెళ్లడానికి, ప్రభుత్వ మెడికల్ కాలేజీల ప్రయివేటీకరణ ను అడ్డుకోవడానికి జగనన్న పిలుపు మేరకు ప్రజల్లో చైతన్యం తీసుకువచ్చి, కోటి సంతకాల సేకరణ చేస్తున్నామని తెలిపారు. అందులో భాగంగానే ఈరోజు 34,39 వార్డులకు సంబంధించి రచ్చబండ కార్యక్రమాన్ని ఇక్కడున్న నాయకులు ముఖ్యంగా ఇంచార్జీలు పోలు విజయ లక్ష్మీ, లంక ప్రసాద్ కలసి ఏర్పాటు చేశారని అభినందించారు. ప్రజలకు ఎన్నో కల్లబొల్లి కబుర్లు, మాయమాటలు చెప్పేసి అధికారం లోకి వచ్చిన వెంటనే అసలు రంగు బయట పడింది భరత్ అన్నారు. ప్రభుత్వ ఆస్తులను



అన్యాక్రాంతం చేస్తూ తన మనుషులకు అమ్మేద్దం అనుకుంటే జగనన్న పార్టీ చూస్తూ ఊరుకోదని ప్రజల పక్షాన నిలబడి పోరాటం చేస్తుంది, ప్రజల ఆరోగ్య విషయంలో పిల్లల చదువు విషయంలో అసలు జగనన్న పార్టీ తగ్గేది లేదు అని భరత్ అన్నారు. ఇప్పటికే 10 కేసులు పెట్టారు ఇంకా పెట్టండి ప్రజాస్వామ్యానికి వ్యతిరేకముగా చేస్తుంటే ప్రజలు తప్పలేరే సరి అయిన గుణపాఠం చెప్తారు. ఈ కార్యక్రమంలో వై.ఎస్.ఆర్.కాంగ్రెస్ పార్టీ రాజమండ్రి సిటీ కుటుంబ సభ్యులు, స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

# బడి ఈడు డ్రాప్ ఓట్స్ 4గరు అబ్బాయిలను బడిలో చేర్పించారు



**యర్రగొండపాలెం నవంబర్ 24 (అఖండ భూమి న్యూస్):** ఎర్రగొండపాలెం పట్టణ పరిధిలో సోమవారం అడుక్కుంటూ ఉన్న పిల్లలని ఎంఈఓ అంజనేయులు. యం ఆర్ ఓ మంజునాథ రెడ్డి. పంచాయతీ సెక్రటరీ రామ్ సుబ్బయ్య అధ్యక్షతన డ్రాప్ ఓట్స్ 4 అబ్బాయి గుర్తించడం జరిగినది. సార్వ్ ఎస్టేట్ అనేక రకాల యాక్టివిటీస్ లో భాగంగా బడి ఈడు పిల్లల్ని సార్లు బాల ప్రకాశం టీం వారు మండల స్థాయి అధికారులతో కలిసి వెనకబడిన అణగారిన వర్గాలకు చెందిన వారు పేదరికంతో బాధపడుతున్నటువంటి వారి పిల్లలని 4 అబ్బాయిలని బడిలో చేర్పించడం జరిగినది. ఎర్రగొండపాలెం లోని ఎన్టి ఎంపీపీ స్కూల్ లో ఉండి అక్కడ చదువుకుంటే మంచి భవిష్యత్తు ఉంటుందని మీ కలలు మీరు నెరవేర్చుకునే విధంగా మీ ఆశయాన్ని మీరు కొనసాగించే విధంగా చదువుకోవాలని మీ తల్లిదండ్రులను రుణం తీర్చుకోవాలని మంచి స్థాయిలో ఉండాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఎంఈఓ అంజనేయులు తహసిల్దార్ రామ్ సుబ్బయ్య పంచాయతీ సెక్రెటరీ. మండ మరియబాబు సార్వ్ ఏపీఎమ్ పాల్గొని ఈ పిల్లలకు మీరు బాగా చదువుకొని మంచి స్థాయికి వెళ్లాలని మనిషి జీవితంలో ఏది సాధించాలన్న ఒక చదివే మనకు ఆయుధం అని ఎంఈఓ అంజనేయులు తెలియజేశారు. మంజునాథరెడ్డి. రామసుబ్బయ్య మండ మరి బాబు మాట్లాడుతూ మీరు బాగా చదువుకొని మంచి స్థాయికి చేరుకోవాలని మీ యొక్క లక్ష్యాలని మీరు సాధించాలని ఒక చదివే మార్గం విద్య శాఖ అధికారుల సలహాలు సూచనలు మేరకు బడి ఈడు పిల్లల్ని బడి బయట గుర్తించడం జరిగినది. కార్యక్రమంలో మేము భాగస్వామ్యం అయినందుకు చాలా సంతోషిస్తున్నాం ఇటువంటి పిల్లలకి మంచి భవిష్యత్తు కల్పించాలని లక్ష్యంతో సార్ యస్ జి ఓటాలు కోసం నిరంతరం సేవలందిస్తున్నటువంటి విధానాన్ని తెలియపరుస్తూ ఇటువంటి పిల్లలకు మంచి భవిష్యత్తు లక్ష్యంగా పనిచేస్తున్నాము అని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పేరెంట్స్ స్కూల్ టీచర్లు పాల్గొన్నారు.

# "కూటమి ప్రభుత్వ 'ఫ్రీ బస్సు' నిర్ణయం విద్యార్థుల జీవితంలో భారంగా మారింది!"

సాయంత్రం ఇంటి దారిని నడుచుకుంటూ వెళ్లే బాధ ు

భద్రతపై తల్లిదండ్రుల్లో తీవ్ర ఆందోళన



**రంపచోడవరంనియోజకవర్గం, నవంబర్ 24 (అఖండ భూమి న్యూస్):** అల్లూరి సీతారామరాజు జిల్లా, అడ్డతీగల మండలం లో ఉమ్మడి కూటమి ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఫ్రీ బస్సు సేవ ప్రజల సౌకర్యార్థమే అయినా, ఇప్పుడు అది విద్యార్థుల భాధగా మారిన పరిస్థితి అడ్డతీగల మండలంలో కనిపిస్తోంది. ఎల్లవరం జడ్పీహెచ్ పాఠశాలలో 3వ తరగతి నుంచి 10వ తరగతి వరకు విద్య సాగించుతుండగా, విద్యార్థులు సమీప ప్రాంతాలైన కంఠాలపాలెం, మర్రివీడు, తిమ్మాపురం, బొంగరాలపాడు, నాయుడుపాకలో, పాపంపేట, చేసుపకాలు గ్రామాల నుంచి బస్సు పాసులపై ప్రయాణం చేస్తున్నారు. కానీ సాయంత్రం పాఠశాల తర్వాత ఇంటికి వెళ్లడం విద్యార్థులకు కష్టసాధ్యంగా మారింది. ఫ్రీ బస్సు కారణంగా వాహనాల రద్దీ ఎక్కువై, రూట్లలో సమయపాలన లేకపోవడంతో పిల్లలు సమయానికి బస్సులు ఎక్కలేకపోతున్నారు. ఇంతకుముందు 4:30 ు 5:00 గంటలకే ఇంటికి చేరేవారు. కానీ ఇప్పుడు 7:30 నుండి 8:00 గంటల వరకు రాత్రి సమయంలో ఇంటికి చేరాల్సిన పరిస్థితి.

**సోమవారం మరింత తీవ్రమైంది ు**

అడ్డతీగల నుండి ఏలేశ్వరం వెళ్లే బస్సు పనిలో ఉండటంతో, విద్యార్థులు బస్సు రాకపోకలు లేక నడుచుకుంటూ వెళ్ళాల్సి వచ్చింది. ఫలితం ఏమిటంటే ు చిన్న చిన్న విద్యార్థులు 10 కిలోమీటర్లకు పైగా నడుచుకుంటూ ఇంటి దారి పట్టాల్సి వచ్చింది. ఈ ఘటనను చూసిన ప్రజలు, తల్లిదండ్రులు ఆగ్రహం, ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

**ప్రజలు అడిగిన ప్రశ్న ది సూటి ు**

మార్గమధ్యలో ఎవరికైనా ఏదైనా ప్రమాదం జరిగినా బాధ్యత ఎవరిది?" ప్రత్యేకంగా పెద్దవయస్సురాలైన ఆడపిల్లలు ఎక్కువగా ఈ ప్రాంతంలో చదువుతున్న నేపథ్యంలో భద్రతపై తీవ్ర ఆందోళన నెలకొంది. ప్రస్తుతం దేశంలో చోటుచేసుకుంటున్న అత్యాచారాలు, మానభంగాలు, కిడ్నాపుల ఘటనలు నేపథ్యంలో రాత్రి సమయంలో పిల్లలు ఇళ్లకు చేరడం తల్లిదండ్రులను భయంతో ముంచెత్తుతోంది. తల్లిదండ్రులు ప్రభుత్వాన్ని ప్రశ్నిస్తున్నారు ఫ్రీ బస్సు అనే పేరుతో ప్రభుత్వం చేస్తున్న ప్రయోగం పిల్లల భద్రతను ఏ మేర ప్రభావితం చేస్తుందో ఆలోచించాలంటూ విజ్ఞప్తి పాఠశాల విద్యార్థుల కోసం ప్రత్యేక బస్సులు లేదా ప్రత్యేక సమయాలు కేటాయించాలన్న డిమాండ్ ప్రజలు స్పష్టంగా వెలుతున్నారు సంక్షేమ పథకాలు బాగానే ఉంటాయి కానీ పిల్లల భద్రత ముందు ప్రాధాన్యం ఇవ్వాలి."

# అన్నదాత అండగా ఉంటాం

చాగల్లు %-% కొవ్వూరు మండలాల్లో ధాన్యం కొనుగోలు కేంద్రాల తనిఖీ చేసిన మంత్రులు నాదెండ్ల మనోహర్, కందుల దుర్గేష్





**తూర్పుగోదావరి జిల్లా నవంబర్ 24 (అఖండ భూమి న్యూస్):** అన్నదాతలకు అన్ని విధాలుగా అండగా ఉంటామని మంత్రులు నాదెండ్ల మనోహర్, కందుల దుర్గేష్ స్పష్టం చేశారు. సోమవారం తూర్పుగోదావరి జిల్లా చాగల్లు, దొమ్మేరు ప్రాంతాల్లో పర్యటించిన మంత్రులు ధాన్యం కొనుగోలు కేంద్రాలను సందర్శించి రైతుల పంట పరిస్థితులు, ధాన్యం తూకం పరికరాలు, గోనె సంచుల లభ్యత, కొనుగోలు విధానాలను పరిశీలించారు. రైతుల పొలాల వద్దకే వెళ్లి ధాన్యం నాణ్యతను ప్రత్యక్షంగా పరిశీలించారు. అనంతరం రైతులతో, అధికారుల, పి పి సి సిబ్బంది తో మాట్లాడి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ధాన్యం సేకరణ జరిగిన వెంటనే రైతుల ఖాతాల్లో నగదు జమ అయ్యేలా చర్యలు తీసుకోవాలని అధికారులు సూచించారు. రైతులకు ఎలాంటి అన్యాయం జరగకుండా పర్యవేక్షించాలని ఆదేశించారు. ధాన్యం కొనుగోలు చేసిన వెంటనే ఆన్లైన్ లో అప్లోడ్ చెయ్యాలని, ఏ రోజుకు ఆరోజు మధ్యాహ్నం ఒంటి గంటలోగా ధాన్యం కొనుగోలు వివరాలు నమోదు చెయ్య గలిగితే సాయంత్రం 4 గంటలకు రైతుల ఖాతాలకు జమ చేయడం జరుగుతుందని మంత్రి నాదెండ్ల మనోహర్ స్పష్టం చేశారు. రైతుల కోసం మాత్రమే పని చెయ్యాలని పేర్కొన్నారు. రైతులకు ఉచిత టార్పాలిన్లు రైతు సేవా కేంద్రాల ద్వారా పంపిణీ చేస్తున్నామని మంత్రులు తెలిపారు. కేంద్ర ప్రభుత్వ నిబంధనల ప్రకారం తేమ శాతం 17 దాటితే కొనుగోలులో ఇబ్బందులు రావచ్చుని, అయితే రైతులకు ఇబ్బంది కలగకుండా రైస్ మిల్లర్లను ప్రోత్సహిస్తున్నా మని పేర్కొన్నారు. కొత్తగా ఏర్పడిన అల్పపీడనం నేపథ్యంలో ముందస్తుగా భారీ స్థాయిలో కూలీలను సమీకరించామని, ధాన్యం సేకరణ ప్రక్రియ త్వరితగతిన పూర్తయ్యేలా చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. రైతులకు ఎలాంటి ఇబ్బందులు రాకుండా అండగా ఉంటామని మంత్రులు హామీ ఇచ్చారు. కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ వై. మేఘా స్వరూప్, ఆర్డీవో రాణి సుస్మిత, కొవ్వూరు ఎమ్మెల్యే ముప్పిడి వెంకటేశ్వరరావు, డీఎస్వో వి. పార్వతి, డీఎం బి. గణేష్ కుమార్, జిల్లా వ్యవసాయ అధికారి ఎస్. మాధవ రావు తదితరులు పాల్గొన్నారు

# ఏపీ స్టేట్ అడ్వైజర్ బోర్డు చైల్డ్%డ% లేబర్ చైర్మన్ మర్యాదపూర్వకంగా కలిసిన బిజెపి నాయకులు



**కాత్రేనికోన నవంబర్ 24 (అఖండ భూమి న్యూస్):** డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా అయినవిల్లి మండలం మాగం గ్రామానికి చెందిన శ్రీ వేటుకూరి సూర్యనారాయణ రాజు ఆంధ్రప్రదేశ్ స్టేట్ అడ్వైజరీ బోర్డు%డ% చైల్డ్ లేబర్ చైర్మన్ గా నియమితులైన సందర్భముగా కాకినాడలో వారి నివాసంలో కలసి శుభాకాంక్షలు తెలిపిన ముమ్మిడివరం అగ్రికల్చర్ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ గొలకోటి వెంకటరెడ్డి కోనసీమ జిల్లా భారతీయ జనతా పార్టీ కోశాధికారి గ్రంధి నానాజీ జిల్లా ఉపాధ్యక్షులు గని శెట్టి వెంకటేశ్వరరావు శుభాకాంక్షలు తెలియజేయడమైనది

# పడవ ప్రమాదం లో గల్లంతైన కుటుంబాలను పరామర్శించిన టిడిపి నాయకులు

అనంతగిరి టీడీపీ ప్రధాన కార్యదర్శి నరేంద్ర



**అల్లూరి జిల్లా అనంతగిరి నవంబర్ 24 (అఖండ భూమి న్యూస్):** అనంతగిరి మండలం , జీనబాడు పంచాయతీ పరిసరాల ప్రాంతాలలో గల రాయిపాడ జలాశయం లో ఆదివారం నాడు నాటు పడవ బోల్తాపడటం తో ముగ్గురు యువకులు గల్లంతు కాగా మరణించిన గాలి అప్పలరాజు,జలాడ ప్రసాద్, గంజి జీవన్ కుటుంబాలకు సోమవారం నాడు అనంతగిరి తెలుగుదేశం పార్టీ మండల ప్రధాన కార్యదర్శి గాలి నరసింహమూర్తి (నరేంద్ర )తన బృందంతో పరామర్శించారు అనంతరం మృతుల కుటుంబాలకు దహన సంస్కారాల నిమిత్తం ఆర్థికంగా సహాయం చేశారు ఈ కార్యక్రమానికిటీడీపీ నాయకులు బిడ్డ లక్ష్మణ్ సీనియర్ నాయకులు జంపారంగి దేముడు తదితరులు పాల్గొన్నారు.

# మాజీ ఎంపిపి కోడేల సావిత్రి కుటుంబానికి ఎంపీపీ తోట రవి పరామర్శ.





**నవంబర్ 24 (అఖండ భూమి న్యూస్):** కిర్లంపూడి మాజీ ఎంపీపీ కోడేల సావిత్రి కుటుంబానికి ఎంపీపీ తోట రవితో పాటు పలువురు నాయకులు పరామర్శించారు.జటీవల మాజీ ఎంపీపీ కోడేల సావిత్రి ఆకస్మిక మృతి చెందారు.విషయం తెలుసుకున్న ఎంపీపీ తోట రవి,జగ్గంపేట నియోజకవర్గం అభివృద్ధి కమిటీ సభ్యులు చదరం చంటిబాబులతోపాటు నాయకులు సోమవారం పరామర్శించారు.అలాగే జగపతినగరం ఎంపీటీసీ ఆళ్ల శ్రీలక్ష్మి నానాజీ,1 వార్డు మెంబెర్ ఆళ్ల శ్రీ మన్నారాయణ బావ చదరం రవి కుమార్ ఇటీవల గుండెపోటుతో మరణించడంతో వారి కుటుంబ సభ్యులను ఎంపీపీ తోట రవి, జగ్గంపేట నియోజకవర్గ అభివృద్ధి కమిటీ మెంబెర్ చదరం చంటిబాబు,శరకణం వెంకటరమణ,దిడ్డి చిట్టిబాబు,పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు.

# రైతన్న మీకోసం కార్యక్రమం నిర్వహించిన పుల్లల చెరువు టీడీపీ గ్రామ అధ్యక్షులు మేడికొండ రామారావు



**పుల్లల చెరువు నవంబర్ 24 (అఖండ భూమి న్యూస్):** పుల్లలచెరువు మండల పరిధిలోని రైతన్న మీకోసం కార్యక్రమం నిర్వహించిన పుల్లలచెరువు గ్రామ తెలుగు యువత అధ్యక్షులు మేడికొండ రామారావు రైతుల ఇంటింటికి సర్వే నిర్వహించారు. ఈ సందర్భంగా మేడికొండ రామారావు రైతులతో మాట్లాడుతూ పంట నమోదు చేసుకున్న ప్రతి ఒక్క రైతు తప్పనిసరిగా రైతు సేవా కేంద్రం ద్వారానే అమ్ముకోవాలి. కేంద్రాల్లో పనిచేసే సిబ్బంది రైతులకు అందుబాటులో ఉండాలి. రైతన్నా మీకోసం కార్యక్రమంలో వ్యవసాయ అనుబంధ రంగాల సమస్యలు ఉంటే వాటిని అధికారులు పరిష్కరించేలా టీమ్ దృష్టికి తీసుకురావాలి" అన్నారు. ప్రతి రైతు తనకు కేటాయించిన మిల్లులోకే ధాన్యం పంపించాలి. ధాన్యంలో తేమ శాతాన్ని పరిశీలించి కచ్చితమైన నాణ్యత ప్రమాణాలు పాటించాలి. మధ్యవర్తుల బారిన పడకుండా రైతు సేవా కేంద్రాల్లోనే అమ్ముకం జరగాలి. రైతన్నా కార్యక్రమంలో రైతు ప్రత్యేక గుర్తింపు సంఖ్య' తప్పనిసరిగా చేయించుకోవాలి" అని సూచించారు. "మండలంలోని మూడు కొనుగోలు కేంద్రాల్లో నియమిత సిబ్బంది ఎప్పటికప్పుడు అందుబాటులో ఉండాలి. శాఖ సూచించిన నిబంధనలకు అనుగుణంగా ధాన్యం సేకరణ జరగాలి. వ్యవసాయ సిబ్బంది ప్రతి రైతు పొలానికి తన సమస్యలు అధికారులకు తెలియజేయాలి" అన్నారు. దళారులకు అవకాశం ఇవ్వకుండా ప్రతి రైతు సేవా కేంద్రాల్లోనే ధాన్యం అమ్మాలి. రైతులకు పై అధికారులు కల్పించిన బాధ్యతగా తీసుకొని కేంద్ర సిబ్బంది రైతుల పక్షాన నిలవాలి. 'రైతన్నా మీ కోసం' కార్యక్రమం 6 రోజులపాటు జరుగుతుంది అన్నారు.

## నిరుపేద కుటుంబాలకు అండగా నిలిస్తున్న మురళిరాజు



**ప్రత్తిపాడు (అఖండభూమి న్యూస్ నవంబర్ 24):** ప్రత్తిపాడు మండలం ప్రత్తిపాడు గ్రామంలో గనిశెట్టి తాతీలు కి ఇటీవల కాలంలో ఆనారోగ్యంతో బాధపడుతున్నారని తెలిసి తాతీలు గారి పలకరించి ఆరోగ్యం వివరాలు అడిగి తెలుసుకుని వారి ధైర్యం చెప్పి 5000 రూపాయలు ఆర్థిక సాయం అందజేసి వారి కుటుంబానికి ఏ కష్టం వచ్చినా అండగా ఉంటానని భరోసా కల్పించిన నరసాపురం పార్లమెంటరీ పరిశీలకులు ప్రత్తిపాడు నియోజకవర్గ వైయస్సార్ సిపి నాయకులు ఎంఎంఆర్ చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ శ్రీ ముదునూరి మురళీకృష్ణం రాజు ఈ కార్యక్రమంలో ప్రత్తిపాడు ఎంపీపీ గోళ్ల కాంతి సుధాకర్ ఎంపీటీసీ సేంద్రిపు భాస్కర్ రావు 10 వార్డ్ నెంబర్ తాళ్లపూడి బుజ్జి ,ఎంపీటీసీ నానిపల్లి చంటి కోలా తాతబాబు బొల్లు నాగేశ్వరరావు ముఖ్య నాయకులు తదితరులు పాల్గొన్నారు

## రైతన్న మీకోసం వారోత్సవాలు ప్రారంభం

మండల అధ్యక్షులు పోట్ల గోవిందు ,సొసైటీ చైర్మన్ పావులూరి యోగే శ్వరరావు .



**పుల్లల చెరువు నవంబర్ 24 (అఖండ భూమి న్యూస్):** పుల్లల చెరువు మండలం ఐ.టీ.వరం గ్రామం లో రైతన్న మీకోసం కార్యక్రమం లో పాల్గొన్న పుల్లలచెరువు మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు పోట్ల గోవిందు ముటుకుల సొసైటీ చైర్మన్ పావులూరి యోగేశ్వరావు పాల్గొన్నారు . ఈ సందర్భంగా అన్నదాత సుఖీభవ గురించి మండల అధ్యక్షులు పోట్ల గోవిందు మాట్లాడుతూ ప్రతి రైతు రానున్న ఐదు సంవత్సరాల్లో రైతును రాజును చేసేందుకు కూటమి ప్రభుత్వం కృషి చేస్తుందిని సూచించారు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు స్వర్ణ ఆంధ్ర 2047 కి అనుగుణంగా మన రాష్ట్ర ప్రగతిని ముందుకు నడిపేందుకు 2047 నాటికీ రైతు తలసరి సంపాదన 55 లక్షల రూపాయలు చేయాలని కూటమి ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకుంది దాని భావించారు. అలాగే కూటమి ప్రభుత్వం రానున్న ఐదు సంవత్సరాలలో రైతును రాజును చేసేందుకు ఐదు విధానాలతో కార్యాచరణ అమలు చేస్తున్నారు. అవి నీటి భద్రత, డిమాండ్ ఆధారిత పంటలు, అగ్రిటెక్స్, ఫుడ్ ప్రాసెసింగ్ ప్రభుత్వం నుంచి మద్దతు. ఈ ఐదు విధానాలతో రైతులను సంక్షోభం నుంచి సంక్షేమం దిశగా అడుగు వేసేలా ప్రభుత్వం చర్యలు తీసుకుంటుంది. రైతులకు పెట్టుబడి సాయం గా అన్నదాత సుఖీభవ పీఎం కిసాన్ పథకం కింద రెండు విడుతలల్లో 14 వేల రూపాయలు ఇవ్వడం జరిగింది. అదేవిధంగా సూక్ష్మ బిందు సేద్యం ద్వారా రైతులకు 90 శాతం రాయితీపైన డ్రిప్పులు స్ప్రింక్లర్లు ఇవ్వడం జరిగింది. ఇక ముందు కూడా రైతులకు ఎంతో తోడ్పాటును అందిస్తామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పుల్లల చెరువు మండల టిడిపి అధ్యక్షులు పోట్ల గోవిందు,ముటుకుల సొసైటీ చైర్మన్ పావులూరి యోగేశ్వరావు, సచివాలయం సిబంది, రైతులు,పాల్గొన్నారు.

## జాబ్ మేళాలో 108 మందికి ఉద్యోగాలు

డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ విజయభారతి





**కొయ్యూరు (చింతపల్లి) అల్లూరి జిల్లా నవంబర్ 24 (అఖండ భూమి న్యూస్):** ఉద్యోగాలకు ఎంపికైన వారు నైపుణ్యాలతో పని చేస్తూ కళాశాలకు మంచి పేరు తీసుకురావాలని చింతపల్లి ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ ఎం విజయ భారతి అన్నారు. సోమవారం కళాశాల ప్రాంగణంలో వివిధ కంపెనీలు ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ జాబ్ మేళాలో సుమారు 18 మంది విద్యార్థుల వరకు ఎంపికయ్యారని వారందరూ హైదరాబాద్ విశాఖపట్నం బెంగళూరు చెన్నై వంటి నగరాల్లో పని చేయవలసి ఉంటుందని తెలిపారు. ఈ జాబ్ మేళాకు బ్లాంకెట్ స్విగ్గి మొదలగు కంపెనీలు రావడం జరిగిందన్నారు. వివిధ జాబులకు ఎంపికైన విద్యార్థులకు నెలకు 12 వేల నుండి 22 వేల వరకు జీతాలు పొందుతారని తెలిపారు. ఈ జాబ్ నెలలో ఉద్యోగాలు సాధించిన విద్యార్థులందరికీ ప్రిన్సిపల్ విజయభారతి శుభాభినందనలు తెలియజేశారు ఈ కార్యక్రమంలో కళాశాల అధ్యాపకులు డాక్టర్ బి కే జయ కే సంతోషి కే లీల పావని ఇతర అధ్యాపకులు పాల్గొన్నారు

## కేజీబీవీ లో అవకతవకలు వాస్తవమే సర్వ శిక్ష అభియాన్ ఏపీసి స్వామి నాయుడు





**కొయ్యూరు అల్లూరి జిల్లా నవంబర్ 24 (అఖండ భూమి న్యూస్):** కొయ్యూరు కేజీబీవీ పాఠశాలల్లో కొన్ని అవకతవకలు జరిగినట్లు తన విచారణలో తేలిందని సర్వ శిక్ష అభియాన్ ఏపీసి స్వామినాయుడు తెలిపారు. రాజేంద్రపాలెం కేజీబీవీ పాఠశాల నుండి ఇటీవల కొన్ని నిత్యవసర సరుకులు నల్ల బజారుకు తరలిస్తుండగా స్థానికులు పట్టుకొని ఎస్ ఓ పరిమళ అవకతవకలకు పాల్పడుతున్నట్లు ఫిర్యాదు చేసిన సంగతి తెలిసిందే. జిల్లా కలెక్టర్ ఆదేశాల మేర ఎస్ఎస్ఏ ఏపీసీ స్వామినాయుడు జిజిడిఓ కల్పనను విచారణ అధికారిగా రెండు రోజుల క్రితం ఆమె పాఠశాలలో విచారణ జరిపారు. అకస్మాత్తుగా సోమవారం ఉదయం స్వామి నాయుడు పాఠశాలను సందర్శించి తనిఖీ చేశారు. ఆ సమయంలో ఎస్ఓ పాఠశాలలో లేకపోవడం కనీసం లీవ్ లెటర్ కూడా లేకపోవడం తో అసహనం వ్యక్తం చేశారు. అదే పాఠశాలలో నిర్వహిస్తున్న బీసీ హాస్టల్ విద్యార్థుల గదిలో అక్రమంగా నిల్వ ఉంచిన 15 బియ్యం బస్తాలను ఏపీసి గుర్తించి స్వాధీనపరుచుకున్నారు. వాటి విషయమై బీసీ హాస్టల్ వార్డెన్ ను సిబ్బందిని విచారించగా ఎస్ ఓ పరిమళ వాటిని తమ వసతి గృహంలో ఉంచినట్లు పేర్కొన్నారు. తాను వస్తున్న విషయం తెలిసి ఎస్ఓ గైర్హాజరై ఉండవచ్చునని ఆమె ఎక్కడికి వెళ్లారో తమకు సమాచారం లేదని ఆయన పేర్కొన్నారు. విద్యార్థులను సిబ్బందిని వేరువేరుగా విచారించి వివరాలను నమోదు చేసుకున్నారు. విచారణలో కొన్ని అవకతవకలు జరిగినట్లు తమ దృష్టికి వచ్చిందని విచారణ నివేదికలను జిల్లా కలెక్టర్ కు అందజేస్తామని ఆయన వివరించారు.

## ఆపదలో ఉన్న పలు కుటుంబాలను పరామర్శించి ఆర్థిక సాయం చేసిన ముదునూరి





**ప్రత్తిపాడు,(అఖండభూమి న్యూస్ నవంబర్ 24):** నిరుపేదలకు అండగా ఎంఎంఆర్ ట్రస్ట్ ఉంటుందని ప్రతిపాడు నియోజకవర్గ వైసిపి నేత,నరసాపురం పార్లమెంట్ పరిశీలకుడు,ఎంఎంఆర్ ట్రస్ట్ చైర్మన్ ముదునూరి మురళీ కృష్ణం రాజు అన్నారు.సోమవారం ప్రతిపాడు మండలంలోని ధర్మవరం,ప్రత్తిపాడు గ్రామాల్లో పర్యటించిన పలు నిరుపేద కుటుంబాలకు ట్రస్ట్ నుండి ఆర్థిక సాయం అందించారు.ధర్మవరం గ్రామంలో బులిపే నూకరాజు తల్లి మణిమ్మ ఇటీవల కాలంలో అకాల మరణం చెందడంతో వారి కుటుంబాన్ని పరామర్శించి రూ. 5వేలు ఆర్థిక సాయం అందించారు.అలాగే నియోజకవర్గ కేంద్రం ప్రత్తిపాడులో గ్రామానికి చెందిన గనిశెట్టి తాతీలు ఇటీవల ఆనారోగ్యంతో గురయ్యారని తెలిసి వారి కుటుంబాన్ని పరామర్శించి రూ.5వేలు ఆర్థిక సాయం అందించారు. గ్రామానికి చెందిన దొండపాటి నాగబాబు చిన్న కుమారుడు అయ్యన్న అనారోగ్యంతో ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని వారి కుటుంబ సభ్యులను పరామర్శించిన మురళి రాజు ట్రస్ట్ నుండి రూ. 5వేలు ఆర్థిక సాయం అందించారు.గ్రామంలో గోరత లక్ష్మి ఇటీవల కాలంలో నలుగురు కొడుకులు మృతి చెందడంతో అనారోగ్యం బారినపడి ఇబ్బందులు ఎదుర్కొనడంతో వారి కుటుంబానికి ధైర్యం చెప్పి రూ.5 వేలు ఆర్థిక సాయం అందించారు. ఆపదలో ఉన్న ప్రతి కుటుంబాన్ని ఆదుకోవడంతోపాటు అండగా ఉంటానని భరోసా కల్పించారు.ఈ కార్యక్రమంలో ప్రత్తిపాడు ఎంపీపీ గోళ్ల కాంతి సుధాకర్,ఎంపీటీసీ భాస్కర్ రావు 10 వ వార్డ్ నెంబర్ తాళ్లపూడి బుజ్జి ,ఎంపీటీసీ నానిపల్లి చంటి,కోలా తాతబాబు,బొల్లు నాగేశ్వరరావు,యువ నాయకుడు యాళ్ల ఏసు బాబు,జువ్వల ముసలయ్య,రాపా అప్పన్న,బత్తిన సామ్యూల్,కులగపూడి బుల్లియ్య,కుడుముల శ్రీను నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## శ్రీశైలం దేవస్థానాన్ని దర్శించేందుకు వచ్చే భక్తులకు గమనిక మాకు డబ్బులు కొట్టమని ఎవరైనా అడిగితే వారిని నమ్మి మోసపోవద్దు శ్రీశైల దేవస్థానం హెచ్చరిక

**(శ్రీశైలం నవంబర్ 24 (అఖండ భూమి న్యూస్):** శ్రీశైలంలో దేవస్థానం వసతిని ముందస్తుగా రిజర్వు చేసుకునేందుకు మరియు ఆయా ఆర్జితసేవలను, దర్శనం టికెట్లను ముందస్తుగా పొందేందుకు భక్తులు రాష్ట్ర దేవదాయశాఖ లేదా దేవస్థానం అధికారిక వెబ్‌సైట్ ద్వారా మాత్రమే రిజిస్ట్రేషన్ చేయించుకోవాలని దేవస్థానం ధర్మకర్తల మండలి అధ్యక్షులు శ్రీపోతుగుంట రమేష్‌నాయుడు, దేవస్థానం కార్యనిర్వహణాధికారి యం.శ్రీనివాసరావు సంయుక్తంగా తెలియజేశారు. వసతిని ఆన్‌లైన్‌లో రిజర్వు చేసుకునేందుకు మరియు అన్ని ఆర్జితసేవా టికెట్లు, శ్రీస్వామివార్ల స్పర్శదర్శనం టికెట్లు, శీఘ్రదర్శనం, అతిశీఘ్రదర్శనం మొదలైన అన్నిటికెట్లను ఆన్‌లైన్‌లో పొందేందుకు భక్తులు రాష్ట్ర దేవదాయశాఖ అధికారిక వెబ్‌సైట్ www.aptemples.ap.gov.in లేదా దేవస్థానం



అధికారిక వెబ్‌సైట్ www.srisailadevasthanam.org లను మాత్రమే వినియోగించుకోవాలన్నారు. దేవదాయశాఖ లేదా దేవస్థాన అధికారిక వెబ్సైట్ల ద్వారా రిజిస్ట్రేషన్ పొందునప్పుడు ఫోన్పే ద్వారా లేదా గూగూల్ పే ద్వారా నగదు మొత్తము వ్యక్తి గత ఖాతాలోకి జమ చేయమని ఎవ్వరూ కూడా అడగడం జరగదని ధర్మకర్తల మండలి అధ్యక్షులు మరియు కార్యనిర్వహణాధికారి అన్నారు. కాబట్టి ఎవరైనా ఫోన్పే ద్వారా లేదా గూగూల్ పే ద్వారా నగదును తమ ఖాతాలో చెల్లించమని అడిగినప్పుడు దానిని సైబర్ మోసంగా గుర్తించవలసినదిగా కూడా వారు తెలియజేశ రూ ఈ విషయంలో భక్తులు అప్రమత్తంగా ఉండాలన్నారు. దేవస్థాన మరియు దేవదాయశాఖ వెబ్‌సైట్ కాకుండా భక్తులు ఇతర నకిలీ వెబ్‌సైట్లను నమ్మి మోసపోవద్దని వారు సూచించారు. సందేహ నివృత్తి కోసం భక్తులు దేవస్థానం సమాచార కేంద్ర ఫోన్ నంబర్లు 83339 01351 / 52 / 53 / లను సంప్రదించవచ్చునని వారు తెలియజేశారు

## భక్తులకు గుర్తుండిపోయేలా సేవలు అందించాలి

- రానున్న గోదావరి పుష్కరాలు సేవ చేసేందుకు మంచి అవకాశం
- ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్
- వేడుకగా శ్రీ ఉమా కోటిలింగేశ్వర స్వామి దేవస్థానం నూతన పాలక మండలి అభినందన సత్కరం





**రాజమహేంద్రవరం నవంబర్ 24 (అఖండ భూమి న్యూస్):** గోదావరి పుష్కరాలు వస్తున్న తరుణంలో శ్రీ ఉమా కోటిలింగేశ్వర స్వామి ఆలయం పాలకమండలి ప్రమాణస్వీకారం చేయడం అదృష్టంగా భావించాలని, భక్తులకు గుర్తుండిపోయేలాగా శాశ్వతమైన సేవలు అందించాలని రాజమహేంద్రవరం సిటీ ఎమ్మెల్యే శ్రీనివాసు(వాసు) సూచించారు. దక్షిణ కాశీగా పేరొందిన శ్రీ ఉమా కోటిలింగేశ్వర స్వామి ఆలయం పాలక మండలికి శనివారం అభినందన కార్యక్రమం ఘనంగా జరిగింది. ఈ సందర్భంగా జరిగిన సభలో ఆదిరెడ్డి శ్రీనివాసు మాట్లాడుతూ రాష్ట్రంలో మంగళగిరి తర్వాత రాజమహేంద్రవరం సిటీ నియోజవర్గంలో పూర్తిస్థాయిలో దేవాలయ కమిటీలు నియామకం జరిగిందన్నారు. సుమారు రూ.100 కోట్ల రూపాయల వ్యయంతో నగరంలో పలు అభివృద్ధి పనులు జరుగుతున్నాయని అన్నారు. వచ్చే పుష్కరాల నాటికి నగరాన్ని సుందరంగా పర్యావరణంగా, పర్యాటక ప్రాంతంగా అభివృద్ధి చేస్తామని అన్నారు. నగరంలో కొయ్యాల రమణను ప్రతిపక్ష వైసిపి పార్టీ నాయకులు రాజకీయంగా ఎన్నో ఇబ్బందులకు గురి చేశారని వాటి అన్నిటిని తట్టుకొని కూటమి పార్టీల విజయానికి ఆయన ఎంతో కష్టపడ్డారని ఆయన సేవలను ఎమ్మెల్యే ఆదిరెడ్డి వాసు గుర్తు చేశారు. కూటమి పార్టీల మిత్ర ధర్మాన్ని పాటిస్తూ అన్ని పార్టీలలోని సభ్యులకు దేవాలయ పాలకమండలి కమిటీల్లో స్థానం కల్పిస్తూ గౌరవం ఇస్తున్నామన్నారు. పాలకమండలి చైర్మన్ కొయ్యల రమణ మాట్లాడుతూ ప్రాచీనమైన, చారిత్రకమైన ఆలయానికి చైర్మన్ గా నియమితులు కావడం తన పూర్వజన్మ సుకృతం అన్నారు. తనకు అప్పగించిన బాధ్యతతో భక్తులకు విశ్వాసం చూరకొనేలాగా సేవలందిస్తానన్నారు. అనంతరం పాలకమండలి చైర్మన్, సభ్యులను పెద్ద ఎత్తున ఘనంగా సత్కరించి, అభినందనలు తెలిపారు. టీడీపీ నగర అధ్యక్షులు మజ్జి రాంబాబు అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్సీ ఆదిరెడ్డి అప్పారావు, నగర తొలి మహిళ మేయర్ ఆదిరెడ్డి వీర రాఘవమ్మ, కూటమి నాయకులు కాశీ నవీన్ కుమార్, వర్రే శ్రీనివాసరావు, అత్తి సత్యనారాయణ, వై శ్రీనివాసు, నందివాడ దినేష్, ఉప్పులూరి జానకి రామయ్య, మొకమాటి సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

## ధాన్యం సేకరణపై పౌర సరఫరాల శాఖ పని తీరుపై సమీక్ష



- రాష్ట్ర ప్రభుత్వం ధాన్యం కొనుగోలు చేసే సమయంలో తీసుకుంటున్న సానుకూల ఫలితాలు ప్రజల్లోకి తీసుకుని వెళ్ళాలి
- గన్ని బ్యాగులు విషయంలో ఫిర్యాదు లు లేకుండా క్షేత్ర స్థాయిలో పరిశీలనా, పర్యటనలు చెయ్యాలి
- జిల్లా స్థాయి సమీక్ష లో మంత్రుల స్పష్టమైన దిశానిర్దేశం





**రాజమహేంద్రవరం నవంబర్ 24 (అఖండ భూమి న్యూస్):** వాతావరణ మార్పులు నేపథ్యంలో నవంబర్ 27 నాటికి అదనపు వాహనాలు సిద్ధం చేసుకోవాలి టీం తూర్పు గోదావరి జిల్లా పనితీరు అభినందనీయం రాష్ట్ర పౌర సరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ జిల్లాకి చెందిన లక్ష్యాల్ని 4 లక్షల మెట్రిక్ టన్నుల పెంచడం పట్ల మంత్రి నాదెండ్ల మనోహర్ కు ప్రత్యేకంగా కృతజ్ఞతలు మంత్రి కందుల దుర్గేష్ సోమవారం సాయంత్రం రాజమహేంద్రవరం కలెక్టరేట్‌లో ఖరీఫ్ 2025%-%26 ధాన్యం సేకరణ, పౌర సరఫరాల శాఖ పనితీరుపై రాష్ట్ర పౌర సరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్, రాష్ట్ర పర్యాటక%-%సాంస్కృతిక శాఖ మంత్రి కందుల దుర్గేష్ అధ్యక్షతన జిల్లా స్థాయి సమీక్ష సమావేశం జరిగింది. ఈ సమావేశం యొక్క ప్రధాన ఉద్దేశ్యం ధాన్యం కొనుగోలు ప్రక్రియను వేగవంతం చేయడం, రైతులకు 24 గంటల్లో చెల్లింపులు జరిగేలా పటిష్టమైన వ్యవస్థను అమలు చేయడం, వాతావరణ మార్పుల నేపథ్యంలో ముందస్తు చర్యలను మరింత బలపరచడం. ఈ సమీక్షా సమావేశం రాజమహేంద్రవరం కలెక్టరేట్ మీటింగ్ హాల్‌లో జరిగింది. జిల్లా లోపలి ధాన్యం కొనుగోలు కేంద్రాలు, రవాణా సౌకర్యాలు, గన్ని సంచుల అందుబాటు, వాహనాల ముందస్తు కేటాయింపు, స్మార్ట్ కార్డు పంపిణీ వంటి అంశాలపై మండలాల వారీగా సమగ్ర సమీక్ష నిర్వహించబడింది. జాయింట్ కలెక్టర్ వై. మేఘా స్వరూప్ జిల్లా మొత్తానికి సంబంధించిన కొనుగోలు గణాంకాలు, వాహనాల కదలిక, గోనె సంచుల నిల్వలు, రైతులకు చెల్లింపుల స్థితిపై వివరాలు తెలియజేశారు. మంత్రి నాదెండ్ల మనోహర్ మాట్లాడుతూ%ౌ% ధాన్యం కొనుగోలు అనంతరం 24 గంటలకు మించి చెల్లింపులు జరగకూడదని, ఆలస్యం జరిగిన ప్రతి సందర్భానికీ సంబంధిత అధికారులే వ్యక్తిగత బాధ్యత వహించాల్సి ఉంటుందని స్పష్టం చేశారు. జిల్లాలో 2,237 రవాణా వాహనాలు సిద్ధంగా ఉండటం అభినందనీయమని, రాబోయే మూడు రోజుల వాతావరణ సూచనల నేపథ్యంలో రవాణా, కొలతల, నిల్వల విషయంలో పూర్తి అప్రమత్తత అవసరమని తెలిపారు. స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీలో జిల్లా 94.79 శాతం పూర్తి చేసి ముందంజలో ఉందని, మిగిలిన కార్డులు 'మన మిత్ర' వాట్సాప్ గవర్నెన్స్ ద్వారా అందచేసేలా చర్యలు తీసుకోవాలని మంత్రి సూచించారు. రాష్ట్ర ప్రభుత్వం 6.54 కోట్ల గోని సంచులను అందుబాటులో ఉంచడం, గత సంవత్సరాల కంటే రెండున్నర రెట్లు సన్నద్ధతను ప్రతిబింబిస్తున్నదని పేర్కొన్నారు. రైతుల పంట రోడ్లపై ఎక్కడ నిల్వగా కనిపించినా అధికారులు వెంటనే స్పందించి సమస్యను పరిష్కరించాలని ఆదేశించారు. రైతు ల నుంచి ధాన్యం కొనుగోలు విషయంలో ఎటువంటి లక్ష్యం లేదని, రైతులు పండించిన పంట ను పూర్తి స్థాయిలో కొనుగోలు చేయాలని రాష్ట్ర ప్రభుత్వం ఇప్పటికే ఆదేశాలు ఇవ్వడం జరిగిందన్నారు. ఈ సందర్భంగా రైతుల్లో అభద్రతా భావం లేకుండా చూడాలని కోరారు. కొంత మంది దళారులు ,మధ్యవర్తులు రైతుల ను మభ్యపెట్టి వాతావరణ మార్పులు నేపథ్యంలో తక్కువ ధరకు ధ్యానం చేయాలని చూస్తున్నారు, ఈ సందర్భంగా వారు రూ 400 ల వరకు నష్టం సంభవించే అవకాశం ఉంటుందని తెలిపారు. మనం రైతుల నుంచి ధాన్యం కొనుగోలు చేస్తామని తెలియ జేయడం ద్వారా అండగా భద్రత కల్పించాలనే ప్రభుత్వ ఉద్దేశ్యం రైతులకి అవగాహనా కల్పించడం ముఖ్యం అని పేర్కొన్నారు.. రాష్ట్ర మంత్రి కందుల దుర్గేష్ మాట్లాడుతూ%ౌ% వ్యవసాయ ఆధారిత జిల్లాగా తూర్పు గోదావరి పెద్ద ఒత్తిడిని ఎదుర్కోవాల్సి వచ్చిన ప్పటికీ, ప్రభుత్వ మద్దతుతో ధాన్యం సేకరణ సాగుతున్న విధానం ప్రశంసనీయమన్నారు. గత సంవత్సరం తో పోలిస్తే ఈ సంవత్సరం సేకరణ లక్ష్యాన్ని 2.56 లక్షల మెట్రిక్ టన్నుల నుంచి 4 లక్షల మెట్రిక్ టన్నులకు పెంచడం పట్ల కృతజ్ఞతలు తెలిపారు. రైతులకు అందించే టార్పాలిన్లు, గోనె సంచుల నాణ్యతపై వచ్చిన ఫిర్యాదులను త్వరితగతిన పరిష్కరించాలని సూచించారు. బిజినెస్ అవర్స్‌లో కొనుగోలు చేసిన ధాన్యానికి అదే రోజు రైతుల ఖాతాల్లో డబ్బులు జమ కావడం పట్ల సంతోషం వ్యక్తం చేస్తూ, పౌర సరఫరాల శాఖలో జరుగుతున్న సంస్కరణలు రైతులకు విశ్వాసాన్ని పెంచుతున్నాయన్నారు. తేమ శాతం, దళారీ వ్యవహారాలు, మిల్లర్ల కొనుగోలు పారదర్శకతపై ప్రత్యేక దృష్టి పెట్టాలని విజ్ఞప్తి చేశారు. జిల్లా కలెక్టర్ కీర్తి చేకూరి మాట్లాడుతూ%ౌ% ప్రభుత్వ ఆదేశాల మేరకు శాఖల మధ్య సమన్వయం బలోపేతం చేయడం వల్ల ధాన్యం సేకరణ కార్యక్రమం విజయవంతంగా కొనసాగుతోందని తెలిపారు. మండలాల్లో అధికారులు నిత్యం పర్యవేక్షణ నిర్వహిస్తున్నారని, రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అన్ని చర్యలు తీసుకుంటున్నామని చెప్పారు. వర్ష సూచనల నేపథ్యంలో రవాణా, నిల్వ, గోనె సంచుల పంపిణీ, మిల్లర్ల సన్నద్ధతపై ప్రత్యేక మానిటరింగ్ ఏర్పాటు చేసినట్టు వివరించారు. జాయింట్ కలెక్టర్ వై. మేఘా స్వరూప్ జిల్లా వారీ గణాంకాలను సమావేశంలో వివరించారు. మొత్తం %జు%-క్రాప్ నమోదు, సాధ్యమైన ఉత్పత్తి, సేకరణ లక్ష్యాలు, ఇప్పటి వరకు సేకరించిన పరిమాణం, %ఖీూ%ల జెనరేషన్, చెల్లింపుల స్థితి, %జూజ%లకు చేరిన ధాన్యం, వాహనాల కదలిక, గన్ని సంచుల నిల్వలు తదితర అంశాలపై విపులంగా నివేదిక సమర్పించారు. జిల్లా మొత్తం ఒకే విధమైన క్లస్టర్ మోడల్‌లో పనిచేసేలా డిజిటల్ మానిటరింగ్‌ను పెంచుతున్నట్టు తెలిపారు. ఈ సమావేశంలో డి ఆర్వో టి సీతారామ మూర్తి, ఆర్డీవోలు ఆర్. కృష్ణనాయక్, రాణి సుస్మిత, జిల్లా మేనేజర్ (%జూ%) బి. గణేష్ కుమార్, డీఎస్వో వి. పార్వతి, జిల్లా వ్యవసాయ అధికారి ఎస్. మాధవరావు, జిల్లా రవాణా అధికారి ఆర్. సురేష్, జిల్లా సహకార అధికారి ఎమ్ వెంకట రమణ, మార్కెటింగ్ అధికారి ఎమ్ సునీల్ వినయ్ లు పాల్గొన్నారు.

## శ్రీశైల దేవస్థానం గో సంరక్షణ పథకానికి విరాళం



**(శ్రీశైలం నవంబర్ 24 (అఖండ భూమి న్యూస్):** శ్రీశైలం దేవస్థానం గో సంరక్షణ పథకానికిబైరెడ్డి సుభాష్‌రెడ్డి, కర్నూలు వారు గో సంరక్షణ పథకానికి విరాళం రూ. 1,00,008 /-లను అందజేశారు. ఈ మొత్తాన్ని పర్యవేక్షకులు కె. అయ్యన్నకు అందజేయడం జరిగింది. దాతకు తగు రశీదు, ప్రసాదాలు, శేషవస్త్రం అందజేయబడ్డాయి.

## కొమరోలు విలేజ్ లో సార్స్ ఆధ్వర్యంలో పరిశుభ్రతపై అవగాహన కార్యక్రమం



**యర్రగొండపాలెం నవంబర్ 24 (అఖండ భూమి న్యూస్):** వ్యక్తిగత పరిశుభ్రతకు కావలసిన కొన్ని వస్తువులు స్కూల్లోని గిరిజన చిన్నారులకు ఇవ్వడం జరిగింది. పేస్టులు, బ్రెష్ లు, షాంపూలు, స్నానం సబ్బులు, బట్టల సబ్బులు, కొబ్బరి నూనె, అద్దం, దువ్వేనా, పౌడర్, నీల్స్ కట్టర్, సేఫ్టీఫిన్స్, వాటర్ బాటిల్, అందించారు. ఈ కార్యక్రమంలో లో సచివాలయం సిబ్బంది పాల్గొన్నారు. టిడిపి నాయకులు కుడుముల కొండలు పాల్గొన్నారు.

## డిసెంబర్ 3న జరిగే సిఐటియు జిల్లా మూడో మహాసభలను విజయవంతం చేయండి...

సిఐటియు జిల్లా కార్యదర్శి చంద్రశేఖర్..



**కామారెడ్డి జిల్లా ప్రతినిధి నవంబర్ 24 (అఖండ భూమి న్యూస్):** కామారెడ్డి జిల్లా కేంద్రంలో డిసెంబర్ 3న జరిగే సిఐటియు మూడో జిల్లా మహాసభలను విజయవంతం చేయాలని ఈ సభలకు జిల్లా నలుమూలల నుండి కార్మికులు అధిక సంఖ్యలో పాల్గొనాలని సిఐటియు జిల్లా కార్యదర్శి చంద్రశేఖర్ పిలుపునిచ్చారు. ఈ మహాసభల్లో గత కార్యక్రమాలను సమీక్షించుకుని రానున్న కాలంలో జరిగే ఉద్యమ రూపాన్ని నిర్మించుకునేందుకు ఈ మహాసభలో చర్చిస్తామన్నారు. ఇప్పటికే కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు కార్మికులను , కాంట్రాక్టు ఉద్యోగులను రోడ్డున పడేసే చర్యలకు పాల్పడుతునాయని అన్నారు. లికార్మికులు తమ హక్కుల సాధన కోసం సమస్యల పరిష్కారం కోసం సంఘం ఏర్పాటు చేసుకొని సమ్మెలు, ధర్నాలు, పోరాటాలు, నిరసనలు వ్యక్తం చేసే హక్కు తొలగిస్తూ కేంద్ర ప్రభుత్వం నూతన లేబర్ కోర్టులను కొత్త చట్టాలను తీసుకువచ్చిందని అన్నారు. కార్మికులు పోరాడి ప్రాణాలర్పించి తీసుకొచ్చిన పని గంటల విధానాన్ని తొలగిస్తూ దేశంలో ఉన్న లక్షలాది మంది కార్మికులను పొట్టలు కొట్టే పని బిజెపి ప్రభుత్వం చేస్తుందని అన్నారు. అందుకే ఈ విధానాలను ప్రతిఘటించే అవసరం ఉందన్నారు. జిల్లాలో ఉన్న కార్మికులు పెద్ద సంఖ్యలో హాజరై తమ నిరసనను వ్యక్తం చేస్తూ ఈ మహాసభలను జయప్రదం చేయాలని కోరుతున్నామని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా నాయకులు ముదాం అరుణ్ కుమార్, రాజనర్సు, తదితరులు పాల్గొన్నారు.

# ఇద్దరు కానిస్టేబుల్ కుటుంబాలకు ఎస్బిఐ పోలీస్ సాలరీ కింద 1 కోటి ఇన్సూరెన్స్ చెక్కులు అందించిన ఎస్పీ...

**కామారెడ్డి జిల్లా ప్రతినిధి నవంబర్ 24 (అఖండ భూమి న్యూస్):** విధి నిర్వహణలో రోడ్డు ప్రమాదాల్లో ప్రాణాలు కోల్పోయిన ఇద్దరు కానిస్టేబుల్ల కుటుంబాలకు ఎస్బిఐ పోలీస్ సాలరీ ప్యాకేజ్ కింద ఒక్కో కుటుంబానికి ?1 కోటి ఇన్సూరెన్స్ చెక్కులను అందజేసిన జిల్లా ఎస్పీ యం. రాజేష్ చంద్ర ఎస్బిఐ రీజినల్ మేనేజర్లు సోమవారం అందజేశారు. పోలీస్ శాఖ ప్రజల రక్షణ కోసం ప్రాణత్యాగం చేసిన కుటుంబాలకు అండగా ఉంటుందని అన్నారు. ఈ సంవత్సరం జరిగిన రెండు దుర్ఘటనల్లో ప్రాణాలు కోల్పోయిన పోలీసు సిబ్బంది కుటుంబాలకు కోటి రూపాయల ఇన్సూరెన్స్ ప్రయోజనాలను అందజేశారు. విధి నిర్వహణలో మార్చి నెలలో గాంధారి పోలీస్ స్టేషన్‌కు చెందిన కానిస్టేబుల్ వడ్ల రవికుమార్ రాత్రి విధుల్లో ఉండగా జరిగిన రోడ్డు ప్రమాదంలో మరణించినాడు. అదే విధంగా ఏప్రిల్ నెలలో పిట్లం పోలీస్ స్టేషన్‌కు చెందిన కానిస్టేబుల్ కె. భూచ్చయ్య చారి రోడ్డు ప్రమాదంలో ప్రాణాలు కోల్పోయారు. స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా పోలీస్ సాలరీ ప్యాకేజ్ స్కీమ్ కింద ప్రతి కుటుంబానికి ?1 కోటి చొప్పున ఇన్సూరెన్స్ చెక్కులను జిల్లా ఎస్పీ యం. రాజేష్ చంద్ర ఐపీఎస్ ఎస్బిఐ రీజినల్ మేనేజర్ వారి బృందంతో కలిసి జిల్లా పోలీస్ కార్యాలయంలో అందజేశారు. జిల్లా ఎస్పీ యం. రాజేష్ చంద్ర ఈ సందర్భంగా మాట్లాడుతూ. జిల్లా ఎస్పీ శ్రీ యం. రాజేష్ చంద్ర ఐపీఎస్ పోలీస్ సిబ్బంది తమ శాలరీ ఖాతాలను పోలీస్ సాలరీ ప్యాకేజ్‌లోకి మార్చుకోవడం ఎంతో అవసరమని సూచించారు. అనుకోని ఘటనల సమయంలో కుటుంబాలకు ఆర్థిక భరోసా అందించేందుకు ఈ ప్యాకేజ్ ఎంతగానో సహాయపడుతుందని పేర్కొన్నారు. అలాగే, ఇన్సూరెన్స్ రూపంలో లభించే మొత్తాన్ని పిల్లల భవిష్యత్తు విద్యా అవసరాలు మరియు కుటుంబ అవసరాల కోసం సమర్థవంతంగా వినియోగించుకోవాలని కుటుంబ సభ్యులకు సూచించారు. విధి నిర్వహణలో ప్రజల రక్షణ కోసం ప్రాణాలను పణంగా పెట్టి సేవచేసిన కానిస్టేబుల్లు స్వర్గీయ రవికుమార్ ,భూచ్చయ్య చారి సేవలను స్మరించుకుంటూ, వారి కుటుంబాల భవిష్యత్తు భద్రత కోసం వారి కుటుంబాలకు పోలీస్ శాఖ అన్ని విధాలుగా అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. కేవలం రెండు నెలల్లోనే రవికుమార్ ,భార్య సౌఖ్య గారిని డిపిఓలో జూనియర్ అసిస్టెంట్‌గా నియమించినట్లు జిల్లా ఎస్పీ వెల్లడించారు. అలాగే, స్వర్గీయ రవికుమార్ గారి భార్య సౌఖ్య గారు మరియు బుచ్చయ్య చారి గారి భార్య రుక్మిణి ఎస్బిఐ బ్యాంక్ ద్వారా తమ కుటుంబాలకు అందిన ఆర్థిక సహాయానికి జిల్లా ఎస్పీ కి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు ఎస్పీ కె. నరసింహ రెడ్డి గారు, ఎస్బిఐ బ్యాంకు అధికారులు, జిల్లా పోలీసు కార్యాలయ అడ్మినిస్ట్రేటివ్ అధికారి కే. లింగనాయక్ , సూపరింటెండెంట్ ఎస్.కే. జమీల్ అలీ , స్పెషల్ బ్రాంచ్ ఇన్స్పెక్టర్ మధుసూదన్, జూనియర్ అసిస్టెంట్ అపూర్వ పాల్గొన్నారు.




# ప్రమాదకరంగా ఉన్న విద్యుత్ సమస్యలను పరిష్కరించాలి




- సిపిఐఎం పట్టణ కార్యదర్శి గడ్డం స్వామి
- డబుల్ బెడ్ రూమ్ ఇండ్లకు ఉచిత విద్యుత్ అందించాలి
- సిపిఐ ఎం పట్టణ కార్యదర్శి వర్గ సభ్యులు ఎర్రం శెట్టి వెంకట రామారావు
- సిపిఐఎం ఆధ్వర్యంలో విద్యుత్ శాఖ కార్యాలయం ముందు ఆందోళన వినతిపత్రం

**భద్రాచలం, నవంబర్ 24 (అఖండ భూమి న్యూస్):** భద్రాచలం పట్టణ వ్యాప్తంగా ప్రమాదకరంగా ఉన్న ట్రాన్స్‌ఫార్మర్లను తొలగించాలని శిధిలావస్థకు చేరిపై వంగిపోయి విరిగిపోవటానికి సిద్ధంగా ఉన్న విద్యుత్ స్తంభాలను మార్చాలని వెంటనే విద్యుత్ శాఖ అధికారులు నివాస ప్రాంతాలలో పర్యటించి ప్రమాదకరంగా ఉన్న విద్యుత్ సమస్యలను పరిష్కరించాలని సిపిఐ ఎం భద్రాచలం పట్టణ కార్యదర్శి గడ్డం స్వామి డిమాండ్ చేశారు. సోమవారం సిపిఐ ఎం పట్టణ కమిటీ ఆధ్వర్యంలో విద్యుత్ శాఖ కార్యాలయం ముందు ఆందోళన నిర్వహించి టెక్నికల్ ఏఈ రోహిణి కి వినతి పత్రాన్ని అందించారు. ఈ సందర్భంగా గడ్డం స్వామి మాట్లాడుతూ... అశోక్ నగర్ కొత్త కాలనీలో కేవలం నాలుగడుగుల ఎత్తులోనే విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్ ఉండటం వల్ల గేదెలు విద్యుత్ ప్రమాదం గురై మరణిస్తున్నాయని చిన్నపిల్లలకు సైతం అందే ఎత్తులో ఉండటంతో స్థానికులు భయభ్రాంతులకు గురవుతున్నారని అన్నారు. ట్రాన్స్‌ఫార్మర్‌ని ఎత్తు పెంచాలని ఎన్నిసార్లు అధికారుల దృష్టికి తీసుకెళ్లి స్పందించడం లేదని ఆరోపించారు.అంతేకాకుండా కొత్త కాలనీలో 30 సంవత్సరాల క్రితం వేసిన విద్యుత్ స్తంభాలు ఒరిగిపోయి విరిగిపోవటానికి సిద్ధంగా ఉన్నాయని వాటి స్థానంలో కొత్త స్తంభాలు వేయాలని డిమాండ్ చేశారు.రాజుపేట కాలనీలో ఇండ్ల మీద నుండి విద్యుత్ లైన్ లు ఉండటం కరెంటు పోల్ ఇరిగిపోవటం వంటి సమస్యలు ప్రజల్ని వేధిస్తున్నాయని వెంటనే విద్యుత్ శాఖ అధికారులు రాజుపేట కాలనీలో పర్యటించి ప్రమాదకరంగా ఉన్న విద్యుత్ సమస్యలను పరిష్కరించాలని కోరారు. ప్రతి సోమవారం విద్యుత్ వినియోగదారుల సమస్యలపై ప్రజా దర్బార్ నిర్వహిస్తున్నామని గొప్పలు చెప్పుకునే విద్యుత్ శాఖ అధికారులు 12 గంటల అవుతున్న ఒక అధికారి కూడా అందుబాటులో లేదని ప్రజాపాలనంటే ఇదేనా అని గడ్డం స్వామి ప్రశ్నించారు.

- డబుల్ బెడ్ రూమ్ ఇండ్లకు ఉచిత విద్యుత్ అందించాలి
- సిపిఐ ఎం పట్టణ కార్యదర్శి వర్గ సభ్యులు ఎర్రం శెట్టి వెంకట రామారావు

ప్రభుత్వం నిరుపేదలుగా గుర్తించిన వారికి డబుల్ బెడ్ రూములు ఇచ్చి విద్యుత్ బిల్లులు మాత్రం రెండు మూడు వేల రూపాయలు వసూలు చేయటం దుర్మార్గమని డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల లబ్ధిదారులకు ఉచిత అందించాలని సిపిఐఎం భద్రాచలం పట్టణ కార్యదర్శి వర్గ సభ్యులు ఎర్రంశెట్టి వెంకట రామారావు డిమాండ్ చేశారు.కరకట్ట పరిసర ప్రాంతాలలో పూరి గుడిసెల్లో జీవిస్తున్న నిరుపేదలకు ముంపు పేరుతో తమ ఇళ్లను తీసుకొని డబుల్ బెడ్ రూమ్ ఇళ్లు కేటాయించిన ప్రభుత్వ అధికారులు విద్యుత్ బిల్లులు మాత్రం వేల రూపాయలు వసూలు చేస్తున్నారని అన్నారు.విద్యుత్ బిల్లులు సైతం లబ్దిదారుల పేరు మీద రావడం లేదని ఐటీడీఏ ప్రాజెక్ట్ అధికారి పేరు మీద రావటం ఏమిటని ఆయన ప్రశ్నించారు.వెంటనే లబ్దిదారుల పేరు మీద విద్యుత్ బిల్లులు ఇవ్వాలని ప్రతి ఒక్కరికి ఉచిత విద్యుత్ అందించాలని కోరారు. భూపతి రావు కాలనీలో ఇందిరమ్మ ఇల్లు నిర్మించుకుంటున్న నిరుపేద మహిళ ఇంటికి విద్యుత్ లైన్లు అడ్డుగా ఉంటే తొలగించమని ఎన్నిసార్లు అభ్యర్థించిన అధికారి స్పందించడం లేదని ఆ కారణంతో పేదింటి మహిళ ఇందిరమ్మ ఇల్లు పూర్తి చేసుకోకుండా నిలిచిపోయే పరిస్థితి ఏర్పడుతుందని అన్నారు. వెంటనే ఇండ్ల మీద నుంచి ఉన్న విద్యుత్ లైను తొలగించాలని లేని పక్షంలో పార్టీ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున పోరాటాలు చేస్తామని హెచ్చరించారు.ప్రజా దర్బార్ నిర్వహిస్తున్నామని గొప్పలు చెప్పుకునే విద్యుత్ శాఖ అధికారులు చిత్తశుద్ధితో ప్రజా సమస్యలు పరిష్కరించాలని వెంకట్రామారావు కోరారు.ఈ కార్యక్రమంలో పార్టీ పట్టణ కార్యదర్శి వర్గ సభ్యులు పొలిశెట్టి సంతోష్ కుమార్,పట్టణ కమిటీ సభ్యులు నాదెళ్ల లీలావతి,జీవనజ్యోతి,కనక శ్రీ శాఖ కార్యదర్శి గోవర్ధన రుక్మిణి, చెన్నూరు వెంకటరమణ,నాయకులు హైమావతి,లంబురమణ లో,కాకా రమణ తదితరులు పాల్గొన్నారు.

# కాసేపు స్నేహితునితో ఎమ్మెల్యే

-ఎమ్మెల్యేను ఆహ్వానించిన వివేక్..



**నిజామాబాద్ జిల్లా ప్రతినిధి మనోహార్ నవంబర్ 24 (అఖండ భూమి న్యూస్):** ఆర్మూర్, చిన్ననాటి స్నేహితుడు వివేకానంద్ ఎమ్మెల్యే పైడి రాకేష్ రెడ్డి ని సాధారణంగా ఆహ్వానించగా ఆహ్వానం మేరకు ఎమ్మెల్యే కాదనకుండా వివేకానంద్ హార్డ్వేర్ దర్శన్ షాప్ కు వెళ్లి కలిశారు. కాసేపు ఇద్దరు స్నేహితులు ముచ్చటించారు. చదువుకున్న నాటి చిలిపి అల్లర్లను గుర్తుచేసుకొని నవ్వుకున్నారు. ఎమ్మెల్యే హోదాలో ఉండి పిలవగానే రావడంతో వివేకానంద్ ఎంతో సంతోషాన్ని వ్యక్తం చేశారు. ఎమ్మెల్యే వెంట కలిగోట గంగాధర్, సుంకరి రంగన్న తదితరులు ఉన్నారు.

# కల్లు అక్రమ రవాణా కేసులో ఇద్దరికీ ఒక్కోకరికి 5,000 రూపాయల జరిమానా విధింపు

- మద్నూర్ పోలీసుల దర్యాప్తుతో కల్లు అక్రమ రవాణా కేసు రుజువు.
- జిల్లా ఎస్పీ యం.రాజేష్ చంద్ర వెల్లడి



**కామారెడ్డి జిల్లా ప్రతినిధి నవంబర్ 24 (అఖండ భూమి న్యూస్):** విశ్వసనీయ సమాచారం మేరకు వారం రోజుల క్రితం ఎం హెచ్ 26 టి 8149 నంబరు గల ఆటోలో ఇద్దరు వ్యక్తులు సలాబత్‌పూర్ నుండి డెగ్లూర్ వైపు అనుమతి లేకుండా కల్లు ప్యాకెట్లను రవాణా చేస్తున్నారని తెలిసి, మద్నూర్ ఎస్ హెచ్ ఓ , సిబ్బంది వెంటనే సలాబత్‌పూర్‌లోని తుల్జాభా మెకానిక్ షెడ్ వద్ద ఆటోను ఆపి తనిఖీ చేయగా, గన్నీ బ్యాగుల్లో పదులుగా కల్లు ప్యాకెట్లు ఉన్నట్లు గుర్తించారు. వీరిని విచారణ జరిపి, అమ్మకం లేదా నిల్వకు అవసరమైన చెల్లుబాటు అయ్యే అనుమతులు ఏవీ చూపించలేకపోవడంతో మద్నూర్ పోలీస్ స్టేషన్‌లో సూమోటో కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు. పరిశోధనలో భాగంగా గ్రామస్తులను విచారించి %ా%-1: ఆటో డ్రైవర్ బందర్వార్ మొగులాజీ తండ్రి, హాల్లాజీ, డెగ్లూర్, %ా%-2: నిమ్మల్వార్ సంజయ్ తండ్రి, హన్మంత్ రావు, డెగ్లూర్, వీరిని నేరస్తులుగా గుర్తించి అరెస్టు చేయడం జరిగింది. ఇట్టి విషయములో నిందితులపై కోర్టులో అభియోగ పత్రం వేయడం జరిగింది. కేసులో సాక్షులను విచారించి, సాక్ష్యాధారాలను పరిశీలించి కేసు రుజువు కావడం జరిగినదని బిచ్కుంద జ్యుడీషియల్ ఫస్ట్ క్లాస్ మెజిస్ట్రేట్ జె. వినీల్ కుమార్ నిందితులకు ఒక్కొక్కరికి 5,000 రూపాయల జరిమానా విధిస్తూ తీర్పు ఇవ్వడం జరిగింది. పోలీస్ తరఫున వాదన వినిపించిన అడిషనల్ పబ్లిక్ ప్రాసిక్యూటర్ రాజేష్ గౌడ్, ఈ కేసును సరియైన పద్ధతిలో విచారణ చేసిన మద్నూర్ ఎస్‌హెచ్‌ఓ యం. కాశీనాథ్, ప్రస్తుత ఎస్‌హెచ్‌ఓ విజయ్ కొండ, కోర్టు లైజనింగ్ ఆఫీసర్ ఏఎస్ఐ రామేశ్వర్ రెడ్డి, సీడీఓ కె. ఓంకార్ గార్లను జిల్లా ఎస్పీ అభినందించడం జరిగింది.

# గంగా పుత్రుల అభ్యున్నతికి కృషి చేస్తున్నాం

- -గుండ్ల చెరువులో చేప పిల్లలను వదిలిన ఎమ్మెల్యే పైడి..
- -చెరువు నీళ్లు కలుషితం కాకుండా చూడండి..
- -అధికారులకు ఎమ్మెల్యే ఆదేశం..



**నిజామాబాద్ జిల్లా ప్రతినిధి మనోహార్ నవంబర్ 24 (అఖండ భూమి న్యూస్):** ఆర్మూర్, గంగపుత్రుల అభ్యున్నతికి కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు 100 శాతం సబ్సిడీపై చేప పిల్లలను పంపిణీ చేస్తుందని ఎమ్మెల్యే పైడి రాకేష్ రెడ్డి అన్నారు. పట్టణంలోని గుండ్ల చెరువులో సోమవారం ఎమ్మెల్యే చేతుల మీదుగా చేప పిల్లలను వదిలారు. గతంలో గంగా పుత్రులకు టు వీలర్ వాహనాలు పంపిణీ చేసిందని గుర్తు చేశారు. గంగా పుత్రులు చెరువుల కబ్జా కాకుండా చూసుకోవాలని, చెరువులు గంగా పుత్రులకే కాకుండా అన్ని వర్గాల వారికి ఉపయోగపడతాయన్నారు. చెరువు నీళ్లు కలుషితం కాకుండా చూడాలని అధికారులను ఆదేశించారు. ఎమ్మెల్యే వెంట బిజెపి పట్టణ అధ్యక్షుడు మందుల బాలు, పోల్కం వేణు, కలిగోట గంగాధర్, భరత్, ఉదయ్ గౌడ్ తదితరులు ఉన్నారు.

# నోటీసులు సరే-చర్యలు ఏవి

-టౌన్ ప్లానింగ్ అధికారుల నిర్వాకం..



**నిజామాబాద్ జిల్లా ప్రతినిధి మనోహార్ నవంబర్ 24 (అఖండ భూమి న్యూస్):** ఆర్మూర్, పట్టణం పెర్కిట్ 20వ వార్డు క్లాసిక్ ఫంక్షన్ హాల్ ప్రక్కన అనుమతికి విరుద్ధంగా నిర్మించిన భవనానికి మున్సిపల్ టౌన్ ప్లానింగ్ అధికారులు నోటీసులు జారీ చేసి నెల రోజులు గడిచిన టౌన్ ప్లానింగ్ అధికారులు చర్యలు చే పట్టకపోవడం ఆశ్చర్యాన్ని కలిగిస్తుంది. మహమ్మద్ సలావుద్దీన్ అనే వ్యక్తి మున్సిపల్ అనుమతికి విరుద్ధంగా భవనాన్ని, సెట్ బ్యాక్ లేకుండానే మూడు మడిగలను నిర్మించారు. ఇంటి నిర్మాణానికి అనుమతి తీసుకొని అనుమతికి విరుద్ధంగా మడిగెలు నిర్మించడంతోపాటు సెట్ బ్యాక్ లేకపోవడంతో మున్సిపల్ టౌన్ ప్లానింగ్ అధికారులు పరిశీలించి గత నెల 20వ తేదీన నోటీసు జారీ చేశారు. నోటీసు జారీ చేసి నెల రోజులు గడుస్తున్న ఇప్పటివరకు ఎలాంటి చర్యలు చేపట్టలేదు. కేవలం అనుమతికి విరుద్ధంగా భవనాన్ని నిర్మించిన యజమానికి నోటీసు జారీ చేసి అధికారులు చేతులు దులుపుకున్నారనే విమర్శలు వస్తున్నాయి. ఇప్పటికైనా మున్సిపల్ అధికారులు స్పందించి అనుమతికి విరుద్ధంగా నిర్మించిన భవనంపై చర్యలు చేపట్టాలని కాలనీవాసులు, ప్రజలు కోరుతున్నారు.

# నూతన సీజేఐగా జస్టిస్ సూర్యకాంత్...



ప్రమాణస్వీకారం.

**కామారెడ్డి జిల్లా ప్రతినిధి నవంబర్ 24 (అఖండ భూమి న్యూస్):** 24వ తేదీతో సీజేఐ జస్టిస్ గవాయ్ పదవీకాలం ముగుస్తుండటం తో సుప్రీంకోర్టు నూతన చీఫ్ జస్టిస్ గా బాధ్యతలు చేపట్టబోతున్న తొలి హర్యానా వాసి జస్టిస్ సూర్యకాంత్. 2027 ఫిబ్రవరి 9 వరకు సీజేఐగా జస్టిస్ సూర్యకాంత్ ఉంటారు.

# ప్రతి పేద కుటుంబానికి అండగా ఉంటా : కుండే వెంకటేశం...!!!



**గట్టుప్పల్ మండలం నవంబర్ 24 (అఖండ భూమి న్యూస్):** గట్టుప్పల్ ఈ ప్రాంతంలో ఉన్న పేద కుటుంబాలకు తన వంతుగా నిరంతరం అండగా ఉంటానని కురుమ యువ చైతన్య సమితి రాష్ట్ర అధ్యక్షులు కుండే వెంకటేశం అన్నారు...ఆదివారం గట్టుప్పల్ మండల కేంద్రంలో ఐలవేణి అనారోగ్యంతో మృతి చెందిన పగిళ్ల శంకరయ్య వారి కుటుంబాని పరామర్శించి,వారి కుటుంబ సభ్యులకు 5000 ఆర్థిక సాయం అందజేశారు..ఈ సందర్భంగా కుండే వెంకటేశం మాట్లాడుతూ ఈ నియోజకవర్గంలో ఆత్మీయంగా పేద కుటుంబాలు ఉన్నాయని వారికి ఏ ఆపద వచ్చినా తాను అండగా ఉంటానని అన్నారు ప్రభుత్వం ఈ ప్రాంతంలో ఉన్న పేద ప్రజల కోసం ప్రత్యేక చొరవ చూపాలని అన్నారు....ఈ కార్యక్రమంలో దేండే బిక్షం కైసీఆర్ యాదాద్రి జిల్లా కార్యదర్శి బోడిసె వెంకటేశం,గట్టుప్పల్ మండల కైసీఆర్ కార్యదర్శి కుండే చంద్రయ్య,నల్లగొండ జిల్లా కైసీఆర్ కార్యదర్శి కుండే శంకర్,అయోధ్య,టీఆర్ఎస్ యూత్ ప్రధాన కార్యదర్శి ఆరిఫ్,టీఆర్ఎస్ యూత్ ఖమ్మం మల్లేష్ తదితరులు పాల్గొన్నారు...

# శ్రీ పరంజ్యోతి భగవతి ఆలయం 24 వ వార్షికోత్సవ కరపత్రాల ఆవిష్కరణ...

ఈ మంగళవారం రోజున మహా అన్న ప్రసాద కార్యక్రమం..




**కామారెడ్డి జిల్లా ప్రతినిధి నవంబర్ 24 (అఖండ భూమి న్యూస్):** కామారెడ్డి జిల్లా కేంద్రంలోని కల్కి నగర్ లో గల శ్రీ సర్వదేవ పరంజ్యోతి భగవతి ఆలయంలో ఈ మంగళవారం రోజున 24 వ వార్షికోత్సవం నిర్వహించడం జరుగుతుందని ఈ కార్యక్రమానికి సంబంధించిన కరపత్రాలను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆలయ సేవకులు మాట్లాడుతూ 24 వ వార్షికోత్సవం సందర్భంగా ఐశ్వర్యం,ఆరోగ్యం, వివాహం,సంతాన ప్రాప్తి,వ్యాపార అభివృద్ధించడం కొరకు శ్రీ పరంజ్యోతి భగవతి ఆలయంలో పూజా కార్యక్రమాలను ఉదయం 10: 30 ల నుండి నిర్వహించడం జరుగుతుందని,ఈ కార్యక్రమానికి ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా నుండి పెద్ద సంఖ్యలో భక్తులు రావడం జరుగుతుందని అన్నారు. మూడువేల మందికి అన్న ప్రసాదాన్ని అందజేయడం జరుగుతుందని ఈ కార్యక్రమానికి సహకరించిన చిలువేరి మారుతి శ్రీదేవి దంపతులకు కృతజ్ఞతలను తెలియజేశారు.ఈ కార్యక్రమానికి జిల్లా వ్యాప్తంగా ఉన్న భక్తులు తరలివచ్చి శ్రీ పరంజ్యోతి అనుగ్రహం పొందాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్యే విద్యాసంస్థల సీఈవో డాక్టర్ జైపాల్ రెడ్డి,ఆలయ సేవకులు ఎర్రం చంద్రశేఖర్,ఎడ్ల విజయ్ కుమార్, డాక్టర్ బాలు,అధ్యాపకులు నవీన్, గోవర్ధన్ రెడ్డి లు పాల్గొన్నారు.

# పేదల సంక్షేమమే నా ధ్యేయం - ఎల్లారెడ్డి ఎమ్మెల్యే మదన్ మోహన్...



**కామారెడ్డి జిల్లా ప్రతినిధి నవంబర్ 24 (అఖండ భూమి న్యూస్):** కామారెడ్డి జిల్లా రాజంపేట మండలం కొండాపూర్ గ్రామంలోని వెంకటమ్మ %ఁ% ప్రభుత్వ కుటుంబ పరిస్థితి చూసి ఆ లబ్ధిదారునికి ఇచ్చిన మాట ప్రకారం ఎమ్మెల్యే మదన్ మోహన్ ప్రజా పాలన,ప్రజా ప్రభుత్వంలో ఇందిరమ్మ ఇండ్ల పథకం కింద ఇల్లును మంజూరు చేయించారు, సకాలంలో ఇంటి నిర్మాణం పూర్తి చేసుకున్న వెంకటమ్మ %ఁ% ప్రభుత్వ దంపతులు గృహప్రవేశానికి లిముఖ్యఅతిథిగా ఎమ్మెల్యే మదన్ మోహన్ ఆహ్వానించారు. ఆ ఆహ్వానం మేరకు గృహప్రవేశ కార్యక్రమానికి ఎమ్మెల్యే మదన్ మోహన్ హాజరై ఆ దంపతులకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే మదన్ మోహన్ మాట్లాడుతూ, " ఇల్లు లేని ప్రతి అర్హుడికి ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేయడం నా కల. మన నియోజకవర్గానికి మొత్తం 3500 ఇళ్లు మంజూరయ్యాయి. వేగంగా పనులు పూర్తి చేస్తున్నాం" అని అన్నారు.ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయడంలో గ్రామ పంచాయతీ కార్యదర్శులు, ఎంపీడీవో ఇతర ప్రభుత్వ అధికారుల కృషిని ఆయన అభినందించారు. ఈ సందర్భంగా లబ్ధిదారులు మాట్లాడుతూ. గత 15 సంవత్సరాలుగా అద్దె ఇళ్లలో జీవనం సాగిస్తున్న తమ కుటుంబానికి లిఎమ్మెల్యే మదన్ మోహన్ గారి కృషి వల్ల ఇందిరమ్మ ఇల్లు మంజూరైందని, తాము కన్నా కల నిజమైందని ఈ సహాయం తమ కుటుంబానికి ఎంతో ఊరటనిచ్చిందని తెలిపారు. తమకు ఇల్లు మంజూరు చేసినందుకు జీవితాంతం లిఎమ్మెల్యే మదన్ మోహన్ గారికి, సీఎం శ్రీ రేవంత్ రెడ్డి గారికి కృతజ్ఞతలు తెలిపారు.

# మున్నూరు కాపు రాష్ట్ర మహిళా విభాగం ఉపాధ్యక్షురాలుగా భాజ లలిత



**కామారెడ్డి జిల్లా ప్రతినిధి నవంబర్ 24 (అఖండ భూమి న్యూస్):** తెలంగాణ రాష్ట్ర మున్నూరు కాపు మహిళా విభాగం ఉపాధ్యక్షురాలుగా కామారెడ్డికి చెందిన భాజలలితను నియమిస్తూ రాష్ట్ర అధ్యక్షులు సర్దార్ పుటం పురుషోత్తం రావు నాయకులతో కలిసి నియామక పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ తనపై నమ్మకంతో రాష్ట్ర ఉపాధ్యక్షురాలు గా నియమించినందుకు కృతజ్ఞతలు తెలుపుతున్నాని, సంఘాన్ని బలోపేతం చేస్తూ పదవికి న్యాయం చేస్తానన్నారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర ఆగ్రో ఇండస్ట్రీ చైర్మన్ కాసుల బాలరాజు, దీనికి జిల్లా గౌరవ అధ్యక్షులు మామిండ్ల అంజయ్య, రాష్ట్ర సెక్రెటరీ నీలం నర్సింలు పటేల్, మాజీ సర్పంచ్ ముల్క రాజు, రాష్ట్ర సంయుక్త కార్యదర్శి అకుల సత్యనారాయణ పటేల్, రాష్ట్ర సెక్రెటరీగా ఇందూరి తిరుపతి పటేల్, ఎక్స్ మాజీ జెడ్పీటీసి ప్రదీప్ తదితరులు పాల్గొన్నారు.

# అక్రమంగా గ్రావెల్ మట్టి తరలిస్తున్న ట్రాక్టర్లు పట్టివేత

- అక్రమంగా గ్రావెల్, ఇసుక తరలిస్తే చర్యలు తప్పవు
- తహసిల్దార్ ధనియాల వెంకటేశ్వర్లు



**భద్రాచలం, నవంబర్ 24 (అఖండ భూమి న్యూస్):** అక్రమంగా గ్రావెల్ మట్టి, ఇసుకను తరలిస్తే చర్యలు తప్పవని భద్రాచలం తహసిల్దార్ ధనియాల వెంకటేశ్వర్లు అన్నారు. సోమవారం పట్టణంలో అనుమతులు లేకుండా గ్రావెల్ మట్టిని తరలిస్తున్న మూడు ట్రాక్టర్లను అదుపులోకి తీసుకున్నారు. ఈ మేరకు భారీగా పెనాల్టీ విధించారు. ఈ సందర్భంగా ధనియాల వెంకటేశ్వర్లు మాట్లాడుతూ... భద్రాచలం పట్టణ శివారులో అక్రమంగా గోదావరి గర్భం నుంచి ఇసుకను తోడుతున్నారనే సమాచారంతో ఇటీవల ట్రెంచ్ కొట్టడం జరిగిందని, అదేవిధంగా అనుమతులు లేకుండా గ్రావెల్ మట్టిని రవాణా చేస్తున్నారని సమాచారం అందడంతో ట్రాక్టర్లను అదుపులోకి తీసుకోవడం జరిగిందని తెలియజేశారు.కావున అక్రమంగా మట్టిని, ఇసుకను రవాణా చేస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు.

# డిసెంబర్లో కొత్త ఆధార్ కార్డు వ్యక్తిగత వివరాలన్నీ తొలగింపు..!



**కామారెడ్డి జిల్లా ప్రతినిధి నవంబర్ 24 (అఖండ భూమి న్యూస్):** భారత విశిష్ట గుర్తింపు ప్రాధికార సంస్థ (యు ఐ డి ఏ ఐ) ఆధార్ కార్డును పూర్తిగా పునరావకల్పన చేయడానికి సిద్ధమైంది. డిసెంబర్ నెలలో విడుదల కాబోయే ఈ కొత్త ఆధార్ కార్డు లో ఫోటో, ఒక క్యూఆర్ కోడ్ మాత్రమే ఉంటాయి. ఇప్పటివరకు కార్డు మీద కనిపించే పేరు, ఆధార్ నంబర్, చిరునామా, పుట్టిన తేదీ వంటి ముద్రిత వ్యక్తిగత వివరాలను పూర్తిగా తొలగించనున్నారు.ఆ కొత్త కార్డులో ఉండే ఎన్క్రిప్టెడ్ ఓ ఆర్ కోడ్ ద్వారానే అవసరమైన సమాచారం ధృవీకరణ చేయాల్సి ఉంటుంది. దీనిని కేవలం అధికారిక పద్ధతుల ద్వారా మాత్రమే స్కాన్ చేసి వివరాలు తెలుసుకోవచ్చు. యు ఐ డి ఏ ఐ అధికారులు తెలిపిన వివరాల ప్రకారం, హోటళ్ళు, కార్యాలయాలు, ఈవెంట్లలో ఆధార్ కార్డు ఫోటోకాపీలు తీసుకొని నిల్వ చేసేవారికి ఇది పెద్ద పరిరక్షణగా మారనుంది. ఈ కొత్త రూపకల్పనతో గోప్యత పెరగడమే కాకుండా డేటా దుర్వినియోగాన్ని పూర్తిగా అరికట్టడమే లక్ష్యమని పేర్కొన్నారు.

# నవనాథపురం ప్రెస్ క్లబ్ లోగోను ఆవిష్కరించిన ఎసిపి



**నిజామాబాద్ జిల్లా ప్రతినిధి మనోహార్ నవంబర్ 24 (అఖండ భూమి న్యూస్):** ఆర్మూర్, నవనాథపురం ప్రెస్ క్లబ్ లోగోను ఆర్మూర్ ఏసిపి వెంకటేశ్వర రెడ్డి కార్యాలయంలో ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు సంజీవ్ పార్థం, కార్యదర్శి తమ్మ వినోద్ ల ఆధ్వర్యంలో సోమవారం ఆవిష్కరించారు. తన చేతుల మీదుగా లోగో(స్టిక్కర్లను) ఆవిష్కరించడం సంతోషంగా ఉందని, ఈ సందర్భంగా ఏసిపి ప్రెస్ క్లబ్ సభ్యులకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ ఆవిష్కరణలో గౌరవ అధ్యక్షుడు అమృతాల గ్రావెల్, సంయుక్త కార్యదర్శి పికిలి వంటి ముఖేష్, సలహాదారుడు షికారి శ్రీనివాస్ లు ఉన్నారు.

Editor, Printed, Published and Owned by"MASAPOGU ESWARAIAH ,"H.No - 77/1361-E-2-2-E, Faruk Nagar, (Srinivasa Nagar), Aditya Nagar, Kallur Estate, Kallur(M), Kurnool Dist-518003, Andhra Pradesh, R N I , APTEL 2 0 2 2 / 8 4 0 4 2"Printed at SK PUBLICATIONS, S.NO-46-683-A, BUDHAWARA PETA, KURNOOL DIST-518002, AP. E-mail : akhandabhoomitelugudaily@gmail.com, Cell : +91 9440912389, 9490315559

## ప్రాణాలని అర్పించి తెచ్చుకున్న కార్మికుల చట్టాలనే దుర్వినియోగం చేస్తున్న కేంద్ర బిజెపి ప్రభుత్వం



**బూర్గంపాడు, నవంబర్ 24 (అఖండ భూమి న్యూస్):** హక్కులకు భంగం కలిగిస్తున్న కేంద్ర ప్రభుత్వం తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఉపాధ్యక్షులు బత్తుల వెంకటేశ్వర్లు ఒక ప్రకటనలో తెలిపారు.బూర్గంపాడు మండల కేంద్రంలో నవంబర్ 26న నిరసన ఆందోళన చేయాలని పిలుపునిచ్చారు.29 కార్మిక హక్కుల చట్టాలను రద్దు చేసి నాలుగు లేబర్ కోడ్ లు కార్మికులకి ఉరితాడు లాగా మారిందని అన్నారు.నాలుగు లేబర్ కోడ్ లును రద్దు చేసుకోమని పెద్ద ఎత్తున కార్మిక సంఘాలు ప్రభుత్వానికి వ్యతిరేకంగా నవంబర్ 26న నిరసనలు ఆందోళన చేపట్టడం జరిగింది.కార్మిక ల నిరసనలు దేశవ్యాప్తంగా సిఐటియు ఆధ్వర్యంలో ధర్నాలు దిష్టిబొమ్మ దాహనం చేయాలని పిలుపునిచ్చారు.ఈ సందర్భంగా బూర్గంపాడు మండల కేంద్రంలో 26న జరుగుతుందని దీనికి కార్మికులు వ్యవసాయ కార్మికులు రైతులు అందరూ పాల్గొని జయప్రదం చేయాలి.మోడీ ప్రభుత్వం తెచ్చిన నాలుగు లేబర్ కోడ్ లును వెనక్కి తీసుకోవాలని డిమాండ్.మహిళలకు చీకటి రోజులు తెచ్చిందని అందుకు దేశవ్యాప్తంగా 26న నిరసనలు చేయాల్సిన అవసరం వచ్చింది కనీస వేతనం 26,000 ఇవ్వాలని డిమాండ్.కార్మికుల హక్కులని కాపాడుకోవాలని అదే విధంగా కేంద్రంలో ఉన్న బిజెపి ప్రభుత్వం కనీసం వేతనం 176 రూపాయలు ఇస్తే చాలని చెబుతున్న దుర్మార్గమైన ప్రభుత్వం దుర్మార్గమైన ఆలోచనలతోటి కార్మికుల యొక్క పొట్ట కొడుతున్న కేంద్ర ప్రభుత్వానికి సరైన గుణపాఠం చెప్పాల్సిన అవసరం కార్మికులపై రైతులపై వ్యవసాయ కార్మికులు ఇతర ప్రజల అందరి పైన ఉందని ఈ సందర్భంగా పిలుపునిచ్చారు.

## ఇందిరా మహిళ శక్తి చీరల పంపీణీ...!!!



**గట్టుప్పల్ మండలం నవంబర్ 24 (అఖండ భూమి న్యూస్):** గట్టుప్పల్ మండలం వెల్మకన్నె గ్రామంలో తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి వర్యులు ఎనుముల రేవంత్ రెడ్డి ఆదేశాల మేరకు, మునుగోడు నియోజకవర్గం శాసనసభ్యులు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజ్ గోపాల్ రెడ్డి నాయకత్వంలో ప్రతి నియోజకవర్గంలో ప్రతి మండలంలో గ్రామాలలో ఇందిర మహిళ శక్తి ప్రతి మహిళలకు చీరల పంపిణీ కార్యక్రమం ఈరోజు వెల్మకన్య గ్రామంలో మహిళలకు. గ్రామ పెద్దలు ప్రజా ప్రతినిధులు మాజీ సర్పంచులు అందరూ పాల్గొని మహిళలకు రేవంత్ రెడ్డి గారు చేసే అభివృద్ధి కార్యక్రమాలను వివరిస్తూ వారికి.. చీరల పంపిణీ కార్యక్రమం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల ఉపాధ్యక్షుడు రావుల రమేష్. గట్టుప్పల్ మండలం ఎస్సీ సెల్ అధ్యక్షుడు భీమనపల్లి లింగస్వామి. గట్టుపల్లి మండలం సేవాదళ్ అధ్యక్షుడు రావుల పర్వతాలు. బిజెపి మండల పార్టీ అధ్యక్షుడు రావుల ఎల్లప్ప. సిపిఐ మండల పార్టీ అధ్యక్షుడు భీమన పెల్లి రమేష్. రైతు సంఘ గట్టుపల అధ్యక్షుడు చాపల మారయ్య. వెల్మ కన్య కాంగ్రెస్ గ్రామ శాఖ అధ్యక్షుడు షేక్ నూర్ మహమ్మద్. %జుశ% గ్రామ శాఖ అధ్యక్షుడు టేకుమట్ల శ్రీరాములు.. భీమనపల్లి యాదయ్య దేంద బీరప్ప. చలమల యాదగిరి రెడ్డి. మనం అబ్బయ్య. మనం వెంకటయ్య భీమనపల్లి రవిశంకర్. బొల్లెపల్లి సత్తయ్య. భీమనపల్లి పెల్లి నరసింహ కంపే రవి. మహిళా సంఘం లీడర్లు. షేక్ రిజ్వాన భీమనపల్లి చంద్రమ్మ భీమనపల్లి స్వరాజ్యం. షేక్ మీరాబి భీమనపల్లి పారిజాత భీమనపల్లి సుకన్య మనం నిర్మల దేంద అలివేలు. రావుల నర్సమ్మ.. మహిళలు పాల్గొని ఈ కార్యక్రమం విజయవంతం చేయడం జరిగింది...

## ఉపాధ్యాయ సంఘం నూతన మండల కమిటీ...!!!




**సంస్థాన్ నారాయణపురం నవంబర్ 24 (అఖండ భూమి న్యూస్):** తెలంగాణ ప్రాంత ఉపాధ్యాయ సంఘం నూతన మండల కమిటీ ఎన్నిక ఈరోజు జరిగింది నారాయణపురం మండల అధ్యక్షులుగా మన్నెం నరేందర్ రెడ్డి సర్వయిల్ పాఠశాల నుండి, మండల ప్రధాన కార్యదర్శిగా వట్నాల కుమారస్వామి చిల్లాపురం పాఠశాల నుండి జరిగిన ఎన్నికల సమావేశంలో ఎన్నిక కావడం జరిగింది.ఈ ఎన్నికల్లో పరిశీలకులుగా రాష్ట్ర అదనపు ప్రధాన కార్యదర్శి తెలకలపల్లి పెంటయ్య, తపస్ జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు రేపాక ఉమారెడ్డి, ఇరుగు యాదగిరి, జిల్లా బాధ్యులు హర్షవర్ధన్ రెడ్డిలు పాల్గొన్నారు.ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైనటువంటి మండల అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు మాట్లాడుతూ ఉపాధ్యాయుల సంక్షేమం కోసం పాటుపడుతామని, పెండింగ్ లో ఉన్నటువంటి ఉపాధ్యాయ సమస్యల కోసం నిరంతరము ప్రయత్నం చేస్తూ విద్యాభివృద్ధికి కృషి చేస్తామని తెలిపారు. ఎన్నికకు సహకరించినటువంటి సంఘ పెద్దలకు ధన్యవాదాలు తెలియజేశారు. ఈ సందర్భంగా సమావేశానికి విచ్చేసిన మండల కార్యకర్తలు వారికి అభినందనలు తెలిపారు...

## రాజగోపాల్ రెడ్డి కి మంత్రి పదవి రావాలి : కె.ఆర్.జి.ఆర్ ఆర్మీ లింగోజు కిరణ్ కుమార్...!!




**చండూరు మండలం నవంబర్ 24 (అఖండ భూమి న్యూస్):** గత ఎంపీ ఎలక్షన్లో చామల కిరణ్ కుమార్ రెడ్డిని గెలిపిస్తే సీఎం రేవంత్ రెడ్డి రాజగోపాల్ రెడ్డి కి మంత్రి పదవి ఇస్తానని మాట ఇచ్చారు అలాగే అధిష్టానం కూడా మాట ఇచ్చారు. ఇప్పుడు స్థానిక సంస్థల ఎన్నికలు వాయిదా పడుతూ... వస్తున్నాయి. నోటిఫికేషన్ రానే వచ్చింది. ఇప్పుడు ప్రజల్లో రాజగోపాల్ రెడ్డి మంత్రి పదవి గురించి చర్చించుకుంటున్నారు. దీనివలన స్థానిక సంస్థల ఎన్నికల్లో ఎన్నికల ముందే రాజగోపాల్ రెడ్డికి మంత్రి పదవి ఇవ్వాలి. రాజగోపాల్ రెడ్డి వీరాభిమాని కె.ఆర్ జి ఆర్ ఆర్మీ చైర్మన్ లింగోజు కిరణ్ కుమార్ రాజగోపాల్ రెడ్డికి మంత్రి పదవి వస్తే అరుణాచలం వస్తానని మొక్కుకునాడు. అయినా రాజగోపాల్ రెడ్డికి మంత్రి పదవి రావడం ఆలస్యం అవ్వడంతో అరుణాచలం వెళ్లి మంత్రి పదవి రావాలని మొక్కును తీర్చుకుంటూ... పొర్లు దండాలు పెడుతూ...ఆ శివయ్య ని వేడుకుంటున్నాడు...

## జాతీయ మానవ హక్కుల కమిటీ జిల్లా అధికార ప్రతినిధిగా కోలా విక్రం ఎన్నిక....






**ఆలేరు నవంబర్ 24. (అఖండభూమి న్యూస్):** జాతీయ మానవ హక్కుల కమిటీ జిల్లా కమిటీ అధ్యక్షులు బిక్షపతి అధ్యక్షతన సోమవారం నాడు యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు పట్టణ కేంద్రంలో జరిగిన ముఖ్యనాయక సమావేశంలో రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ మొగుళ్ళ భద్రయ్య ముఖ్యఅతిథిగా హాజరై సంస్థ విధివిధానాలను వివరించారు. అనంతరం జిల్లా అధికార ప్రతినిధిగా ఆలేరు మండలంలోని కొలనుపాక గ్రామానికి చెందిన కోలా విక్రమ్ గౌడ్ ను ఎన్నుకున్నారు. అనంతరం ఆయనకు నియామక పత్రాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు గంగాధరి సుధీర్ కుమార్, జిల్లా ప్రచార కార్యదర్శి లక్ష్మణ్, రాష్ట్ర సోషల్ మీడియా సభ్యులు దిలీప్, కురుమేటి రాజకుమార్, పారునది రవికుమార్, దూడల సాగర్, గజ్జల శేఖర్, గంగాధర్ సాగర్ తదితరులు పాల్గొన్నారు....

## పేదింటి ఆడపడుచు పెళ్లికి ఆర్థిక సహాయం అందజేసిన తాజా మాజీ సర్పంచ్....



**బొమ్మలరామారం నవంబర్ 24. (అఖండభూమి న్యూస్):** యాదాద్రి భువనగిరి జిల్లా బొమ్మలరామారం మండలంలోని నాగినేనిపల్లి గ్రామానికి చెందిన గుజ్జ శారద కృష్ణ దంపతుల కుమార్తె వివాహం సోమవారం నాడు జరిగింది. ఈ వివాహ మహోత్సవానికి గ్రామ తాజా మాజీ సర్పంచ్ బట్కూరి బీరప్ప హాజరై వధూవరులను ఆశీర్వదించారు. అనంతరం ఆర్థిక సహాయాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో తాజా మాజీ గ్రామపంచాయతీ పాలకవర్గ సభ్యులు మోత్కుపల్లి మహేందర్, వధూవరుల కుటుంబ సభ్యులు, బంధుమిత్రులు, తదితరులు పాల్గొన్నారు....

# బీర్ల నిలయంలో అయ్యప్ప పడిపూజ....

*పెద్ద సంఖ్యలో హాజరైన అయ్యప్ప మాలదారులు....*









**యాదగిరిగుట్ట నవంబర్ 24. (అఖండభూమి న్యూస్):** యాదాద్రి భువనగిరి జిల్లా యాదగిరిగుట్ట పట్టణ కేంద్రంలోని బీర్ల నిలయంలో ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే, జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బీర్ల ఐలయ్య అయ్యప్ప పడిపూజ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అయ్యప్ప స్వామి అంటే అత్యంత ఇష్టం అని అన్నారు. అయ్యప్ప దీక్ష మనిషిలో గొప్ప పరివర్తన తీసుకు వస్తుందని చెప్పారు. అయ్యప్ప మాల ధారణ వేయడం వలన ఈర్ష్యా, ద్వేషాలు,దురలవాట్లు తగ్గి సమాజం పట్ల కరుణ గుణం కలుగుతుందని తెలిపారు. భగవంతుడు చెప్పేది సాటి మనిషిని ప్రేమించమనేనని అన్నారు. 41రోజుల మండల కఠిన దీక్షలో సాక్షాత్తు అయ్యప్పను మాల ధారణ వేసిన స్వాములలో చూస్తామని చెప్పారు. అయ్యప్ప ఆశీస్సులతో ప్రజలంత సుఖ సంతోషాలతో, సుభిక్షంగా ఉండాలని స్వామి వారిని ప్రార్థించారు. ఇంత మంచి ఆధ్యాత్మిక వాతావరణంలో పడి పూజ కార్యక్రమం నిర్వహించిన ఐలయ్యను మల దారుల ఆశీర్వచనం. అయ్యప్ప పడి పూజకార్యక్రమంలో రాష్ట్ర రోడ్లు భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కోమటి రెడ్డి వెంకట్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. అయ్యప్ప నామస్మరణతో పడి పూజ కార్యక్రమం ఆద్యంతం ప్రతి ఒక్కరిని భక్తి పారవశ్యంలో మునిగేలా చేసింది. ఈ కార్యక్రమంలో అయ్యప్ప భక్తులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. అంతకు ముందు యాదగిరిగుట్ట లక్ష్మీ నరసింహ స్వామిని జిల్లా కలెక్టర్ హనుమంత రావు తో పాటు పలువురు నాయకులతో కల్సి దర్శించుకున్నారు. మంత్రికి వేద పండితులు ఆశీర్వాదం, తీర్థ ప్రసాదాలు అందజేశారు. ఈ సందర్భంగా అయ్యప్ప భక్తులను ఉద్దేశించి మంత్రి మాట్లాడుతూ నాకు అయ్యప్ప స్వామి అంటే అత్యంత ఇష్టమని అన్నారు. ఇంత మంది అయ్యప్ప భక్తులను చూస్తుంటే ఎంతో సంతోషంగా ఉన్నదని చెప్పారు. ఈ కార్యక్రమంలో పాల్గొనడం మంచి ఆధ్యాత్మిక భావన కలుగుతుందని తెలిపారు. అయ్యప్ప దీక్ష మనిషిలో గొప్ప పరివర్తన తీసుకు వస్తుందని వివరించారు. ఈర్ష్యా, ద్వేషాలు, దురలవాట్లు తగ్గి సమాజం పట్ల కరుణ గుణం కలుగుతుందని అన్నారు. భగవంతుడు కూడా చెప్పేది సాటి మనిషిని ప్రేమించమనేనని చెప్పారు.4 1రోజుల మండల కఠిన దీక్షలో సాక్షాత్తు అయ్యప్ప స్వామివారిని మాలాదారులలో చూస్తామని తెలిపారు. చన్నీటి స్నానం, ఒక్క పూట భోజనం, కటిక నేల మీద నిద్ర అయ్యప్ప దీక్షలో కఠిన నియమాలు అని వివరించారు. వాటిని పాటిస్తూ మండల కాలంలో గొప్ప మార్పు దీక్ష పరుల్లో కల్గుతుందని చెప్పారు. అయ్యప్ప స్వామి దయతో రైతులు పాడి, పంటలతో, ప్రజలంతా సుభిక్షంగా ఉండాలని ప్రార్థించారు. ఇంత మంచి ఆధ్యాత్మిక వాతావరణంలో పడి పూజ కార్యక్రమం నిర్వహించిన ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్యకు అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో అయ్యప్ప స్వాములు, మార్కెట్ కమిటీ చైర్మన్, డిసిసి అధ్యక్షులు, తాజా మాజీ ప్రజా ప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు....

# మధ్యాహ్న భోజన వంట కార్మికుల సమస్యలను పరిష్కరించాలి








*ఏఐటియుసి రాష్ట్ర కార్యదర్శి ఇమ్రాన్ డిమాండ్....*

**భువనగిరి నవంబర్ 24. (అఖండభూమి న్యూస్):** మధ్యాహ్న భోజన పథకానికి సెంట్రలైజ్డ కిచెన్ విధానాన్ని కొడంగల్ నియోజకవర్గం లో అక్షయపాత్రకు ఇచ్చే విధానాన్ని ప్రభుత్వం వెంటనే విరమించుకోవాలని ఏఐటియుసి రాష్ట్ర కార్యదర్శి ఎం డి ఇమ్రాన్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సోమవారం నాడు మధ్యాహ్న భోజన వంట కార్మిక సమస్యలను పరిష్కరించాలని చలో హైదరాబాద్ కమిషనర్ కార్యాలయం ముట్టడి సందర్భంగా హైదరాబాద్ కు వెళ్తున్న వంట కార్మికులను పోలీసులు అడ్డుకొని భువనగిరి పట్టణ పోలీస్ స్టేషన్కు తరలించాలని అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా వంట కార్మికులుగా గత 23 సంవత్సరాలుగా పనిచేస్తున్నారని గుర్తు చేశారు. వీరికి సరైన వేతనాలు, సౌకర్యాలు కల్పించకుండా ప్రభుత్వం శ్రమ దోపిడీ చేస్తుందని ఆరోపించారు. నేటి ప్రభుత్వం సెంట్రల్ ఏజ్డ్ కిచెన్ పేరుతో అక్షయపాత్ర వారికి కొడంగల్ లో నేడు ప్రారంభించేందుకు చేస్తున్న ప్రయత్నాలను ప్రభుత్వం వెంటనే విరమించుకోవాలని డిమాండ్ చేశారు. రాష్ట్రంలో 54,200 మంది వంట కార్మికులుగా పనిచేస్తున్నారని తెలిపారు. వీరికి ఉపాధి పోయే ప్రమాదం ఉందని ఆందోళన వ్యక్తం చేశారు. ప్రభుత్వం సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం ఎప్పటికప్పుడు పిల్లలకు వేడివేడి భోజనం అందించాలని చెప్పిన, ప్రభుత్వం పట్టించుకోకుండా కార్మికుల పొట్టలు కొట్టే విధంగా ప్రైవేటు వాళ్లకు ఇవ్వడానికి ప్రయత్నం చేస్తున్నారని మండిపడ్డారు. వెంటనే ప్రభుత్వం స్పందించి కార్మికుల హక్కులను కాపాడేందుకు ముందుకు వచ్చి ఈఎస్ఐ, పిఎఫ్ లాంటి చట్టబద్ధ సౌకర్యాలు కల్పించాలని డిమాండ్ చేశారు. గత శాసనసభ ఎన్నికలకు ముందు ఇచ్చిన హామీ మేరకు మధ్యాహ్న భోజన కార్మికులకు పదివేల రూపాయల కనీస వేతనాన్ని చెల్లిస్తూ, ఐదవ తేదీలోపే వేతనాలు చెల్లించేందుకు చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. లేకుంటే కార్మిక హక్కుల పరిరక్షణ కోసం ఏఐటియుసి ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమం నిర్వహిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఏఐటిసి జిల్లా సహాయ కార్యదర్శి ఘనబోయిన వెంకటేష్, రేపు జిల్లా నాయకులు సామల శోభన్ బాబు, మధ్యాహ్న భోజన పథకం కార్మిక సంఘం అధ్యక్షులు బాగుల వసంత, ప్రధాన కార్యదర్శి ముంతాజ్ బేగం, నాయకులు శ్యామ్, నిర్మల, సంధ్య, లక్ష్మి, కృష్ణ, పారిజాత, శ్వేత, పుష్ప, పూర్ణిమ, రమ, వరలక్ష్మి, వరమ్మ, రూప, కౌసల్య, సంతోష, తదితరులు పాల్గొన్నారు....

# భారత కార్మిక వర్గం లేబర్ కోడులను తరిమికొట్టాలని కార్మికులకు జేఎస్సి పిలుపు




**బెల్లంపల్లి నవంబర్ 24(అఖండ భూమి న్యూస్ ):** దాదాపు యాభై కోట్ల కార్మిక కుటుంబాల జీవితాల్ని చీకటిపాలు చేసే లేబర్ కోడ్స్ అమలు కోసం మోడీ ప్రభుత్వం ఈరోజు గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. పైగా ప్రధాని మోడీ ట్వీట్ చేస్తూ, "ఇది స్వాతంత్ర్యం తర్వాత కార్మికవర్గ ప్రయోజనార్థం చేపట్టిన సంస్కరణల్లో ఒకటి" అని ఆత్మస్తుతి చేసుకున్నారు. ఈ చీకటి చట్టాల అమలు బడా పెట్టుబడిదారీ వర్గాలకు వరం వంటిది. కార్మిక వర్గానికి శాపం వంటిది. ఇప్పుడున్న 29 లేబర్ చట్టాలు కల్పిస్తున్న కనీస సౌకర్యాలు, హక్కులను సైతం ఇక అధికారికంగా కాలరాయడమే. చట్టబద్ధ హక్కుల్ని చట్ట విరుద్ధంగా కాలరాసే దశ నుండి ఇక చట్టబద్ధంగా కాలరాసే దశకు మలుపు తిరిగే చీకటి పరిణామమిది. ఆచరణలో పారిశ్రామిక, కార్పొరేట్ వర్గాల దాడికి శ్రామిక, కార్మికవర్గాల్ని బలిపశువు చేయడానికి గ్రీన్ సిగ్నల్ ఇవ్వడమిది.ఈరోజు దేశ, విదేశీ కార్పొరేట్ వర్గాలకు "శుభ శుక్రవారం" (గుడ్ ఫ్రైడే) కాగా, శ్రామిక కార్మికవర్గాలకు "చీకటి శుక్రవారం" (బ్లాక్ ఫ్రైడే) గా చరిత్రలో నిలుస్తుంది.కరోనా కంటే ముందే వేజ్ కోడ్ ని పార్లమెంట్ ఆమోదించింది. మరో మూడింటిని కరోనాలో ఆమోదించింది. వీటిని వ్యతిరేకిస్తూ గత ఏడు సంవత్సరాల నుండి వరసగా సార్వత్రిక సమ్మెలతో సహా భారత కార్మికవర్గం చేస్తున్నది. సింగరేణి గని కార్మికులు ఈ సార్వత్రిక సమ్మెల లో పాల్గొని తమ చైతన్యాన్ని ప్రదర్శించారు. ఇప్పటికే కార్మిక వర్గాన్ని రాచిరంపాన పెడుతున్న సింగరేణి యాజమాన్యానికి ఈ నాలుగు లేబర్ కోడ్ లు మరింత అజ్జం పోసి నిప్పు రాజేస్తి విధంగా ఉన్నాయి. గని కార్మిక వర్గం పోరాటాలను ఉధృతం చేసి కేంద్ర ప్రభుత్వ విధానాలను వెనక్కి కొట్టడానికి సమరశీల సంఘటిత పోరాటాలు నిర్వహించాల్సి ఉంది.ఈ కార్మిక వ్యతిరేక చర్యను ఖండిద్దాం.కార్మికవర్గాన్ని ట్రేడ్ యూనియన్లుగా ఐక్యంగా సమీకరించాల్సి వుంది.అందుకై దీక్ష వహిద్దాం.ఈ సమావేశంలో భవిషత్తు కార్యమాన్ని రూపొందించుకోవడం జరిగింది.నేడు గనులపై నల్ల బ్యాడ్జిలతో నిరసన కార్యక్రమం అలాగే 26న డిపార్ట్మెంట్ లో అన్ని జీఎం కార్యాలయాల ముందు ధర్నా కార్యక్రమం జరుగును. ఈ కార్యక్రమం లో కార్మిక వర్గం పాల్గొని విజయవంతం చేయాలనీ విజ్ఞప్తి చేసారు.ఈ కార్యక్రమంలో మనీ రామ్ సింగ్,టీఎస్టీయూసీ,ప్రధాన కార్యదర్శి,ఎండి.చాంద్ పాషా ఐఎఫ్టీయూ,ఐ.కృష్ణ,రాష్ట్ర అధ్యక్షులు రాష్ట్ర సహాయ కార్యదర్శి,ఏ.మహేందర్, ఎస్సీకేఎస్,సింగరేణి గని కార్మిక సంఘం, ఏఐఎఫ్టీయూ గొల్ల అంజన్న,రాష్ట్ర ప్రధాన కార్యదర్శి,తదితరులు పాల్గొన్నారు...

# నందమూరి బాలకృష్ణ నా అభిమాన దైవం

*-చిన్ననాటి నుండి ఎన్టీఆర్, బాలకృష్ణ అంటే పిచ్చి అభిమానం..*

*-టీ హెూటల్ కు రామారావు హెూటల్ అని నామకరణం..*

*-ప్రతిరోజు బాలకృష్ణకు నిత్య పూజలు..*

*-ఎన్టీఆర్ ఫోటోతో హైదరాబాద్ వరకు కాలినడక..*

*-14 సార్లు బాలకృష్ణ ఇంటికి వెల్లిన కలవలేకపోయానని ఆవేదన..*

*-బాలకృష్ణతో కలిసి ఒక్క ఫోటో దిగాలని ఉంది..*

*-బాలకృష్ణ వీరాభిమాని చిల్ మల సత్యం..*





**నిజామాబాద్ జిల్లా ప్రతినిధి మనోహర్ నవంబర్ 24 (అఖండ భూమి న్యూస్):** ఆర్మూర్, తెలంగాణ కేసరి, పట్టణంలోని హుస్నాబాద్ వీధిలో చిల్ మల సత్యం భార్య, ఇద్దరు కుమార్తెలతో కలిసి జీవనం కొనసాగిస్తున్నాడు. సత్యం కు సీనియర్ నటుడు నందమూరి తారక రామారావు దంపతులతో పాటు సినీ నటుడు నందమూరి బాలకృష్ణ అంటే పిచ్చి అభిమానం. చిన్నప్పటినుండి బాలకృష్ణకు వీరాభిమాని. ఆర్మూర్ నుంచి హైదరాబాద్ జూబ్లీహిల్స్ చెక్ పోస్ట్ వద్ద నివసించే తన హీరో బాలకృష్ణ ఇంటికి 14 సార్లు వెళ్లిన కలవలేదని ఆవేదన వ్యక్తం చేశాడు. గత మూడు నెలల కిందట ఎన్టీఆర్, బాలకృష్ణ ఫోటోలు పట్టుకొని ఆర్మూర్ నుంచి హైదరాబాద్ లోని బాలకృష్ణ ఇంటి వరకు కాలినడకన వెళ్లాడు. తాను బాలకృష్ణకు పెద్ద వీరాభిమానినని, కాలినడకన 200 కిలోమీటర్లు నడుచుకుంటూ కలవడానికి వచ్చినట్లు చెప్పిన అక్కడి వ్యక్తులు కలవనీయలేదన్నారు. ఆర్మూర్ పట్టణం మామిడిపల్లిలోని గంగా ఆసుపత్రి పక్కన సినీ నటుడు రామారావు పేరుతో టి హెూటల్ ను 11 నెల కిందట ప్రారంభించాడు. ఈ హెూటల్ లో సీనియర్ నటుడు, మాజీ ముఖ్యమంత్రి నందమూరి తారక రామారావు దంపతుల పెద్ద ఫోటోతో పాటు బాలకృష్ణ దంపతులు, వారి కుటుంబ సభ్యుల ఫోటోలను పెట్టడం ఆకట్టుకుంటుంది. ఈ హెూటల్ లో టీ త్రాగడానికి వచ్చిన వారు ఈ ఫోటోలను చూసి తన్మయం చెందుతున్నారు. ఈయన బాలకృష్ణకు ఎంత పెద్ద అభిమాని అంటే ప్రతిరోజు ఉదయం హెూటల్ కు రాగానే ఎన్టీఆర్, బాలకృష్ణ చిత్రపటాలకు పూజలు చేసి మొక్కిన తర్వాతనే హెూటల్ ను తీస్తాడు. అంతేకాదు ప్రతిరోజు రాత్రి సమయంలో సినీ నటుడు బాలకృష్ణ నటించిన లెజెండ్ చిత్రాన్ని పది నిమిషాలు చూసిన తర్వాతే సత్యం నిద్రపోవడం దినచర్యగా మారింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నా చిరకాల కోరిక బాలకృష్ణతో కలిసి ఫోటో దిగాలని ఆకాంక్ష ఉందని చెప్పారు. ఆర్మూర్ లో సినీ నటుడు బాలకృష్ణకు సత్యం వీరాభిమాని కాబట్టి బాలకృష్ణ తో ఒకసారి కలిసి తన అభిమానితో మాట్లాడాలని ఉంది, ఇంతకుమించి నేను ఏమి కోరుకోవడం లేదన్నారు.

# సర్పంచి - వార్డు స్థానాల రిజర్వేషన్లు ఖరారు



**-ప్రభుత్వానికి నివేదించిన అధికారులు..**

**-50 శాతానికి మించకుండా బీసీ, ఎస్సీ, ఎస్టీలకు కేటాయింపు..**

**-రాజకీయ పార్టీల ప్రతినిధుల ఆధ్వర్యంలో లక్కీ డ్రా ద్వారా..**

**నిజామాబాద్ జిల్లా ప్రతినిధి మనోహర్ నవంబర్ 24 (అఖండ భూమి న్యూస్):** ఆర్మూర్, గ్రామ పంచాయితీల ఎన్నికలకు సంబంధించి మండలంలోని సర్పంచి, వార్డు సభ్యుల స్థానాలకు సంబంధించిన రిజర్వేషన్లు ఖరారయ్యాయి, ఈ వివరాలను అధికారులు ప్రభుత్వానికి ఆదివారం నివేదించారు. మొత్తం రిజర్వేషన్లు 50 శాతానికి మించకుండా బీసీ, ఎస్సీ, ఎస్టీలకు స్థానాలు కేటాయించారు. రాజకీయ పార్టీల ప్రతినిధుల ఆధ్వర్యంలో సగం స్థానాలను మహిళలకు లక్కీ డ్రా ద్వారా కేటాయించారు. ఆర్మూర్ మండల పరిషత్ కార్యాలయంలో రాష్ట్ర ఎన్నికల కమిషన్ ఆదేశాల మేరకు ఎంపీడీవో శివాజీ ఆధ్వర్యంలో గ్రామపంచాయతీలలోని వార్డ్ సభ్యుల స్థానాలకు రిజర్వేషన్ లను ఖరారు చేశారు. ఆర్మూర్ మండలంలో 14 గ్రామపంచాయతీలు ఉన్నాయి. ఈ గ్రామపంచాయతీలలో 142 వార్డు సభ్యుల స్థానాలు ఉన్నాయి. వీటిలో ఎస్టీ జనరల్ స్థానాలు 8, బీసీ జనరల్ స్థానాలు 18, జనరల్ మహిళలు 32, జనరల్ స్థానాలు 39 వార్డు స్థానాలకు డ్రా తీసి రిజర్వేషన్లు కేటాయించారు. ఈ రిజర్వేషన్ల కేటాయింపు లో కాంగ్రెస్, బిజెపి, బిఆర్ఎస్, సిపిఐ ఎంఎల్ తదితర పార్టీల నాయకులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీఓ శ్రీనివాస్, మండల పరిషత్ కార్యాలయ సూపర్ ఇంటెండెంట్ లక్ష్మి, ఉపాధి హామీ ఆపరేటర్ ప్రేమలత, జూనియర్ అసిస్టెంట్ ఆదిత్య తదితరులు పాల్గొన్నారు.

# మహిళల ఆర్థికంగా కోటేశ్వరులను చేయడమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యం..!

రాష్ట్ర ప్రభుత్వ సలహాదారుడు మహమ్మద్ అలీ షబ్బీర్..






**కామారెడ్డి జిల్లా ప్రతినిధిబీ నవంబర్ 24 (అఖండ భూమి న్యూస్):** తెలంగాణ రాష్ట్ర మహిళలను ఆర్థికంగా బలోపేతం చేసి కోటేశ్వరులను చేయడమే రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకుందని రాష్ట్ర ప్రభుత్వ సలహాదారుడు మహమ్మద్ అలీ షబ్బీర్ అన్నారు. సోమవారం కామారెడ్డి నియోజకవర్గ పరిధిలోని దోమకొండ మండల పరిషత్ కార్యాలయం ఆవరణలో ఏర్పాటు చేసిన ఇందిరమ్మ చీరల పంపిణీ కార్యక్రమంలో ఈ సందర్భంగా మాట్లాడారు. మహిళలు, ఆర్థిక, సామాజిక ప్రగతి రాష్ట్ర అభివృద్ధికి బలమైన పునాది అని తెలిపారు. మహిళలు టెక్నాలజీ కాలంలో అన్ని రంగాల్లో అభివృద్ధి చెందాలంటే గ్రామీణ స్థాయి నుండి మహిళలను బలోపేతం చేయడానికి ఆనాటి వైయస్ రాజశేఖర్ రెడ్డి ముఖ్యమంత్రిగా కాంగ్రెస్ ప్రభుత్వం డ్వాక్రా మహిళల కోసం ఇందిరా క్రాంతి పథకం ద్వారా మహిళల అభివృద్ధికి తోడ్పడిందని గుర్తు చేశారు. దేశంలో ఎక్కడా లేనివిధంగా తెలంగాణ కాంగ్రెస్ రాష్ట్ర ప్రభుత్వం ప్రతి నిరుపేద కుటుంబానికి సన్న బియ్యం అందిస్తుందని తెలిపారు. అన్ని రంగాల్లో అభివృద్ధి చెందడానికి డ్వాక్రా మహిళలను చైతన్యం చేసి ఆర్థికంగా మరింత అభివృద్ధి చెందడానికి మహిళా సంఘాలకు వివిధ పథకాలను ప్రవేశపెట్టి వారి ఆర్థిక అభివృద్ధికి తోడ్పాటు అందిస్తుందని తెలిపారు. మహిళలకు రాష్ట్రంలో అన్ని ప్రభుత్వ పథకాలు మహిళల పేరిటనే వచ్చే విధంగా రేవంత్ రెడ్డి సర్కార్ ముందుకు తీసుకెళ్తుందని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చి రెండేళ్లు పూర్తి చేసుకున్న సందర్భంగా ఎన్నో పథకాలను నిరుపేద కుటుంబాలకు అందించి వారి బలోపేతానికి కృషి చేస్తుందన్నారు. గత ప్రభుత్వాలు ప్రభుత్వాలు ఇల్లు లేని వారికి ఇండ్లు ఇవ్వలేదని ప్రతి పేద కుటుంబానికి కనీస గూడు ఉండాలని ఉద్దేశంతోనే ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణానికి శ్రీకారం చుట్టిందని గుర్తు చేశారు. ప్రతి ఒక్కరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. మహిళలు పురుషులతో సమానంగా అన్ని రంగాల్లో రాణించాలని ఉద్దేశంతోనే మహిళలందరికీ డ్వాక్రా సంఘాలుగా ఏర్పాటు చేసి ఎన్నో కొత్త పథకాలను ప్రవేశపెట్టి వారి ఆర్థిక బలోపేతానికి కృషి చేస్తుందని అన్నారు. గత ప్రభుత్వాలు ఎలాంటి అభివృద్ధి చేయకుండానే మోసపూరిత వాగ్దానాలతో పది సంవత్సరాలు దోచుకున్నారని అన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం కు మహిళలు అండగా నిలిచి మరిన్ని అభివృద్ధి పథకాలకు సహకారం అందించాలని పిలుపునిచ్చారు. ఇందిరమ్మ చీరలను నాణ్యతతో కూడిన చీరలను అందించిందని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ డిసిసి అధ్యక్షుడు కైలాస్ శ్రీనివాస్ రావు, పిసిసి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఇంద్రకరణ్ రెడ్డి, జిల్లా గ్రంథాలయ చైర్మన్ మద్ది చంద్రకాంతరెడ్డి, మాజీ జెడ్పిటిసి తీగల తిరుమల గౌడ్, జిల్లా కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి అబ్రబోయిన స్వామి, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు అనంతరెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్ రాజు ,మాజీ సర్పంచులు ఐరన్ నరసయ్య, నల్లపూ అంజలి శ్రీనివాస్, ఎంపీడీవో ప్రవీణ్ కుమార్, ఏపీఎం రాజు , మహిళా సమాఖ్య ప్రతినిధులు, మహిళా సంఘాలు, గ్రామస్తులు పాల్గొన్నారు.

# డీసీసీ అధ్యక్షుడిగా కైలాష్ నేత...!!!

విధేయతకు పట్టం కట్టిన అధిష్టానం

విద్యార్థి ఉద్యమ నేతగా, సీఎం అనుచరుడిగా గుర్తింపు

జిల్లా ముఖ్య నేతల అండదండలతో అధ్యక్ష పదవి

నల్గొండ జిల్లా ప్రతినిధి కురుపాటి గణేష్



**నల్గొండ జిల్లా నవంబర్ 24 (అఖండ భూమి న్యూస్):** జిల్లా కాంగ్రెస్ కమిటీ (డీసీసీ) అధ్యక్షుడిగా పున్నా కైలాష్ నేత నియమితుల య్యారు. ఈ మేరకు శనివారం రాత్రి అఖిల భారత కాంగ్రెస్ కమిటీ (ఏఐసీసీ) ప్రధాన కార్యదర్శి కేసీ వేణుగోపాల్ జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుల నియామకాలను ప్రకటించారు. పార్టీ అధిష్ఠానం ఆదేశాల మేరకు జిల్లాలో ఇటీ వల ఏఐసీసీ పరిశీలకులు పర్యటించి జిల్లా అధ్యక్షుని నియామకం కోసం అభి ప్రాయ సేకరణ చేపట్టారు. ఆశావహుల నుంచి దరఖాస్తులను స్వీకరించడం తోపాటు ఎంపీలు, ఎమ్మెల్యేలు, పార్టీ సీనియర్ నాయకుల నుంచి అభిప్రాయా లను స్వీకరించారు. పరిశీలకులు ఇచ్చిన నివేదిక ఆధారంగా నల్లగొండ జిల్లా అధ్యక్షునిగా పున్న కైలాష్ నేతను నియమించారు..

### పార్టీ విధేయుడిగా..

పున్నా కైలాస్ కు మొదటి నుంచి పార్టీ విధేయుడిగా పేరుంది. ముఖ్యమంత్రి రేవంత్రెడ్డి అనుచరుడిగా పార్టీలో గుర్తింపు లభించింది. 2014లో తెలంగాణ ఏర్పాటు తరువాత రాష్ట్రాన్ని ఇచ్చిన కాంగ్రెస్ పార్టీపై కృతజ్ఞతతో కాంగ్రెస్ పార్టీలో చేరారు. 2014, 2018 ఎన్నికల్లో మునుగోడు నియోజకవ ర్గం నుంచి ఎమ్మెల్యే టికెట్ ఆశించారు. మునుగోడు ఉప ఎన్నికల్లో ఎమ్మెల్యే టికెట్ను ఆశించారు. అయితే అప్పటి పరిణామాల దృష్ట్యా పాల్వాయి స్రవంతికి పార్టీ టికెట్ ఇచ్చింది. 2023 లో టికెట్ ఆశించినా.. ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాలె్రడ్డి తిరిగి కాంగ్రెస్ పార్టీలో చేరారు. అధిష్ఠానం ఆయ నకు టికెట్ ఇవ్వడంతో రాజగోపాలె్రడ్డి గెలుపు కోసం పనిచేశారు. ఆ తరువాత భువనగిరి లోక్సభటికెట్ ఆశించినా అధిష్ఠానం చామల కిరణ్కుమార్ రెడ్డికి ఇచ్చింది. అయితే పార్టీ పరంగా 2014 నుంచి 2022 వరకు టీపీసీసీ అధికార ప్రతినిధిగా, ఆ తరు వాత నుంచి ఇప్పటివరకు టీపీసీసీ కార్యదర్శిగా పనిచేస్తున్నారు. రాష్ట్రంలోనే పద్మశాలి సామాజికవ ర్గం నుంచి ఒక్కరే ఉన్న పున్నా కైలాష్కు అధిష్టానం జిల్లా అధ్యక్షునిగా అవకాశం కల్పించింది. జిల్లా ముఖ్యనేతల అండదండలతోనే ఆయనకు అధ్యక్ష పదవి దక్కినట్లు పార్టీ వర్గాలు పేర్కొన్నాయి..

### విద్యార్థి ఉద్యమాల్లో...

ఉస్మానియా యూనివర్సిటీలో చదువుకున్న సమయంలోనే పున్నా కైలాష్ నేత రీసర్చ్ స్కాలర్స్ అసోసి యేషన్ అధ్యక్షునిగా పనిచేశారు. ఆ తరువాత తెలంగాణ ఉద్యమ సమ యంలో క్రియాశీలంగా వ్యవహరిం చారు. తెలంగాణ ఉద్యమంలో ఓయూ విద్యార్థి నేతగా, విద్యార్థి జేఏసీ వ్యవస్థాపక సభ్యునిగా ఉన్నారు. ఆ తరు వాత ఉస్మానియా యూనివర్సిటీ జేఏసీ అధ్యక్షు నిగా, తెలంగాణ జేఏసీ అధికార ప్రతినిధిగా తెలం గాణ ఉద్యమంలో పనిచేశారు. ఉద్యమ సమయం లో ఆయనపై పోలీసులు 153 కేసులు నమోదు చేశారు. 45 రోజులు జైలు జీవితం గడిపారు..

### పార్టీ బలోపేతానికి కృషి చేస్తా : పున్నా కైలాష్ నేత

సీఎం రేవంత్ రెడ్డి, టీపీసీసీ అధ్యక్షుడు బొమ్మ మహేష్ కుమార్ గౌడ్,సారథ్యంలో, జిల్లాలోని పార్టీ ప్రజాప్రతినిధులు, సీనియర్, ముఖ్య నేతల అండదండలతో పార్టీ బలోపేతానికి కృషి చేస్తా. పార్టీ కోసం పని చేసే కార్యకర్తలకు సహ కారం అందిస్తూ, అందరికి అందుబాటులో ఉంటా. రాహుల్ గాంధీని ప్రధానిని చేయడమే లక్ష్యంగా పనిచేస్తా. రాహుల్ గాంధీ. మల్లికార్జున ఖర్గే, కేసీ వేణుగోపాల్, మీనాక్షి నటరాజన్ తోపాటు నా నియామకానికి సహక రించిన మాజీ మంత్రి జానారెడ్డి, మంత్రులు కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి, ఉత్తమ్ కుమార్ రెడ్డి, ఎంపీలు కుందూరు రఘువీర్ రెడ్డి, కిరణ్ కుమార్ రెడ్డి, మునుగోడు నియోజకవర్గ శాసనసభ్యులు రాజ్ గోపాల్ రెడ్డి, నకిరేకల్ నియోజకవర్గ శాసనసభ సభ్యులు వేముల వీరేశం, నాగార్జునసాగర్ నియోజకవర్గ శాసనసభ్యులు కుందూరు జైవీర్ రెడ్డి, దేవరకొండ నియోజకవర్గం శాసనసభ్యులు బాలునాయక్, మిర్యాలగూడ నియోజకవర్గం మిర్యాలగూడ నియోజకవర్గ శాసనసభ్యులు లక్ష్మారెడ్డికి ధన్యవాదాలు...

# కార్మిక వర్గానికి నష్టం చేసే లేబర్ కోడ్లను రద్దు చేయాలి....

సిఐటీయు డిమాండ్...



**భువనగిరి నవంబర్ 24. (అఖండభూమి న్యూస్):** కార్మికుల వర్గానికి తీరని నష్టం చేసే నాలుగు లేబర్ కోడ్లను ప్రభుత్వం వెంటనే రద్దు చేయాలని సిఐటీయు జిల్లా అధ్యక్షులు కోమటిరెడ్డి చంద్రారెడ్డి, కార్యదర్శి కల్లూరి మల్లేశం లో ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సోమవారం నాడు ఈ యాదాద్రి భువనగిరి జిల్లా కేంద్రంలోని సిఐటీయు కార్యాలయంలో జరిగిన జిల్లా ఆఫీస్ బేరర్స్ సమావేశం సందర్భంగా వారు మాట్లాడుతూ దేశ స్వాతంత్రానికి పూర్వం కార్మికులు పోరాడి సాధించుకున్న 29 చట్టాలను రద్దు చేసి, వాటి స్థానంలో కార్పొరేట్ యాజమాన్యాలకు మేలు చేసే నాలుగు లేబర్ కోడ్లను నరేంద్ర మోడీ ప్రభుత్వం తీసుకు వచ్చిందని ఆరోపించారు. నూతన లేబర్ కోడ్లను అమలు కోసం నవంబర్ 21న నోటిఫికేషన్ విడుదల చేసిందని తెలిపారు. వెంటనే నోటిఫికేషన్ ను ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు. నవంబర్ 26న లేబర్ కోట్లకు వ్యతిరేకంగా దేశవ్యాప్తంగా జరిగే నిరసన కార్యక్రమంలో కార్మికులు, ప్రజా సంఘాల నాయకులు పెద్ద ఎత్తున పాల్గొని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. కార్మికుల పనిగంటలను ఎనిమిది నుండి 12 గంటలకు పెంచుతూ, కార్మిక సంఘాలు ఏర్పాటు చేసుకునే హక్కు, సమ్మెహక్కును ప్రశ్నార్థకం చేస్తూ యాజమాన్యాలకు అనుకూలంగా అనేక అంశాలను లేబర్ కోడ్లలో పొందుపరిచి, కార్మిక వర్గ ఉనికికే ప్రమాదం తీసుకువచ్చే విధంగా వ్యవహరిస్తున్నారని ఆరోపించారు. 300 లోపు కార్మికులు పనిచేసే పరిశ్రమలను యాజమాన్యాలు ఏ విధమైన అనుమతులు లేకుండా నష్టాలు వస్తున్నాయి అనే పేరుతో మూసివేసే అధికారం యాజమాన్యాలకు కట్టుబెట్టారని చెప్పారు. పరిశ్రమలలో పర్యవేక్షణ చేసే ఫ్యాక్టరీస్ ఇన్స్పెక్టర్ను తొలగించి వారి స్థానంలో ఫెసిలిటేటర్ ను తీసుకువచ్చారని తెలిపారు. మరోవైపు పరిశ్రమలలో సంవత్సరాల తరబడి పని చేసే వారిని పర్మినెంట్ చేసే విధానం ఎత్తివేసారని అన్నారు. ఫిక్స్ టర్మ్ ఎంప్లాయ్మెంట్ను తీసుకువచ్చి కార్మికులకు పని భద్రత లేకుండా చేస్తున్నారని మండిపడ్డారు. నరేంద్ర మోడీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చినటువంటి నేటి వరకు కార్పొరేటు అధిపతులకు 16 లక్షల కోట్ల రూపాయలు రుణమాఫీ చేశారని వివరించారు. కార్మికులకు కనీస వేతనాల గురించి ఏనాడు పట్టించుకున్న దాఖలాలు నరేంద్ర మోడీ ప్రభుత్వానికి లేవని గుర్తు చేశారు. దేశంలో అనేక ప్రభుత్వ రంగ సంస్థలు లక్షలాది మందికి ఉద్యోగ, ఉపాధి కల్పించి దేశ సంపదను సృష్టిస్తున్న ప్రభుత్వ రంగ సంస్థలను కారు చౌకగా తన అన్యాయులు అయినా అంబానీ, ఆదానిలకు నరేంద్ర మోడీ ప్రభుత్వం కట్టబెడుతూ, దేశ ప్రజల భవిష్యత్తును ప్రస్తాదకం చేస్తుందని అన్నారు. బీమా, టెలికం, బ్యాంకు రంగాలను సైతం విస్తృత ప్రైవేటు పెట్టబడులకు అవకాశం ఇచ్చి ప్రభుత్వ రంగ సంస్థలను ప్రైవేటుపదం చేయడమే లక్ష్యంగా ముందుకు సాగుతున్నారని విమర్శించారు. ప్రభుత్వ రంగ సంస్థలను ప్రైవేట్ పరం చేస్తూ, కార్మికుల మేలుకోసమే లేబర్ కోట్లను తీసుకువచ్చామని నమ్మబల్కుతున్నారని ధ్వజమెత్తారు. కార్మిక హక్కులను కాపాడడం కోసం లేబర్ కోట్లకు వ్యతిరేకంగా జరిగే పోరాటంలో కార్మికులు, ప్రజలు భాగస్వామ్యమై నరేంద్ర మోడీ ప్రభుత్వాలను తిప్పి కొట్టాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు దాసరి పాండు, దోనూరు నర్సిరెడ్డి, మాయ కృష్ణ, సుబ్బురు సత్యనారాయణ, నకిరేకంటి రాము, సహాయ కార్యదర్శులు గొరిగే సోములు, తుర్కపల్లి సురేందర్, సిలివేరు రమాకుమారి, పైళ్ళ గణపతి రెడ్డి, పొట్ట యాదమ్మ, చేక్క రమేష్, కోశాధికారి ఎండి పాషా, తదితరులు పాల్గొన్నారు....

## ఫోటో జర్నలిస్టు నూతన కార్యవర్గం ఎన్నిక....



**యాదగిరిగుట్ట నవంబర్ 24. (అఖండభూమి న్యూస్):** యాదాద్రి భువనగిరి జిల్లా కేంద్రంలో జిల్లా తెలంగాణ ఫోటో జర్నలిస్టు అసోసియేషన్ (టిపిజేఏ) జిల్లా స్థాయి సమావేశం జరిగింది. ఈ సమావేశానికి రాష్ట్ర వ్యవస్థాపక అధ్యక్షులు జి భాస్కర్ ముఖ్యఅతిథిగా హాజరై ఫోటో జర్నలిస్టు సమస్యలపై వివరించారు. ఫోటో జర్నలిస్టులకు సముచిత స్థానం కల్పించేందుకు ప్రభుత్వం కృషి చేయాలని డిమాండ్ చేశారు. అనంతరం నూతన కమిటీ జిల్లా అధ్యక్షుడిగా గంధ మల్ల రాజు ఆంధ్రజ్యోతి, ఉపాధ్యక్షులుగా కృపానగరం పనిధర్ వార్త, గుజ్జ నరేష్ నమస్తే తెలంగాణ, ప్రధాన కార్యదర్శిగా దేశ్ పాండే నరసింహ, సహాయ కార్యదర్శిగా కర్రె గణేష్, కోశాధికారిగా మొగిలిపాక కనకరాజు, ప్రచార కార్యదర్శిగా కృపా నగరం అభిషేక్ ఆంధ్రప్రభ లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు ప్రకటించారు. ఈ కార్యక్రమంలో ఫోటో జర్నలిస్టు యూనియన్ నాయకులు, తదితరులు పాల్గొన్నారు....

## తమ పోషణలను పట్టించుకోని కుమారుల నుండి తమ భూమిని ఇప్పించాలి.....

జిల్లా కలెక్టర్ ను కోరిన వృద్ధ తల్లిదండ్రులు...




**ఆలేరు నవంబర్ 24. (అఖండభూమి న్యూస్):** యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు మండలంలోని కొలనుపాక గ్రామానికి చెందిన సీనియర్ సిటిజన్స్ ధర్మ రమణమ్మ సోమిరెడ్డి దంపతులు తాము కనిపెంచి, పెద్ద చేసిన కొడుకులు తమ బాగోగులు పట్టించుకోవడంలేదని, జీవన భృతి సైతం ఇవ్వడం లేదని కోరుతూ సోమవారం నాడు జిల్లా కలెక్టర్ కార్యాలయంలో కలెక్టర్ హనుమంతరావు నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమానికి హాజరై తమకు న్యాయం చేయాలని వినతి పత్రాన్ని అందజేశారు. తాము కష్టపడి సంపాదించిన సుమారు 12 ఎకరాల భూమిని ఇద్దరు కోట్ల సమానంగా పంపిణీ చేశామని తెలిపారు. ఆ భూమిని తిరిగి తమ పేరుకు మార్చాలని ఈ సందర్భంగా వారు జిల్లా కలెక్టర్ ను కోరారు. ఇటీవల జిల్లాలోని వలిగొండ మండలంలో గల ఆరూరుకు చెందిన సీనియర్ సిటిజన్ సమస్యను పరిష్కరించి, కొడుకుకు చేసిన గిఫ్ట్ డిడి రద్దు చేయడంతో వారు కలెక్టర్ సేవలను కొనియాడారు. సమస్యను కూడా పరిష్కరించి, తమకు భూమిని అప్పగించాలని కోరారు.....

## స్థానిక సంస్థల ఎన్నికల షెడ్యూల్డ్ కు ముందే చేనేత రుణమాఫీ చేయాలి....

చేనేత కార్మిక సంఘం డిమాండ్....



**మోత్కూర్ నవంబర్ 24. (అఖండభూమి న్యూస్):** స్థానిక సంస్థల ఎన్నికల షెడ్యూల్డ్ కు ముందే చేనేత కార్మికుల రుణమాఫీ అమలు చేయాలని చేనేత కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి గుండు వెంకట నర్సు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సోమవారం నాడు యాదాద్రి భువనగిరి జిల్లా మోత్కూర్ పట్టణ కేంద్రంలో ఆయన చేనేత కార్మికతతో కలిసి ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ చేనేత కార్మికుల సమస్యలు పరిష్కరించి, ప్రభుత్వం ప్రకటించిన చేనేత రుణమాఫీ, నేతన్న భరోసా లను వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేస్తూ చేనేత, జౌళి శాఖ కమిషనర్ కార్యాలయం ముందు చేనేత కార్మిక సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన ఆందోళనకు స్పందించిన ప్రభుత్వం చేనేత రుణమాఫీకి 33 కోట్ల రూపాయలను విడుదల చేసినట్లు ప్రకటన చేసి, ఆర్థిక శాఖకు నిధులు కూడా విడుదలకు ప్రభుత్వం ఆదేశాలు ఇచ్చినట్లు తెలిపిందని అన్నారు. వెంటనే ఆందోళన సందర్భంగా ఇచ్చిన హామీలను అమలు చేస్తూ, చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు. చేనేత కార్మికుల బ్యాంకు ఖాతాలలో జమ చేసే విధంగా చర్యలు చేపట్టాలని కోరారు. స్థానిక సంస్థల ఎన్నికల షెడ్యూల్డ్ విడుదలయితే జాప్యం జరిగే అవకాశం ఉందని ఆందోళన వ్యక్తం చేశారు. ప్రభుత్వం ప్రకటించి దాదాపు 18 నెలలు కావడంతో అప్పులు కట్టాలని బ్యాంకు అధికారులు చేనేత కార్మికులను వేధిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. స్థానిక ఎన్నికల షెడ్యూల్ ముందే రుణమాఫీ అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో చేనేత కార్మిక సంఘం నాయకులు జేల్ల నాందేవ్, సత్యనారాయణ, వడ్డేపల్లి లక్ష్మణ్, చింతకింది సోమరాజు, తదితరులు పాల్గొన్నారు....

## చండూరు మండలం గ్రామ పంచాయతీల రిజర్వేషన్లు...!!!

**ప్రతినిధి కురుపాటి గణేష్ చండూరు మండలం నవంబర్ 24 (అఖండ భూమి న్యూస్):** మండల పరిధిలో ఉన్న 19 గ్రామ పంచా యితీలకు ఆదివారం చండూరు ఆర్డీఓ శ్రీదేవి గ్రామ పంచాయితీ సర్పంచ్ రిజర్వేషన్లను లాటరీ సిస్టం ద్వార ఖరారు చేశారు. బంగారిగడ్డ ( బిసి మహిళ), బోడింగిపర్తి ( ఎస్సీ మహిళ), చామ లపల్లి ( బిసి జనరల్), చొప్పరివారి గూడెం ( బిసి జనరల్), దోని పాములు ( జనరల్ మహిళ), గొల్లగూడెం ( జనరల్ మహిళ), గుండ్రపల్లి ( జనరల్ మహిళ), ఇడికూడ (జనరల్ మహిళ), జోగి గూడెం ( జనరల్), కస్తాల ( ఎస్సీ జనరల్), కొండాపురం ( జన రల్ ), నెర్మట ( ఎస్సీ మహిళ), పడమటితాళ్ల ( జనరల్), పుల్లెంల ( బిసి జనరల్), శిర్ధపల్లి ( ఎస్సీ జనరల్ ), తాస్కాని గూడెం ( బీసీ మహిళ), తిమ్మారెడ్డి గూడెం ( జనరల్ మహిళ), తుమ్మలపల్లి ( జనరల్) ఉడుతలపల్లి ( జనరల్ )...

## మరణం తర్వాతే వీరుని చరిత్ర మొదలవుతుంది....



**ఆలేరు నవంబర్ 24. (అఖండభూమి న్యూస్):** పాలకుల దోపిడీ, దుర్మార్గాలను యదేచ్ఛగా కొనసాగించేందుకు హింస మార్గాన్నే అనుసరిస్తున్నారు. అహింస పరమో ధర్మ అంటున్నారు. ప్రజాస్వామ్యాన్ని నమ్మించారు. హింస రాజ్యాంగ మలిచారు. జాతి అభివృద్ధి కోసమని నమ్మబలికారు. దేశ సంపదను కార్పొరేట్లకు కట్టబెట్టారు. దేశ ప్రజల ఐక్యతను మతాల పేరుతో విచ్ఛిన్నం చేసేందుకు కుట్రలు చేశారు. ప్రజలను కుట్ర దారులు అంటున్నారు. అమెరికా, ఇంగ్లాండ్, ఇజ్రాయిల్ దేశం ఏదైనా కావచ్చు. చేగువేరా, అల్లూరి, భగత్ సింగ్, బీర్సాముండా, కొమరం భీమ్, రాంజీ, మాడ్వీ హిడ్మా ఎవరైనా కావచ్చు. ప్రాంతం ఏదైనా, పాలకులు ఎవరైనా, ప్రజల యోధుల అంతమే పంతంగా సాగిస్తున్నారు. బావ దరిద్రంలో మునిగారు. భౌతిక నిర్మూలనకు బరితెగించి, ముందుకు సాగుతున్నారు. మనిషిని భౌతికంగా నిర్మూలించారు కానీ, ఉద్యమాలను నిలువరించలేరు. పోరాటయోధుల ఆశయాలను సమాధి చేయలేదు. జనం కోసం బ్రతికిన చరిత్ర, జనం గుండెల్లో హాజరామరం, అమరులు చరిత్రకెక్కిన శిల్పాలు, ప్రజల మనసుల్లో చెదిరిపోని స్వప్నాలు. అమరవీరుల ఆశయాల సాధన కోసం అన్ని వర్గాల ప్రజలు సంగటితంగా ముందుకు సాగాలి....

## గట్టుప్పల్ మండల గ్రామ పంచాయితీ సర్పంచ్ ల రిజర్వేషన్ల వివరాలు...!!!

**ప్రతినిధి భీమనపల్లి లింగస్వామి గట్టుప్పల్ మండలం నవంబర్ 24 (అఖండ భూమి న్యూస్):** గట్టుప్పల మండలంలోని 7 గ్రామ పంచాయితీల సర్పంచ్ల రిజర్వేషన్ల ను ఆదివారం చండూరు ఆర్డీఓ శ్రీదేవి ఖరారు చేశారు. గ్రామ పంచాయితీ వారిగా సర్పంచ్ రిజర్వేషన్ వివరాలు : అంతంపేట ( జనరల్ మహిళ), గట్టుప్పల (జనరల్), ఖమ్మగూడెం ( బిసి మహిళ, నామాపురం ( ఎస్సీ జనరల్), శేరిగూడెం ( బిసి జనరల్), తేరట్టుపల్లి (జనరల్), వెల్మకన్నే (జనరల్ మహిళ) గా ఖరారు చేశారు...

## హిడ్మా ఎన్కౌంటర్ పై అనుమానాలు....

జాతీయ మానవ హక్కుల కమిషన్కు ఫిర్యాదు....



**హైదరాబాద్ నవంబర్ 24. (అఖండభూమి న్యూస్):** మావోయిస్టు అగ్ర నాయకులు హిడ్మా ఎన్కౌంటర్ పై అనుమానాలను వ్యక్తం చేస్తూ న్యాయవాది కె విజయ్ కిరణ్ జాతీయ మానవ హక్కుల కమిషన్ను ఆశ్రయించారు. ఎన్కౌంటర్ బూటకం అయ్యే అవకాశం పై సమగ్ర దర్యాప్తు జరిపించాలని కోరారు. ఎఫ్ఐఆర్ నెంబర్లు 52/2025, 53/2025లో అనుమానాస్పద అంశాలు ఉన్నాయని తెలిపారు. జాతీయ మనోహక్కుల మార్గదర్శకాల ప్రకారం పోలీసులపై ఎఫ్ ఐ ఆర్ నమోదు కాలేదని అన్నారు. దర్యాప్తు తటస్థంగా జరగలేదని ఆయన ఆరోపించారు. బుటకపు ఎన్కౌంటర్లు అయితే ప్రభుత్వ తప్పిదమని వ్యాఖ్యానించారు....

## కార్మిక హక్కుల కోసం నిరంతర కృషి చేస్తాం....

ఎమ్మెల్సీ నవీన్ ....





**యాదగిరిగుట్ట నవంబర్ 24. (అఖండభూమి న్యూస్):** తెలంగాణ రాష్ట్రంలో కార్మిక వర్గం హక్కుల కోసం తెలంగాణ రాజ్యాధికార పార్టీ నిరంతరం కృషి చేస్తుందని ఆ పార్టీ వ్యవస్థాపక అధ్యక్షులు, ఎమ్మెల్సీ చింతపండు నవీన్ అలియాస్ తీన్మార్ మల్లన్న అన్నారు. సోమవారం నాడు యాదాద్రి భువనగిరి జిల్లా యాదగిరిగుట్ట మండలంలోని పెద్ద కందుకూరు గ్రామంలో గల ప్రీమియర్ ఎక్స్ ప్లాజివ్స్ లిమిటెడ్ కంపెనీ ముందు తెలంగాణ రాజ్యాధికార పార్టీ అనుబంధ కార్మిక సంఘం జెండా కార్యక్రమానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరై ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అవలంబిస్తున్న కార్మిక వ్యతిరేక విధానాలను తిప్పి కొట్టేందుకు కార్మికులు రాజకీయాలకు అతీతంగా సంఘటితం కావలసిన ఆవశ్యకతను వివరించారు. కార్మిక హక్కుల కోసం జరిగే ప్రతి పోరాటంలో తెలంగాణ రాజ్యాధికార పార్టీ అండదండగా ఉంటుందని హామీ ఇచ్చారు. అనేక సంవత్సరాలుగా పరిశ్రమలో వేతన ఒప్పందాలు చేసిన కార్మిక సంఘాలు కార్మికుల హక్కులను కాలరాస్తూ, యాజమాన్యాలకు మోకరించడం వలన కార్మికుల జీవితాలు దుర్భరంగా మారాయని ఆవేదన వ్యక్తం చేశారు. తెలంగాణ రాజ్యాధికార పార్టీ అనుబంధ కార్మిక సంఘం గత వేతన ఒప్పందాలను, ప్రస్తుత కార్మిక సంఘాల నాయకుల పనితీరును ఎప్పటికప్పుడు ఎండగడుతూ, కార్మిక హక్కుల పరిరక్షణ కోసం నిరంతరం కృషి చేస్తుందని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రాజ్యాధికార పార్టీ రాష్ట్ర కార్యనిర్వహక అధ్యక్షులు సుధాగాని హరిశంకర్ గౌడ్, క్రమశిక్షణ సంఘం చైర్మన్ బంధారపు నరసయ్య, రాష్ట్ర కార్యదర్శి ప్రవీణ్ కుమార్ రాజు, టి ఆర్ కె వి నాయకులు పల్లెర్ల స్వామి, గంధమల్ల రవి, నల్ల అశోక్, సుధాకర్, పుప్పాల నరేష్, చింతపండు ప్రభాకర్, వెంకటేష్, బి ఎం ఎస్ నాయకులు చిరిగే శ్రీనివాస్, తెలుగుదేశం పార్టీ నాయకులు రేగు బాల నరసయ్య, తెలంగాణ రాజ్యాధికార పార్టీ నాయకులు తిరుమని నాగరాజు గౌడ్, బి లింగం యాదవ్, కార్మిక సంఘం నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు....



# ఐటీఆర్ దాఖలు చేసే ముందు ఈ రెండు పనులు చేయండి.. లేకుంటే మీకు రీఫండ్ రాదు!




ఫారం 26 అనేది మీ పాన్ నంబర్ నుండి ఎంత పన్ను తగ్గించబడిందో, ఎంత పన్ను జమ అవుతుందో చూపించే పన్ను క్రెడిట్ స్టేట్‌మెంట్. ఇందులో జీతం, బ్యాంకు వడ్డీ, ఆస్తి కొనుగోలు, మ్యూచువల్ ఫండ్ పెట్టుబడి వంటి సమాచారం ఉంటుంది. ఇందులో ఏదైనా ఎంట్రీ తప్పిపోతే.. ప్రతి సంవత్సరం ఆదాయపు పన్ను రిటర్న్ (ఐటీఆర్) దాఖలు చేసే సమయం వచ్చినప్పుడు చాలా మంది పన్ను చెల్లింపుదారులు తొందరపడి తమ రిటర్న్‌లను దాఖలు చేస్తారు. కానీ మీరు ఆదాయపు పన్ను శాఖ నుండి నోటీసు అందుకోకూడదనుకుంటే లేదా మీ పన్ను వాపసు నిలిచిపోయినట్లయితే, దాఖలు చేసే ముందు, ఖచ్చితంగా ఫారమ్ 26%వార్షిక సమాచార ప్రకటన తనిఖీ చేయండి. ఫారం 26% అనేది మీ పాన్ నంబర్ నుండి ఎంత పన్ను తగ్గించబడిందో, ఎంత పన్ను జమ అవుతుందో చూపించే పన్ను క్రెడిట్ స్టేట్‌మెంట్. ఇందులో జీతం, బ్యాంకు వడ్డీ, ఆస్తి కొనుగోలు, మ్యూచువల్ ఫండ్ పెట్టుబడి వంటి సమాచారం ఉంటుంది. ఇందులో ఏదైనా ఎంట్రీ తప్పిపోతే, మీరు పన్ను క్రెడిట్ పొందడంలో సమస్యను ఎదుర్కోవలసి ఉంటుంది. అందువల్ల రిటర్న్ దాఖలు చేసే ముందు అన్ని ఎంట్రీలు సరిగ్గా నమోదు అయ్యాయో నిర్ధారించుకోవడం ముఖ్యం.

**ఫారమ్ 26% ని తనిఖీ చేయాలి:**

అనేది ఫారం 26% కంటే ఎక్కువ సమాచారాన్ని అందించే వివరణాత్మక పత్రం. ఇది బ్యాంకు నుండి పొందిన వడ్డీ, డివిడెండ్, షేర్లు, మ్యూచువల్ ఫండ్ల కొనుగోలు, అమ్మకం, అద్దె, విదేశీ లావాదేవీలు, క్రెడిట్ కార్డ్ ఖర్చుల గురించి సమాచారాన్ని కలిగి ఉంటుంది. అనేది మీ మొత్తం ఆర్థిక ప్రొఫైల్ బ్లూప్రింట్, ఇది పన్ను శాఖ వద్ద అందుబాటులో ఉంటుంది. మీరు మీ ఐటీఆర్‌లో ఎటువంటి సమాచారాన్ని పూరించకపోయినా, అదిలో నమోదు చేయబడితే, మీకు తర్వాత ఆదాయపు పన్ను శాఖ నుండి నోటీసు రావచ్చు. అందువల్ల ని తనిఖీ చేయడం చాలా ముఖ్యం. అలాగే ఏదైనా వ్యత్యాసం గమనించినట్లయితే, పోర్టల్‌లో అభిప్రాయాన్ని అందించండి.

**ఎప్పటి వరకు ఐటీఆర్ దాఖలు చేయవచ్చు?**

2025-26 అసెస్‌మెంట్ సంవత్సరానికి ఐటీఆర్ దాఖలు చేయడానికి చివరి తేదీ జూలై 31, 2025 (ఆడిట్ కాని సందర్భాలలో). ఫారమ్‌లు ఇంకా పూర్తిగా అప్‌డేట్ చేసినప్పటికీ.. మీరు ఫారమ్ 26% ని తనిఖీ చేయడం ద్వారా మీ ఐటీఆర్ ని ఇప్పుడే ప్రారంభించవచ్చు. ఫారమ్ 26% ని తనిఖీ చేయడం ఒక చిన్న దశ కానీ చాలా ముఖ్యమైన దశ. ఇది మీ రిటర్న్‌ను సరిగ్గా ఉంచడమే కాకుండా, పన్ను వాపసులో జాప్యం, నోటీసు వంటి సమస్యలను కూడా నివారించవచ్చు.

# ఎంపానెల్‌మెంట్ కు సంబంధం లేకుండా పునఃపరిశీలన చెయ్యాలి

జర్నలిస్టుల అక్రిడిటేషన్ వ్యవస్థలో జర్ణలిస్టులకు ఏర్పడిన అన్యాయాలు, కొత్త షరతుల వల్ల ఏర్పడిన తీవ్రమైన సమస్యలు, ఎంపానెల్‌మెంట్‌ను అక్రిడిటేషన్ కు అడ్డంకిగా మార్చిన వాటిపై అత్యవసర పునఃపరిశీలన




**విజయవాడ నవంబర్ 24 (అఖండ భూమి న్యూస్) :** జర్నలిస్టుల అక్రిడిటేషన్ వ్యవస్థలో జర్ణలిస్టులకు ఏర్పడిన అన్యాయాలు, కొత్త షరతుల వల్ల ఏర్పడిన తీవ్రమైన సమస్యలు, ఎంపానెల్‌మెంట్‌ను అక్రిడిటేషన్ కు అడ్డంకిగా మార్చిన వాటిపై అత్యవసర పునఃపరిశీలన చేసి సవరించి మార్గదర్శకాలు జారీ చేయాలని నేషనల్ యాక్టివ్ రిపోర్టర్స్ అసోసియేషన్ నారా ఫౌండర్ మరియు నేషనల్ ప్రెసిడెంట్ ఆఫ్ బండి సురేంద్రబాబు ఆధ్వర్యంలో స్మాల్ న్యూస్ పేపర్స్ ఎడిటర్లు విజయవాడలోని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర సమాచార శాఖ కమిషనర్ కార్యాలయంలో వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా డాక్టర్ బండి సురేంద్రబాబు మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ఇటీవల అక్రిడిటేషన్ విధానంలో చోటు చేసుకుంటున్న మార్పులు, ముఖ్యంగా ఎంపానెల్‌మెంట్ లేకపోతే అక్రిడేషన్ ఇవ్వలేమని ఐ%డ%పీఆర్ శాఖ తీసుకుంటున్న నిర్ణయాల వల్ల చిన్న పత్రికలు మరియు వేలాది జర్నలిస్టులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారన్నారు.. కమిషనర్ గారు ఈ సమస్యపై దృష్టి పెట్టాలని కోరుతున్నాము.. ఈ సమస్య కేవలం ఒక వృత్తి సమస్య కాదు. ఇది ప్రజాస్వామ్యానికి శ్వాస లాంటి మీడియా రంగం బలహీనపడే ప్రమాదానికి సంకేతం అన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా సుమారు 600 చిన్న పత్రికలకు కేవలం "ఎంపానెల్ లేదు" అనే ఒక్క కారణంతో అక్రిడేషన్ నిరాకరణ జరుగుతోంది. ఈ చిన్న పత్రికలలో పనిచేసే రిపోర్టర్లు నెలకు 4,000%-%8,000 సంపాదన, బయట అడ్వర్టైజ్ ఆదాయం లేదు, ప్రింటింగ్ ఖర్చులు తీరని పరిస్థితి, భద్రత లేకుండా ప్రమాదాల మధ్య పనిచేయడం. అలాంటి పరిస్థితిలో అక్రిడేషన్ అనేది వారి గౌరవయివారి హక్కు-వారి వృత్తికి గుర్తింపు మాత్రమే. ప్రభుత్వానికి అటువంటి అక్రిడేషన్‌ల వల్ల ఏ ఆర్థిక భారం లేదు, అయినా అక్రిడేషన్‌ను ఆయుధంలా ఉపయోగించడం బాధాకరమన్నారు.. ప్రభుత్వ ప్రకటనలకు ఎంపానెల్‌మెంట్ అవసరం నిజమే. కానీ ఏ జీవోలోనూ, ఏ కేంద్ర మార్గదర్శకాలలోనూ "ఎంపానెల్ లేకుంటే అక్రిడేషన్ ఇవ్వలేదు" అనే నిబంధన లేదు. ఇది పూర్తిగా కొత్తగా అధికారులు సృష్టించిన నియమం గతంలో ఎప్పుడూ లేని, చట్టపరమైన ఆధారం లేని, అమాయక జర్నలిస్టులపై భారంగా మారిన అన్యాయమన్నారు. గతంలో స్టేట్ హెడ్‌క్వార్టర్స్ అక్రిడేషన్ కోసం రెగ్యులారిటీ, సర్క్యులేషన్, రిజిస్ట్రేషన్, ఈ-ఫైలింగ్, ఆడిట్ రిపోర్ట్స్ చూసి అక్రిడేషన్లు జారీ చేసేవారు. ఇవేవీ ఇప్పుడు పరిశీలనలో లేవు. "ఎంపానెల్ లేదు కాబట్టి అక్రిడేషన్ లేదు" అని చెప్పడం ఎంతవరకు సమంజసం అని ప్రశ్నించారు. జర్నలిస్టులకు భూములు రావు, సబ్సిడీలు రావు, స్టేట్ లెవెల్ లో బస్సు పాస్ లేదు, రైల్వే పాస్ లేదు, రిస్క్ ఇన్సూరెన్స్ లేదు. అయినా అక్రిడేషన్‌పై ఇంత కఠినత ఎందుకు? ఇది జర్నలిస్టుల వృత్తిపైనే దాడి అన్నారు.. చిన్న పత్రికలే గ్రామీణ ప్రాంతాల్లో ప్రజాస్వామ్యానికి నిజమైన స్వరం. వీటిని మూయించినా, అణచినాప్రజాస్వామ్యం బలహీనపడుతుంది, ప్రజల సమస్యలు వెలుగులోకి రావు అన్నారు. ఎంపానెల్‌మెంట్‌ను అక్రిడేషన్ షరతుగా వెంటనే తొలగించాలి. సెంట్రల్ గైడ్‌లైన్స్, పాత జీవోల ప్రకారం అక్రిడేషన్ ప్రక్రియను అమలు చేయాలి. అక్రిడేషన్‌కు స్పష్టమైన, పారదర్శకమైన, రాతపూర్వక మార్గదర్శకాలు జారీ చేయాలి. కొత్త వెబ్సైట్‌లో ఉన్న సాంకేతిక లోపాలను తక్షణమే సరిచేయాలి. జిల్లా, రాష్ట్ర సమాచార అధికారులకు స్పష్టమైన అవగాహన కల్పించాలి. చిన్న పత్రికల రక్షణకు ప్రత్యేక పాలసీ రూపొందించాలి. గ్రామీణ మీడియాను బలోపేతం చేయడం ప్రభుత్వ బాధ్యత. ఇప్పటికే ఉన్న స్టేట్ హెడ్ క్వార్టర్స్ అక్రిడేషన్‌లను తిరస్కరించకుండా కొనసాగించాలనీ సురేంద్రబాబు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో "వార్తా ప్రపంచం" బండి బండి సురేంద్రబాబు, "అక్షర భూమి" ఎడిటర్ బిల్లా రాజు, "ప్రజాకాంక్ష" ఎడిటర్ పి. కృష్ణ, "భారత శక్తి" ఎడిటర్ కుమార్, "క్యాపిటల్ వాయిస్" ఎడిటర్ పి. బుచ్చిబాబు, "రాజధాని వాయిస్" ఎడిటర్ పూర్ణచంద్రరావు, "ప్రజా రిపోర్టర్" ఎడిటర్ రాజేష్, "ఆంధ్రరేఖ" ఎడిటర్ ఎం. వసంత్, "గుంటూరు నాడి" ఎడిటర్ ఏస్. భాస్కర్, "రఘురాం వార్తలు" ఎడిటర్ రఘురాం, "ఆంధ్ర రేఖ" బ్యూరో రాజేష్, "పల్నాడు వార్త" ఎడిటర్ మామిడి మహేష్, "ప్రజా పాలన" ఎడిటర్ పి. అప్పాజీ, విజయ సారథి స్టేట్ ఇన్చార్జి సిరివెళ్ల నాగరాజు, సీనియర్ జర్నలిస్ట్ విజయభాస్కర్ రెడ్డి పాల్గొన్నారు...




# విమానం అత్యవసరంగా ల్యాండింగ్ అయినప్పుడు వేగం ఎంత? ఎన్ని రకాల ల్యాండింగ్స్



రన్‌వే లేకపోతే, విమానం పొలం, నేల, గడ్డి లేదా నీటిపై ల్యాండ్ అవుతుంది. విమానం ఆగిన వెంటనే, అత్యవసర స్లయిడ్‌లను తెరిచి, ప్రయాణికులను త్వరగా ఖాళీ చేయిస్తారు. అగ్నిమాపక దళం, వైద్య బృందం వెంటనే సంఘటనా స్థలానికి చేరుకుంటాయి.. మే 21న ఢిల్లీ నుండి శ్రీనగర్‌కు ఇండిగో ఎయిర్‌లైన్స్ విమానంలో 227 మంది ప్రయాణికులకు ఆ ప్రయాణం మరపురాని అనుభవంగా మారింది. విమానం గాల్లో ఎత్తుకు చేరుకోగానే వాతావరణం మారిపోయింది. అలాగే అకస్మాత్తుగా భారీ వడగళ్ల తుఫాను, బలమైన అల్లకల్లోలం. అంటే గాలులు విమానాన్ని కుదిపేశాయి. పరిస్థితి చాలా తీవ్రంగా మారింది. పైలట్ విమానాన్ని అత్యవసరంగా ల్యాండింగ్ చేయాల్సి వచ్చింది. అంటే, విమానం షెడ్యూల్ చేసిన గమ్యస్థానానికి ముందే సమీపంలోని విమానాశ్రయంలో సురక్షితంగా ల్యాండ్ అయింది. అత్యవసర ల్యాండింగ్ అంటే ఏమిటి? దాని విధానం ఏమిటి? అటువంటి పరిస్థితిలో పైలట్ ఏం చేస్తారో తెలుసుకుందాం.

**అత్యవసర ల్యాండింగ్ ఎప్పుడు జరుగుతుంది?**

విమానం అకస్మాత్తుగా సాంకేతిక సమస్యను ఎదుర్కొన్నప్పుడు లేదా ఇంజిన్ వైఫల్యం, ఇంధన లీక్, క్యాబిన్ ఒత్తిడి కోల్పోవడం, ల్యాండింగ్ గేర్ సమస్యలు లేదా వైద్య అత్యవసర పరిస్థితి వంటి నిరంతర విమాన ప్రయాణాన్ని ప్రమాదకరంగా మార్చే ప్రమాదాన్ని ఎదుర్కొన్నప్పుడు పైలట్ అత్యవసర ల్యాండింగ్ అవసరం అవుతుంది.

**ఎన్ని రకాల అత్యవసర ల్యాండింగ్‌లు ఉన్నాయి?**

ఫెడరేషన్ ఏవియేషన్ అడ్మినిస్ట్రేషన్ నివేదిక ప్రకారం.. అత్యవసర ల్యాండింగ్‌లు ప్రధానంగా మూడు రకాలుగా ఉంటాయి.

బలవంతంగా ల్యాండింగ్ ఇంజిన్ అకస్మాత్తుగా ఆగిపోయినప్పుడు, వెంటనే ల్యాండ్ చేయవలసి వచ్చినప్పుడు.

ముందు జాగ్రత్త ల్యాండింగ్ ఇంధనం అయిపోవడం వంటి స్పష్టమైన ప్రమాదం ఉన్నప్పుడు పైలట్ ముందు జాగ్రత్త చర్యగా ల్యాండింగ్ చేస్తాడు.

ల్యాండింగ్ విమానం భూమిపై కాకుండా నీటిపై (నది, సరస్సు లేదా సముద్రం) దిగవలసి వచ్చినప్పుడు.

అత్యవసర ల్యాండింగ్ సమయంలో విమానం వేగం ఎంత?

సాధారణంగా సాధారణ ల్యాండింగ్‌లో విమానం వేగం గంటకు 240 నుండి 300 కి.మీ. కానీ అత్యవసర ల్యాండింగ్ సమయంలో పైలట్ వేగాన్ని తగ్గిస్తాడు. ఇది సాధారణంగా గంటకు 150 నుండి 200 కి.మీ.ల మధ్య ఉంటుంది. ఎందుకంటే ఎక్కువ వేగంతో ఆపడానికి ఎక్కువ దూరం అవసరం.

**అత్యవసర పరిస్థితుల్లో పైలట్ ఏమి చేస్తాడు?**

పైలట్ ప్రమాద సంకేతం అందుకున్న వెంటనే, అతను త్వరగా కొన్ని దశలను అనుసరిస్తాడు.

"మేడే" అని పిలవడం: ముందుగా, పైలట్ "మేడే మేడే మేడే" అని పిలవడం ద్వారా ఎయిర్ ట్రాఫిక్ కంట్రోల్ కి హెచ్చరిక చేస్తాడు.

ల్యాండింగ్ సైట్‌ను ఎంచుకోవడం: పైలట్ సురక్షితమైన ప్రదేశాన్ని ఎంచుకుంటాడు. సమీప రన్‌వే, హైవే, ఓపెన్ ఫీల్డ్.

వేగం, ఎత్తును నియంత్రించడానికి: ఫ్లాప్‌లు, ల్యాండింగ్ గేర్‌లను ఉపయోగించి, విమానం గాలిలో నిలిచిపోకుండా వేగం, ఎత్తును తగ్గిస్తారు.

గాలి దిశను పరిగణనలోకి తీసుకోవాలి: విమానం సహజంగా నెమ్మదించేలా ల్యాండింగ్ ఎల్లప్పుడూ గాలికి వ్యతిరేకంగా జరుగుతుంది.

ఇంజిన్ లేదా వ్యవస్థను ఆపివేయడం: ఇంజిన్‌కు మంటలు లేదా ప్రమాదం ఉంటే ఇంధన సరఫరా, విద్యుత్ వ్యవస్థను నిలిపివేస్తుంది.

ప్రయాణికులు సిద్ధం కావాలి: క్యాబిన్ సిబ్బంది ప్రయాణికులను "బ్రేస్ పొజిషన్" తీసుకోవాలని, సీట్ బెల్టులు బిగించుకోవాలని, మాస్క్‌లు ధరించాలని కోరుతున్నారు.

రన్‌వే లేకపోతే, విమానం పొలం, నేల, గడ్డి లేదా నీటిపై ల్యాండ్ అవుతుంది. విమానం ఆగిన వెంటనే, అత్యవసర స్లయిడ్‌లను తెరిచి, ప్రయాణికులను త్వరగా ఖాళీ చేయిస్తారు. అగ్నిమాపక దళం, వైద్య బృందం వెంటనే సంఘటనా స్థలానికి చేరుకుంటాయి.

# ఉబర్‌లో అడ్వాన్స్‌డ్ టిప్స్ ఫీచర్.. సెంట్రల్ కన్స్యూమర్ నోటీసు జారీ!




కేంద్ర వినియోగదారుల వ్యవహారాలు, ఆహార, ప్రజా పంపిణీ మంత్రి ప్రహ్లాద్ జోషి కూడా ఈ విషయంపై ఆందోళన వ్యక్తం చేశారు. ముందస్తు టిప్ వంటి పద్ధతులు చాలా ఆందోళన కలిగిస్తున్నాయని ఆయన సోషల్ మీడియా ప్లాట్‌ఫామ్ లోని ఒక పోస్ట్‌లో .. ఉబర్ తన అడ్వాన్స్‌డ్ టిప్ ఫీచర్‌కు సంబంధించి సెంట్రల్ కన్స్యూమర్ ప్రొటెక్షన్ అథారిటీ నోటీసు జారీ చేసింది. ఈ ఫీచర్ కింద, వేగవంతమైన సేవ పేరుతో కస్టమర్ల నుండి టిప్స్ తీసుకుంటున్నారు. దీనిని అన్యాయమైన వ్యాపార పద్ధతిగా వర్గీకరించింది. ఈ ఫీచర్‌పై ఉబర్ నుండి వివరణ కోరింది. అలాగే ఇది అదనపు ఛార్జీల కోసం కస్టమర్లపై ఒత్తిడి తెస్తున్నట్లుగా పేర్కొంది. కేంద్ర వినియోగదారుల వ్యవహారాలు, ఆహార, ప్రజా పంపిణీ మంత్రి ప్రహ్లాద్ జోషి కూడా ఈ విషయంపై ఆందోళన వ్యక్తం చేశారు. ముందస్తు టిప్ వంటి పద్ధతులు చాలా ఆందోళన కలిగిస్తున్నాయని ఆయన సోషల్ మీడియా ప్లాట్‌ఫామ్ %ఞ% లోని ఒక పోస్ట్‌లో పేర్కొన్నారు. వేగవంతమైన సర్వీస్ పేరుతో కస్టమర్లను ముందస్తుగా టిప్ ఇవ్వమని బలవంతం చేయడం లేదా ప్రేరేపించడం అనైతికమైనది.. దోపిడీకి దారితీస్తుందని పేర్కొన్నారు. ఈ ప్రవర్తన స్పష్టంగా అన్యాయమైన వాణిజ్య పద్ధతి. ఈ విషయంపై %జఙూా% దృష్టి సారించింది. ఆ తర్వాత అధికారం ఉబర్‌కు నోటీసు పంపి సమాధానం కోరిందని మంత్రి చెప్పారు. కస్టమర్ సంబంధిత సేవలన్నింటిలోనూ న్యాయంగా, పారదర్శకంగా, జవాబుదారీగా ఉండేలా చూసుకోవాలని ఆయన అన్నారు.

# బ్యాంకింగ్ మోసాలకు చెక్.. త్వరలో అన్ని సేవలకు ఒకటే నెంబర్?




ఇటీవల కాలంలో బ్యాంకింగ్ రంగంలో పెరిగిన టెక్నాలజీ కారణంగా ప్రజలు ఎక్కువగా తమ సొమ్మును బ్యాంకుల్లోనే నిల్వ ఉంచుకుంటున్నారు. ఈ నేపథ్యంలో మంచి ఉన్న చోటే చెడు ఉందనే చందాన బ్యాంకింగ్ రంగంలో మోసాలు కూడా పెరిగాయి. ఈ నేపథ్యంలో మోసాలపై కంప్లైంట్ చేయడానికి ఒక్కో బ్యాంక్ ఒక్కో నెంబర్ పెడుతుంది. ఇది వినియోగదారులకు ఇబ్బందిగా ఉండడంతో అన్ని బ్యాంకులు ఒకే నంబర్ వాడేలా చర్యలు తీసుకోబోతున్నారు. భారతదేశంలో త్వరలో బ్యాంకులు ఇన్‌కమింగ్ కాల్ సామర్థ్యాలతో వ్యక్తిగత జాతీయ కాలింగ్ నంబర్‌లను ఉపయోగించే అవకాశం ఉందని పలు నివేదికలు వెల్లడిస్తున్నాయి. ఈ చర్యలు ద్వారా అధికారిక కాల్స్‌ను కస్టమర్‌లు సులభంగా గుర్తించవచ్చు. అలాగే బ్యాంకింగ్ రంగ మోసాలు కూడా తగ్గే అవకాశం ఉందని నిపుణులు స్పష్టం చేస్తున్నారు. ప్రస్తుతం బ్యాంకులు "1600%ఞఞ%" సిరీస్‌లోని మల్టీ అవుట్‌బౌండ్-ఓన్లీ నంబర్‌లను ఉపయోగిస్తున్నాయి. అయితే ఇవి ఇన్‌కమింగ్ కాల్స్‌కు మద్దతు ఇవ్వవు. కాబట్టి ప్రస్తుతం బ్యాంకులు ప్రతి బ్యాంకుకు ఒక ప్రత్యేకమైన జాతీయ నంబర్‌ను కేటాయించే వ్యవస్థను ప్రతిపాదించాయి. ముఖ్యంగా 1600%ఞఞ% సిరీస్‌లో ఉండే నంబర్ ద్వారా ఇన్‌కమింగ్, అవుట్ గోయింగ్ సామర్థ్యాలతో వస్తుంది. ప్రతి బ్యాంకుకు ఒక జాతీయ నంబర్, అలాంటి నంబర్లకు ఇన్‌బౌండ్ కాల్‌లను అనుమతించడం వల్ల కస్టమర్ భద్రత, అనుభవం మరింత మెరుగుపడుతుందని నిపుణులు స్పష్టం చేస్తున్నారు. ఇప్పటికే బ్యాంకులు రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, కేంద్ర ప్రభుత్వంతో చర్చలు జరిపాయని, త్వరలోనే సానుకూల నిర్ణయం తీసుకునే అవకాశం ఉందని పేర్కొంటున్నారు. అయితే రుణ రికవరీ కోసం ఈ నంబర్లనే ఉపయోగించే అవకాశం ఉందని చెబుతున్నారు. కానీ ఈ విధానాన్ని కొన్ని బ్యాంకులు వ్యతిరేకిస్తున్నాయి. ముఖ్యంగా బ్యాంకులు తమ రికవరీ ప్రక్రియలను అవుట్‌సోర్స్ చేస్తున్నందున మూడో పార్టీ ఏజెంట్లు కూడా 1600%ఞఞ% సిరీస్‌ను ఉపయోగించాల్సి ఉంటుందా. లేదా? అనే దానిపై అనిశ్చితి ఉంది. ఈ విషయంపై ఆర్‌బీఐ, టెలికం రెగ్యులేటరీ అథారిటీ ఆఫ్ ఇండియా (ట్రాయ్) నుంచి స్పష్టత కోరుతున్నట్లు పలువురు నిపుణులు స్పష్టం చేస్తున్నారు. అదనంగా బ్యాంకులు 1600%ఞఞ% నంబర్‌ల వాడకంపై స్పష్టమైన మార్గదర్శకాలను, సంప్రదించడానికి ముందస్తు అనుమతి ఇచ్చిన క్లయింట్‌లకు మినహాయింపులను అభ్యర్థిస్తున్నాయని పేర్కొంటున్నారు.

# రిజర్వేషన్లలో బీసీలకు అన్యాయం జరిగింది.....

ఆర్డీవోకు వినతిపత్రం అందజేసిన బీసీ సంఘాల నాయకులు.....



**స్టేషన్ ఘనపూర్ నవంబర్ 24.(అఖండభూమి న్యూస్):** సర్పంచ్ ఎన్నికల రిజర్వేషన్లలో బీసీలకు అన్యాయం జరిగిందని ఆరోపిస్తూ సోమవారం నాడు జనగామ జిల్లా స్టేషన్ ఘనపూర్ ఆర్డీవోకు బీసీ సంఘాల నాయకులు వినతిపత్రం సమర్పించారు. 2018లో ఇచ్చిన రిజర్వేషన్ల ప్రకారమే ప్రస్తుతం ఇవ్వాలని డిమాండ్ చేశారు. 42 శాతం అని మాయమాటలు చెప్పిన రాష్ట్ర ప్రభుత్వం పాత రిజర్వేషన్లు తగ్గించడం ఎంతవరకు సమంజసం అని ప్రశ్నించారు. జిల్లాలో 18 శాతానికి పరిమితం చేయడం విడుదూరంగా ఉందని అన్నారు. జిల్లాలో మొత్తం 280 గ్రామపంచాయతీలకు గాను 100% గ్రామపంచాయతీలు 39 రిజర్వేషన్ల ప్రకారం బీసీలకు ఇచ్చిన గ్రామపంచాయతీలు 45 మాత్రమేనని వివరించారు. జడ్జెట్టు విడుదల చేసిన ప్రభుత్వం, ఆవేదన వ్యక్తం చేస్తున్న బీసీ సంఘాల నాయకులు....